శ్రీ వంకా సత్యనారాయణ :—అధ్యక్షా, నాగార్జునసాగర్ ప్రాజక్టులో స్పెషల్ కలక్టరు క్రింద ల్యాండ్ ఎక్విజిషన్ డిపార్టుమెంటు పని చేస్తున్నది. దానిని త్వరలోనే ఎబాలిష్ చేయాలనే దృష్టితో డిపార్టుమెంటు ప్రొసీడ్ అవుతున్నది. ముఖ్యంగా అయిదారు సంవత్సరాలు సర్వీసు వున్నటువంటి వర్కర్సును సత్తెనపల్లి డివిజన్‌లో రిట్రెంచ్ చేయడము జరిగింది. అలాగే నర్సారావుపేట ఏరియాలో వున్న వర్కర్స్‌ను రిట్రెంచ్ చేయబోతున్నారు. అట్లా అయిదారు సంవత్సరాల సర్వీసు వున్నవారిని వేరేచోట అబ్జార్బ్ చేయకుండా రిట్రెంచ్ చేయడము మంచిది కాదు. వారిని యితర చోట అబ్జార్బ్ చేసిన తరువాత ఆ డిపార్టుమెంటును ఎత్తివేయాలి, అంతేగాని ముందుకు అవకాశమున్నప్పుడు యిస్తామని, యిప్పుడు తీసివేస్తే వారు యిబ్బందులకు గురి అవుతారు. అందుకని, నాగార్జునసాగర్ స్పెషల్ కలక్టరు క్రింద ల్యాండ్ ఎక్విజిషన్ డిపార్టుమెంటులో వున్న వుద్యోగులకు వేరేచోట వుద్యోగాలు యిచ్చిన తరువాతనే ఆ డిపార్టుమెంటును రద్దు చేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

మేజర్ ఇరిగేషన్ శాఖ మంత్రి (శ్రీ పి. నర్సారెడ్డి) :—అసలు నాకు నోటీసు అందలేదు. యిప్పుడు వారు చెప్పడము జరిగింది. రెండు సర్కిల్స్ అనవసరమని భావించబడుతున్నది. ప్లానులో కూడా పది కోట్ల ఎలోకేషన్ వుండేది, 7 కోట్లు అయింది. అదనంగా స్టాఫ్‌ను పెడితే దాదాపు 3 కోట్లు స్టాఫ్‌కే సరిపోతుంది. తాత్కాలికంగా రెండు మాసాలు రిట్రెంచ్‌మెంటును ఆపి...కె. ఎల్. రావుగారు వచ్చిన సందర్భములో కూడా చెప్పడం అయింది — వారికి అదనంగా ఎక్కడైనా పని చూపించి వారికి రిట్రెంచ్‌మెంటు లేకుండా చూడాలని ప్రయత్నము జరుగుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ యం. నాగిరెడ్డి :— ఇప్పటికే సత్తెనపల్లి యూనిట్‌ను రద్దు చేశారు. నర్సారావుపేట యూనిట్‌ను తీయబోతున్నారు. అక్కడి ఎంప్లాయిసకు బ్రేక్ ఆఫ్ సర్వీసు రాకుండా వుండాలి. అందుకని అది ఫైనలైజ్ అయ్యేవరకు రిట్రెంచ్‌మెంటును ఆపి వారికి కంటిన్యూస్ సర్వీస్ వుండేట్లు చూడాలని కోరుతున్నాను.

శ్రీ పి. నర్సారెడ్డి :— రెండు మాసాల వరకు రిట్రెంచ్‌మెంటు ప్రపోజల్స్ లేవు.

Sri M. Nagi Reddi : -They are retrenched and thrown out into bazars

Sri P. Narasa Reddy : -We will see that they are not retrenched, as far as possible.

## re: CHARGING OF HIGHER RATES BY HOTELIERS IN THE TWIN CITIES

శ్రీ యం. నాగిరెడ్డి :— అధ్యక్షా, హైదరాబాదు సిటీలో చాలా పెద్ద పెద్ద హోటళ్లు, రామమహల్, ద్వారకా, కామత్, గోపి, వెంకటేశ్వర, స్వాగత్, మైసూర్ కేఫే, న్యూ ఏం. ఎల్. ఎస్, టూరిస్టు హోటల్, యివన్నీ ప్రభుత్వము నుండి కొంత డబ్బును, అప్పు రూపములో, గ్రాంటు రూపములో తీసుకోవడము జరుగుతున్నది వీటితోపాటు యింకా అనేక హోటల్స్ వున్నవి. ఇప్పటికే చాలా రేట్లు పెంచడము జరిగింది, రెఫ్రిష్‌మెంట్సు, భోజన రేట్సుకూడా విపరీతంగా పెంచారు. ఇంతకంటె ముఖ్యమైనటువంటి విషయము ఏమిటంటే, విద్యార్థులు అవివాహితులు అయిన ఎన్. జి. ఓ. లు, అలాగే పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు మంత్లీ టికెట్స్ వుండే ఆచారములు యీ సిటిలో వుంది; రాష్ట్ర వ్యాపితముగా వుంది. ముఖ్యంగా పెద్దహోటల్స్ యజమానులు, కాలేజి విద్యార్థులు, స్కూల్ విద్యార్థులు. బ్యాచిలర్ ఎన్ జి ఓ. లకు మంత్లీ టికెట్స్ యిచ్చే సిస్టమ్‌ను రద్దుచేసి డైలీ బేసిస్ మీద తినాలని చెప్పడం జరిగింది. అందువలన యీ రోజు విద్యార్థులు యన్.జి. వోలు మొదలయినవారు ఇదివరకు మాదిరిగాకాకుండా నెలకు రూ. 40 లు అదనంగా భోజనమునకు ఖర్చు చేయవలసి వచ్చింది. పెద్దపెద్ద హోటల్సు కట్టి యీ సిటీస్‌లో లక్షల రూ. లు సంపాదిస్తున్నారు. సిటిలో ఉన్న హోటల్సులో మీల్సు టికట్లు తిరిగి ప్రవేశపెట్టడానికి భోజనం రేట్లు తగ్గించడానికి ప్రభుత్వం చర్య తీసుకోవాలని కోరుతున్నాను. యీ సందర్భంలో స్టూడెంట్సు రిలె హంగర్ స్ట్రయిక్‌కూడా చేస్తున్నారు. వారు మంత్రిగారి ఇంటిముందు సత్యాగ్రహము చేయాలని వెడుతుంటే దారిలోనే వారిని అరస్టు చేశారు. యీ పరిస్థితి ఇలాగనే కొనసాగితే స్టుడెంట్సుతో పాటు యన్.జి. వోలు, ప్రజానీకము శాసనసభ్యులుకూడ వారికి అండగా నిలబడతారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే మీల్సుటికట్సు తిరిగి ఇంట్రడ్యూస్‌చేసి భోజనం రేట్లు తగ్గించడానికి తగిన చర్యలు వెంటనే తీసుకోవాలని కోరుతున్నాను.

సివిల్ సప్లయిస్ శాఖ మంత్రి (శ్రీ సి.హెచ్. సుబ్బారాయుడు) :— గత కొద్ది మాసాలుగా ఉస్మానియా యూనివర్శిటి స్టుడెంట్సు ఆక్షను కమిటి ద్వారా ఆందోళన

చేస్తున్నారు. జిల్లా కలెక్టరుకు రిప్రజంటేషన్ యిచ్చారు. జిల్లా కలెక్టరు గారు హోటలు యాజమాన్యంతోనూ స్టూడెంట్సు లీడర్సు తోను మాట్లాడారు. హోటలువారు వస్తువుల ధరలు బాగా పెరిగినందువలన ధరలు తగ్గించే అవకాశం లేదంటున్నారు. స్టూడెంట్సు ధరలు తగ్గితేతప్ప ఆందోళన విరమించమంటున్నారు. యీ సందర్భములో సివిల్ సప్లయిస్ డైరెక్టరుగారు జిల్లా కలెక్టరు గారుకూడా మాట్లాడారు. హోటలు కీపర్సును తగ్గించి ధరలు తగ్గించాలని సంప్రదింపులు చేశారు. మీల్సు కూపన్సు రాజమహలు హోటలువారు ఇవ్వడము లేదు. కొన్ని హోటల్సువారు ద్వారకా హోటలు, వెంకటేశ్వరా హోటలువారు మీల్సు కూపన్సు ఇప్పటికీ ఇస్తున్నారు. హోటల్సు వారిపయినగట్టి చర్యలు తీసుకొనడానికి ప్రభుత్వముకు అధికారము లేదు. వారిని పర్సుయేడ్ మాత్రం చేయవచ్చును. కాని వారిపయిన చర్యలు తీసుకునే అధికారం మాత్రం ప్రభుత్వముకు లేదు. పర్సుయేట్ చేసి అవకాశం ఉన్నంతవరకు ధరలు తగ్గించటానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ యం. నాగిరెడ్డి :—మంత్రిగారు చెప్పిన సమాధానం చూస్తే నిన్న వారు చెప్పిన సమాధానం లాగ ఎప్పటికయ్యది ప్రస్తుతము అప్పటికా మాటలాడి అను సుమతి శతకము సూక్తి లాగ ఉన్నది. జీవితావసర వస్తువుల ధరలు పెరిగాయి కాబట్టి హోటలు వారు రేట్లు తగ్గించలేమంటే విద్యార్థులు రేట్లు తగ్గించాలని అంటుంటె ప్రభుత్వము ఏమి చేయలేమంటున్నారు. ప్రభుత్వం ఏమీ చేయలేకపోతే హోం డిపార్టుమెంటును పోలీసులను పంపించవద్దు అనండి స్టూడెంట్సు ఆ సంగతి వారే తేల్చుకుంటారు.

శ్రీ వంకా సత్యనారాయణ :—హోటలు వారికి సివిల్ సప్లయిస్‌వారు కంట్రోలు రేట్సుకు బియ్యము పంచదార ఇస్తున్నారు. ఇప్పుడు వారు ధరలు తగ్గించకుండా మీల్సు కూపన్సుకూడా తీసివేసినారు కాబట్టి వారికి ఆ కంట్రోలు రేట్సులో బియ్యము పంచదార ఇచ్చు పద్ధతి రద్దు చేస్తారా ?

శ్రీ చల్లా సుబ్బారాయుడు :—హోటలు వారికి 60 శాతము బియ్యము పంచదార కంట్రోలు రేటుకు ఇవ్వడము లేదు. వారు ఓపెన్ మార్కెటులో కొనుక్కోవాలి.

## CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

*re* : Hunger-strike by the non-teaching staff of the Andhra Pradesh Agricultural University.

శ్రీ యం. నాగిరెడ్డి :— అగ్రికల్చరల్ యూనివర్శిటికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ యూనివర్శిటిలో నాన్ టీచింగ్ స్టాఫ్ 3,000 మంది అందులో పనిచేస్తున్నారు. ఈ యూనివర్శిటిలో ఉన్న నాన్ టీచింగ్ స్టాఫ్‌కు 1971 నుంచి రావలసిన కరువు భత్యము, హవుస్‌రెంట్ అలవెన్సు, సిటి అలవెన్సు వారికి ఇవ్వడానికి నిరాకరిస్తున్నారు ప్రభుత్వము. ప్రభుత్వం అనేక జి వో. లు చేసింది. Payment of D.A. to the employees of the Andhra Pradesh Agricultural University as per G.O.Ms.No. 204 Finance (PC) Department, D/23-6-71; payment

of C.A. to employees of A.P. Agri. University F.O.Ms.No. 205 Finance (PC) Deptt., Dt. 23-6-71: G.O. Ms No. 2?7 Fin. (PC) Deptt., D/26-3-71, to implement I.R.A. to extend to all the employees of A. P. Agricultural University on par with the State Govt. employees. ఆ జీ. వో. ప్రకారంగా సి. ఎ. హెచ్. ఆర్. ఎ. వారికివ్వాలి అలాగే Special pay to Typists and Stenos, etc (to Technical Staff) given as per recommendations of the State Government Officers Committee by implementing G.O.Ms. No. 326 Finance (PC) Department, Dated 20-3-1971. ఇవన్ని కూడా జి. వో. లో ఉన్నప్పుడు ఆ జి వో. ఇంతవరకు వారి విషయంలో ఇంప్లిమెంటు చేయలేదు. లో పెయిడ్ ఉద్యోగులు తమ బాధలు ప్రభుత్వం పరిష్కరించనందువలన రిలె హంగర్ స్ట్రయిక చేస్తున్నారు. త్వరలో నిరాహారదీక్ష కూడా చేసేట్లుగా ఉన్నారు. ఇప్పటికైయినా ప్రభుత్వం వారి ఆందోళన దృష్టిలో పెట్టుకుని వారికి రావలసిన అలవెన్సులు అన్నీ వెంటనే ఇప్పించేట్లుగా చూడాలి. ప్రభుత్వం ఏమి చేసినది, ఏమి చేయదలచుకున్నది మంత్రిగారు మాకు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ వి. శ్రీకృష్ణ: — 23-6-71, 1-10-71 న ఇంటిరిం రిలేఫ్ ఇచ్చిన తరువాత కూడా రేట్సు బాగా పెరిగాయి అయినప్పటికి వారికి ఆ ఇంటరిం రిలీఫ్ రేట్సు ఇంతవరకూ ఇంప్లిమెంటు చేయలేదు. గవర్నమెంటు నుంచి ట్రాన్సుఫరు అయివచ్చినవారు 75 శాతము 10 శాతము ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనమిక్ రిశర్చి వారు కొంతమంది ఆ యూనివర్శిటిలో ఉన్నారు. అవసరంగా పే చేయడానికి చాలా తక్కువమంది ఉన్నారు. వారు తక్కువమంది ఉన్నారు కాబట్టి వారికి వెంటనే పే చేయాలి. వారు రిలె స్ట్రయికుకు వెళ్ళారు. అక్కడ షామియానాస్‌లో ఉండి చేస్తున్నారని అంటున్నారు. మంత్రిగారు చూసే ఉంటారు. కాబట్టి ప్రభుత్వం ఇంటర్ వీన్ అయి ఉన్న జి. వో. స్ ప్రకారంగా వారికి రావలసిన అలవెన్సుల రేట్సు ఇంప్లిమెంటు చేయాలని వారి సెలక్షను గ్రేడ్సు విషయం కూడా పరిష్కరించాలని కోరుతున్నాను.

శ్రీ కాకాని వెంకటరత్నం:—ప్రభుత్వం నుంచి తీసుకున్న ఉద్యోగులు ఉస్మానియా యూనివర్శిటినుంచి తీసుకున్న వారు వ్యవసాయ యూనివర్శిటి ఏర్పడిన తరువాత వారిచేత నియమింపబడ్డవారు అందరూ కలిసి ఆంధ్రప్రదేశ వ్యవసాయ యూనివర్శిటి సిబ్బందిగా ఉన్నారు. ఈ మూడు తరగతులలోనూ కొంతమంది టీచరుకు తప్ప మిగిలినవారికి ప్రభుత్వంవారు తమ ఉద్యోగులకు 1970 సంవత్సరములో మంజూరు చేసిన జీతాల స్కేల్సును డి. ఎ. మొదలయినవి వ్యవసాయ యూనివర్శిటి ఇదివరకే ఇచ్చారు. ఆంధ్రప్రదేశ యూనివర్శిటిలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వంవారు ఇచ్చే జీతముల స్కేల్సు అలవెన్సులు చెల్లించాలని ప్రభుత్వం వారు 1971 డిశంబరు, 1972 ఫిబ్రవరిలో ఉత్తరువులు జారిచేశారు. ప్రభుత్వ ఉద్యోగస్థులు కాని వారి విషయములో వ్యవసాయి యూనివర్శిటివారు ప్రభుత్వమును ధన సహాయం అడిగారు. ఈ విషయం ప్రభుత్వముచే నియమింపబడిన ఆహార శాఖ,

ప్లానింగు, కోపరేషను శక్రటరీలు, ఆర్థిక శాఖ డాయిరెక్టరు మెంబర్సు గాను ఒక కమిటీ పరిశీలనలో ఉన్నది. అలాగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు 1971 వ సంవత్సరంలో ప్రభుత్వం ప్రకటించిన కరువుభత్యం, సిటీ అలవెన్సు, ఇంటి అద్దె అలవెన్సు 1-2-72వ తేదీనుండి ఇవ్వుటకు నిర్ణయించినట్లు తెలియజేసినారు. 1-2-1972 వ తేదీకి ముందు బకాయిలను గవర్నమెంటువారు 1971 మార్చిలో పెంచిన కరువుభత్యం విషయంలోనూ వ్యవసాయ విశ్వవిద్యాలయం బోర్డు ఆఫ్ మానేజ్‌మెంటువారి పరిశీలనలో వుంది. వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పనిచేయుచున్న తాత్కాలిక వుద్యోగులు గవర్నమెంటునుండి, ఉస్మానియా విశ్వవిద్యాలయంనుండి మరియు వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పడినతరువాత వారిచే నియమింపబడినవారు ఉన్నారు. 1963 వ సంవత్సరం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం చట్టంలోని కొన్ని భాగములను కొట్టివేస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పు యిచ్చినదృష్ట్యా గవర్నమెంటు వారు ఉస్మానియా విశ్వవిద్యాలయ నుంచి వచ్చిన ఉద్యోగులు వారి వారి ఉద్యోగులుగానే వున్నందున వ్యవసాయ విశ్వవిద్యాలయం చట్టములకు తగు సవరణలను కలిగించంది ఉద్యోగుల స్టేటస్ సరిగా నిర్ణయింపబడువరకు తాత్కాలిక వుద్యోగులను రెగ్యులరైజు చేయడానికి వీలులేదని ఆ విషయంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం ఎట్టి చర్యలనూ తీసుకొనజాలదని తెలియపరచినారు.

శ్రీ వి. శ్రీకృష్ణ :—ఇందాక ఆ ముగ్గురికి ఇచ్చిన విషయం నేను చెప్పాను. గవర్నమెంటు ట్రాన్స్‌ఫర్డు ఎంప్లాయీసుకు, ఉస్మానియానుంచి వచ్చినవాళ్లకు, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చినుంచి వచ్చినవాళ్లకు ఇదివరకటినుంచి ఇంప్లిమెంటు అవుతున్నది. ఈనాడు కొద్ది సంఖ్య. కమిట్‌మెంటు తక్కువ విశ్వవిద్యాలయానికి ప్రభుత్వంవారు ఇనస్ట్రక్షన్సు ఇచ్చారు అన్నారు. వారు ఇంప్లిమెంటు చేశారా? మీ ఇనస్ట్రక్షన్సు ప్రకారం తొందరగా ఎందుకు పరిష్కారం చేయరు? ఇప్పుడు ఎదుర్కొనే సమస్యమీద ఏమి చర్య తీసుకొన్నారు? వాళ్లకుకూడా వెంటనే ఇంప్లిమెంటు చేయిస్తారా?

శ్రీ కాకాని వెంకటరత్నం :—అధ్యక్షా, ఇప్పుడు ఫైనాన్సుశాఖవారు అగ్రికల్చరల్ వారు అందరూ కూర్చొని ఈ కొదికాలానికి దేనికైతే యివ్వాలో దానినిగురించికూడా ఆలోచిస్తున్నారు. కొద్దిరోజులలోనే నిర్ణయిస్తారు. విశ్వవిద్యాలయం బోర్డువారు కూడా సమావేశమైనారు. వారియొక్క పరిశీలనలో వుంది. 1962 వ సంవత్సరం నుంచి ఉన్నవారందరికి ఇస్తామని అన్నారు. 62 ముందుకు ఉన్నటువంటిదానిని గురించి పరిశీలనలో ఉంది. అదికూడా చేస్తారు

## re : COLLAPSE OF OVERHEAD WATER TANK IN ANNARIGUDEM RESULTING IN DEATH OF THREE PERSONS

శ్రీ బి. రామశర్మ (దేవరకొండ) :—అధ్యక్షా, 26 వ తేదీన నల్గొండజిల్లా సూర్యాపేట తాలూకాలో అన్నారిగుడెం అనే గ్రామంలో ఈ రక్షిత మంచినీటి

పధం క్రింద టాంకు నిర్మించారు. ఆ టాంకుకు 26 వ తేదీన నీళ్లు చల్లుతున్న సందర్భంలో అని కూలిపోయి ఇద్దరు స్త్రీలు, ఒక పిల్లవాడు అక్కడికక్కడే మరణించారు. ఇంకా నలుగురు గాయపడడం వారిని హాస్పిటల్‌లో జాయిను చేయడం జరిగింది. ఇది నిర్మిస్తున్న సందర్భంలో కూలిపోవడం జరిగింది. ఈ పనిచేస్తున్న కాంట్రాక్టరు దానికి సరిపడేటటువంటి సిమెంటు వగైరా యేర్పాట్లు లేకపోవడంవల్లనే అప్పటికప్పుడే కూలిపోవడం జరిగింది. అది కూలిపోవటంవల్ల చనిపోయినటువంటి కార్మికులకు నష్టపరిహారం యిప్పించడానికి ప్రభుత్వం పూనుకోవాలని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. అదేవిధంగా కూలిపోవడానికిగల కారణాలు ఏమిటో విచారణ జరిపి ఆ కాంట్రాక్టరుపైన తగిన చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ వై. గోపయ్య (సూర్యాపేట): — అధ్యక్షా, సూర్యాపేట పంచాయితీసమితి ప్రాంతంలో అన్నారిగూడెం అనేటటువంటి గ్రామంలో త్రాగే నీటికొరకు నిర్మించి నటువంటి ఓవర్ హెడ్ టాంకు పూర్తి అయినతరువాత దానిలోపల మూడవవంతు నీళ్లు నింపడానికి 6 గురు కూలీలను పెట్టినారు. మూడవవంతు నీళ్ళు నింపిన తరువాత ఆ నీటిని భరించలేక పూర్తిగా తయారైనటువంటి ఆ టాంకు కూలిపోవటం జరిగింది. ఆ టాంకు బావిప్రక్కనే నిర్మించబడింది. అది కూలిపోవడంచేత ఆ టాంకుమీద ఉన్నటువంటి ఇద్దరు స్త్రీలు, ఒక పిల్లవాడు ప్రక్కన వున్న బావిలో పడిపోయారు. సెంటరింగు మెటీరియల్, చెక్కలు అన్నీ వాళ్ళమీద పడిపోయి బయటకు వెళ్లలేని పరిస్థితి యేర్పడితే మరుసటిరోజు ఆ బావిలోపల ఉన్నటువంటి నీళ్ళను బయటకుతీసి ఆ తరువాత ఆ శవాలను బయటకుతీయడం జరిగింది. ఇంకా ముగ్గురికి దెబ్బలు తగిలినవి. వారిని హాస్పిటల్‌లో చేర్చడం జరిగింది. అది పూర్తి నిర్మాణం అయిపోయింది. నిర్మాణం అయినతరువాత 3 వ వంతు నీళ్ళు నింపిన తరువాత అది భరించలేక కూలిపోయింది. కాబట్టి నిర్మాణంలోపల చాలా లోపం జరిగింది. ప్రభుత్వస్థాయిలో ఏవైతే నిర్మాణాలు జరుగుతున్నాయో ఆ నిర్మాణాలకు ఏ భయం లేకుండా కాంట్రాక్టర్లు, ఇంజనీర్లు ఇద్దరూ కలిసి వారి ఇష్టంవచ్చినటువంటి నిర్మాణం చేసుకొనేటటువంటి అవకాశాలు కనిపిస్తున్నాయి, అలా చేస్తే ప్రజలకు చాలా నష్టం కలుగుతుంది. ప్రజలయొక్క సొమ్ము ఏదైతే ఉందో అది దుర్వినియోగం అవుతుంది. కనుక ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటేతప్ప ఇటువంటి నిర్మాణాలు సక్రమంగా జరగవని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

పంచాయతీరాజ్ శాఖామంత్రి (శ్రీ టి, హయగ్రీవాచారి) :- అధ్యక్షా, సూర్యాపేట తాలూకా అన్నారిగూడెం గ్రామంలో 5 వేల గాలన్సుకు సరిపడే టాంకును నిర్మాణం చేయడానికి 9 వేల రూపాయల ఖర్చుతో అది మంజూరు చేయబడింది. బావి పని పూర్తి అయినతరువాత టాంకుకు కావలసిన సిమెంటు పిల్లర్సువేసి పైన రిజర్వాయరు ను కూడా పూర్తిచేశారు. అయితే 26 మార్చి ఉదయం 9-30 ని.లకు అకస్మాత్తుగా రిజర్వాయరు కూలిపోవడం దాని పిల్లర్సుకూడా వంగిపోవడం జరిగింది. ఆ సమయమునకు పైన యిద్దరు స్త్రీలు నీళ్లు నింపుతూ వున్నారు. వారు క్రిందపడి

చనిపోయినారు. ఒక పిల్లవాడు టాంకుకు బావికి మధ్యన నలిగి చనిపోయినాడు. ఆ వర్తమానం వినగానే వరంగల్ చీఫ్ ఇంజనీరు, సూపరింటెండింగు యింజనీరు, అక్కడ వున్నటువంటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, అన్నారిగూడెం సమితి అధ్యక్షులు శీతారామయ్యగారు వెళ్ళి అక్కడ వున్నటువంటి అన్ని పరిస్థితులు తెలుసుకొని ఆ పునాదులు సరిగా ఉన్నాయా లేదా అనే పరీక్ష తరువాత చేయబడుతుంది కాని మొదలు అక్కడ పని చేస్తున్నటువంటి అసిస్టెంటు ఇంజనీరును, సూపర్‌వైజర్‌ను సస్పెండు చేసి, అప్పటికప్పుడు చనిపోయిన ముగ్గురి కుటుంబాలకు 250 రూపాయలచొప్పున ఆర్థిక సహాయంచేసి, దెబ్బలు తగిలినవారిని హాస్పిటల్‌లో అడ్మిట్ చేసిరావడం జరిగింది. ఎందుకు ఇలా జరిగిందనే పరిశీలనకొరకు ఆర్. సి. సి. టాంకు ఒక సిమెంటు క్రిచర్ తీసుకొనివచ్చి ఇక్కడ లాబరేటరీకి పంపించడం జరిగింది. కనుక ఆ భూమి త్రవ్వినప్పుడు, ఆ బావి చుట్టుపక్కల ఆ మట్టిని సరిగా పూడ్చకపోవడం వలన ఇది జరిగిందా, లేక పునాదులు సరిగా వేయకపోవడంవలన అది జరిగిందా, లేకపోతే సిమెంటుకాంక్రీటు ఆ మిక్చరులో లోపము వున్నదా, ఇవన్నీ పరిశీలన చేయడానికొరకు సరియైన ఏర్పాట్లు జరుగుతున్నాయి. మరొక విషయం ఏమిటంటే ఈ లేబరుకమీషనరు, కలెక్టరు, పి కి కంట్రాక్టరుద్వారా—ఇతను బాలయ్య అని ఒక కంట్రాక్టరు—ఆయనవైపునుంచి కంప్లెయింట్సు వచ్చినాయి. దీనికి బాధ్యులు ఎవరని ఆ కేసును లేబరుకమీషనరుకు, కలెక్టరుకు రిఫరుచేయడం జరిగింది. అధ్యక్షా, ఈ కంట్రాక్టరు మొదటిసారిగా చేసింవికాదు. ఈ ప్రాంతంలో జిల్లాపరిషత్తుచే నిర్మించబడిన అనేక రిజర్వాయర్సు పనులు చేసినవాడు. అందుచేత అనుభవము లేనివాడు అనేదానికి అవకాశము లేకుండా దానికి సరియైన ఎంక్వయిరీ చేయడం జరుగుతున్నది. ఎంక్వయిరీ రిపోర్టు వచ్చినతరువాత అది సభ్యులకు తెలియజేయ బడుతుంది. తరువాత కాంపన్సేషను విషయంగురించి నిర్ణయించినతరువాత, ఎవరికి ఇవ్వాలి, ఎంతెంత ఇవ్వాలి అనేది తెలియజేయబడుతుంది.

శ్రీ సి. హెచ్. పరశురామనాయుడు (పార్వతీపురం) :—ఇటువంటి కట్టడాలు ఇప్పుడు ప్రభుత్వము తరఫున చాలా ఈవిధంగా అయిపోతున్నాయి. కట్టిన 15 రోజులకే ఇంకా పే చేయకపూర్వమే ఈ విధంగా అయిపోతున్నాయి ..

మిస్టర్ స్పీకర్ :—మీరు ఏ విషయం చెప్పబోతున్నారు? ఇది కాల్ అటెన్షన్ మోషనుమీద ప్రత్యేకంగా సూర్యాపేట తాలూకాలో జరిగిన విషయం మంత్రిగారి దృష్టికి తెచ్చారు. దానికి మంత్రిగారు జవాబు చెప్పారు. మీరు ఇది ఇంకొక సందర్భంలో చెప్పండి.

శ్రీ ఎం. నాగిరెడ్డి :—కంట్రాక్టరుకు బిల్లు పేచేస్తే, కాంపెన్సేషను రాదుగనుక ఆ బిల్సు ఆపుతారా?

శ్రీ టి. హయగ్రీవాచారి :—ఆ బిల్సు ఆపుచేయబడినాయి.

re. Agitation by Bank Employees.

శ్రీ జి. వి. రత్తయ్య (తాడికొండ) :—అధ్యక్షా. ఫిబ్రవరి 28 తారీఖునుండి, ఇప్పటికి 5 వారాలుగా ఈ ఆంధ్ర బ్యాంకులో సమ్మె జరుగుతున్నది. ఇప్పుడు ఈ ప్రజాస్వామ్యములో వారి వారి హక్కులకొరకు స్ట్రయిక్ చేయడం అనేది కొత్త కాదు. ఈ ఫిబ్రవరి, మార్చి ఏప్రిల్ నెలలు, ఇది చాలా ప్రధానమైనటువంటి పీరియడ్, వాణిజ్యానికి సంబంధించిన మిర్చి, పొగాకు ఈ వ్యాపారస్థులకు ప్రధానంగా ఆంధ్ర బ్యాంకుల్లో అడ్వాన్సెస్ ఉన్నాయి. అటువంటప్పుడు ఈ 5 వారాలుగా ఏ విధమైనటువంటి బ్యాంకు అడ్వాన్సెస్ లేకుండా పరిస్థితి స్తంభించిపోయింది. అక్కడ సమస్య ఏమిటంటే అక్కడ ఎంప్లాయీస్ యూనియన్ ఉన్నది, ఆఫీసర్సు యూనియన్ ఉన్నది. ఈ ఆఫీసర్సు యూనియన్ ఎంప్లాయీస్ యూనియన్‌లో మెర్జ్ అయింది. దీనితోపాటు వారి వారికి ఉన్నటువంటి సమస్యల మీద మేనేజ్‌మెంటుతో, చెయిర్మెన్‌తో మాట్లాడడానికి నోటీసు ఇచ్చినట్లు తెలుస్తుంది. ఈ రెండు మెర్జు కావడం అనేది చట్టబద్ధము అవునా కాదాఅనే సమస్య ఉన్నది అక్కడ. దానితోటి గలాటా ప్రారంభమైంది. ఈ విషయం మీద 5 వారాలుగా స్ట్రయిక్ జరుగుతూ ఉంటే. ఏదో అక్కడ సేవింగ్సు అకౌంటులోను, కరెంటు అకౌంటులోను డబ్బు ఉంటే, ఏదో 5 వందలో 6 వందలో ఇవ్వడం తప్ప పెద్ద అమవుంట్సు డ్రా చేసే పరిస్థితి లేదు. మిర్చి కొనుగోలు చేసినవాళ్లు పొగాకు కొనుగోలుచేసినవాళ్ళు ఎవరు కూడ బ్యాంకునుంచి మొత్తాలు డ్రా చేసి రైతులకు ఇచ్చే పరిస్థితి లేకుండా ఉన్నది. దీని కారణంగా ఆయా గ్రామాలలో రివిన్యూకు సంబంధించిన శిస్తులు కూడ రైతులు ఇచ్చే పరిస్థితులు లేకుండా ఉన్నాయి. అసలు బ్యాంకుల పరిస్థితి స్థంభించిపోయిందని చెప్పవలసి యున్నది. ఇది చాలా దారుణమైన పరిస్థితి. ఇది పెద్ద వేతనాలకు సంబంధించి కాదు. ఇంకొక పెద్ద విషయం కాదు. అటువంటప్పుడు, ఇన్ని రోజులుగా ఈ స్ట్రయిక్ జరుగుతున్నప్పుడు, అవసరమైతే ప్రభుత్వము దీంట్లో కలుగజేసుకొని ఇది సక్రమము అవునా కాదా అనేది నిదానంగా తేల్చుకోవచ్చు, కాని బ్యాంకుస్ ఫంక్షన్ అయ్యేటట్లు చూడాలి. ఇప్పుడు ఆ బ్యాంకులో ఏజెంటు గాని, సబ్ ఏజెంటు గాని, పనిచేస్తూ ఉంటే, వారిని పని చేయనివ్వకుండా కొన్ని గలాటాలు జరుగుతున్నాయి, పోలీసు ఇంటర్‌ఫియరెన్సు జరుగుతున్నది. కనుక సత్వరంగా మన ప్రభుత్వము, మన ఫైనాన్స్ మినిష్టరు గాని, లేబరు మినిష్టరు గాని దీంట్లో ఇంటర్‌ఫియర్ అయి ఆ పరిస్థితి తెలుసుకొని అవసరం వస్తే, ఇది ఎస్సెన్షియల్ సర్వీసెస్‌గా ట్రీట్‌చేసి ఈ బ్యాంకుస్ ఫంక్షన్ చేసే విధంగా చేయకపోయినట్లయితే మొత్తం మీద ఈ ఆంధ్రలో ఉన్నటువంటి మేజర్ అడ్వాన్సెస్, ఈ ఫైనాన్సెస్‌కు సంబంధించినంత వరకు ఒక రకంగా పరిస్థితి స్థంభించిందని చెప్పాలి. ఆంధ్ర బ్యాంకులకు సంబంధించినంతవరకు పెద్ద మొత్తాలు ముఖ్యంగా క్రిష్ణా, గుంటూరు జిల్లాలలో ఈ కమెర్షియల్ క్రాప్సు ఎక్కడైతే ఉన్నాయో అక్కడ పెద్ద మొత్తాలు అడ్వాన్సు చేస్తున్నది. ఇప్పుడు రొటేషన్ లేకుండా రైతులకు ఈ పొగాకుకు సంబంధించి, మిర్చికి సంబంధించి 5, 6 వారాలుగా ఏమీ మొత్తాలు ఇవ్వలేనటువంటి కండిషన్సు ఉన్నాయి. కనుక ఈ సమస్యను సత్వరంగా పరిష్కారించేపేదానికి ప్రభుత్వము పూనుకోవాలని నేను కోరుతున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్షా, 'ఈ ఆంధ్ర బ్యాంకు ఎంప్లాయీసు ఒక నెల నుంచి స్ట్రయిక్ చేస్తున్నారు. దానివలన ప్రజలకు చాలా ఇబ్బంది కలుగుతున్నది. దీనితోపాటు చెక్కు క్లియరెన్సువాళ్లు కూడ స్ట్రయిక్ చేస్తున్నారు. ఈ స్ట్రయిక్ లీగలా లేక ఇల్లీగలా అనేదానితో మనకు సంబంధములేదు. కాని, ఏదో విధంగా వారు స్ట్రయిక్ ఆపేసేటట్లు చూడాలి. చీఫ్ మినిస్టరుగారు దీన్ని గురించి ఒక స్టేట్‌మెంటు చేయాలి అని నేను రిక్వెస్టు చేస్తున్నాను. ఈ క్రింది అసోసియేషన్సు వారు సి. ఎం. గారికి ఒక మెమొరాండం ఇచ్చుకొన్నారు.

The Andhra Pradesh Federation of Textile Association
Secunderbad Cloth Merchants Association
Hyderabad Cloth Merchants Association
Secunderabad Oil Merchants Association
Secunderabad Kerosene Oil Dealers Association
Secunderabad Grain Merchants Association
Secunderabad Steel Merchants Association

Secunderabad Yann Merchants Association. వారి జాయింట్ మెమొరాండము 27 వ తేదీ సి. ఎం. గారికి ఇవ్వబడింది. దానిపైన ఇంతవరకు ఏ యాక్షన్ కూడ తీసుకోలేదు. వారు చాలా ఇబ్బంది పడుతున్నారు. చెక్కు క్లియరెన్సు కూడ లేదు. అందువల్ల ఇప్పుడు డబ్బు తీసుకోవాలంటే చాలా బాధగా ఉన్నది. ఇప్పుడు ఇక్కడ సి. ఎం. లేరు. నేను చెప్పేది ముఖ్యంగా వారు సమ్మె విరమించేటట్లు చూడాలి, లేకపోతే ప్రజలకు చాలా ఇబ్బంది కలుగుతుంది, వారు ఇచ్చిన మెమొరాండము కావాలంటే పూర్తిగా చదువుతాను అవకాశము ఇస్తే.

మిస్టర్ స్పీకర్ :—అక్కరలేదు.

శ్రీ కోన ప్రభాకరరావు (బాపట్ల) :—అధ్యక్షా, ఇబ్బంది పడుతున్నది ఒక్క వ్యాపారస్థులే కాదు. ఎక్కడైతే రొటేషన్ ఉన్నదో, కమోడిటీస్‌లో కూడ మార్కెట్‌లో రొటేషన్ ఉంటుందో అక్కడంతా చాలా ఇబ్బంది పడుతున్నారు. కమోడిటీస్ యొక్క ధరలు కూడ పెరిగిపోతున్నాయి. ఇంతే కాకుండా ఇప్పుడు జరుగుతున్నటువంటి స్ట్రయిక్ నేషనల్ బ్యాంక్సులో జరుగుతున్నాయి మనకు ఏమి సంబంధములేదని ఈ గవర్నమెంట్ గాని సెంట్రల్ గవర్నమెంట్‌గాని పట్టించుకోక పోవడంచేత చాలా ఇబ్బంది కలుగుతున్నది. ఆరు వారాలుగా ఈ విధంగా స్ట్రయిక్ ఎందుకు జరుగుతున్నదనే విషయం ట్రిపార్టీ కాన్‌ఫరెన్సులో కూడా మాట్లాడారు. ఒక రెస్పాన్సిబుల్ పర్సన్‌యొక్క స్టేట్‌మెంటు కూడ పేపర్‌లో వచ్చింది. ఆర్థిక వ్యవస్థ, బ్యాంక్సు ముడిపడి ఉన్నవి. ఈ పరిస్థితులలో 6 వారాలుగా సమ్మె జరుగుతూ ఉంటే రాష్ట్ర ప్రభుత్వము దీని విషయంలో పట్టించుకొని బ్యాంకు యజమానులకు దానిలో పనిచేసేవారికి సామరస్యము కుదర్చకపోతే ఏమి చేయాలో అర్థంకావడంలేదు.

శ్రీ జి. సోమశేఖర్ (హిందూపూర్) :—అధ్యక్షా, పోయిన సంవత్సరం ఆగస్టులో స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా స్ట్రయిక్ చేసింది. ఆవిషయం ప్రభుత్వ దృష్టికి తెచ్చినప్పుడు అప్పుడున్న ముఖ్యమంత్రిగారు ఆ బ్యాంకులవారితో, బ్యాంకు

సిబ్బందితో, ఇక్కడఉన్న ఎం.ఎల్.ఏస్‌తో ఒక కాన్ఫరెన్సు ఏర్పాటుచేసి తీర్మానం చేశారు. ఆనాడు దేశం ముత్తంమీద 40 రోజులు సమ్మెచేశారు. దానివల్ల దేశం ఎంతో నష్టపడింది. ఆ కాన్ఫరెన్సువల్ల ఏమీజరగలేదు. ఇపుడు నెలరోజులనుంచి సమ్మె జరుగుతున్నది. ఏలూరు, విజయవాడ, గుంటూరు స్టేటుబ్యాంకులలో, ఆంధ్రబ్యాంకులో నెలరోజులనుంచి సమ్మె జరుగుతున్నది. వాటిలో మన ఆంధ్ర ప్రదేశ్‌లో ఉన్నటువంటి డిపాజిట్సు 235 కోట్ల రూ,లు బ్యాంకులలో ట్రాన్సాక్షన్ జరగనందువల్ల ప్రతిరోజు 200 కోట్ల రూ లు నష్టపడుతున్నది. వ్యాపారం స్థంభించి పోయింది, ధరలు విపరీతంగా పెరిగిపోయినవి. ఇండియా మొత్తంపైన 125 రు లు పరఫెక్టు డిపాజిటువుంటే, మన ఆంధ్రప్రదేశ్‌లో 65 రూ.లు మద్రాసు 90 రూ. 190 రు. మైసూరు స్టేటు ఉంది. 45 వేల జనాభాకు ఒక బ్రాంచ్ చొప్పున 910 బ్రాంచీలు ఆంధ్రప్రదేశ్‌లో పనిచేస్తున్నవి. అయినా ఆంధ్రప్రదేశ్‌లో 65 రూ లు మాత్రమే ఇంతవరకు ఉంది. అటువంటప్పుడు మన ఆర్థికవ్యవస్థ వృద్ధికావటానికి అవకాశంలేదు ఆంధ్రబ్యాంకు 50 కోట్లకు మించిపోయింది. చట్టంప్రకారం 50 కోట్లు మించినతర్వాత, అది ప్రయివేటు సెక్టార్‌లో ఉండటానికి అవకాశంలేదు. దానిని నేషనలైజ్ చేయవచ్చునని ఉంది. బ్యాంకు ఆఫ్ బరోడా, బ్యాంకు ఆఫ్ బీహార్, నేషనల్ బ్యాంకు ఆఫ్ లాహోర్ సక్రమంగా పనిచేయకపోతే వాటిని నేషనలైజ్ చేసినారు. ఇపుడు ఆంధ్ర బ్యాంకు డిపాజిటు 70 కోట్లు ఉంది. 50 కోట్లు మించిపోయింది. వెంటనే వారికి నోటీసుఇచ్చి స్వాధీనంచేసుకొనటానికి అవకాశంఉంది. ఇపుడు అక్కడ సమ్మెచేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే కొంతమంది ఎం ఎల్ ఏస్‌తో, వ్యాపారస్థులతో, వ్యవసాయదారులతో, వాణిజ్యనిపుణులతో ఒక కమిటీవేసి ఆ సమ్మె పరిష్కారానికి కృషిచేయాలి. ఒక్కొక్క బ్రాంచిలో వెయ్యిమందికి వీకర్ సెక్షన్స్‌కు కమ్మరి, కుమ్మరి, రిక్షాపీపుల్‌కు అప్పులివ్వాలని, సహాయంచేయాలని నినాదం చెప్పినా ఇంతవరకు అమలుజరగలేదు. ఇపుడు ఆంధ్రబ్యాంకు స్ట్రయికువల్ల ఎవరికి ఋణాలు దొరకటంలేదు, వ్యాపారం స్థంభించిపోయింది. ఇప్పటికే మనకు 79 కోట్ల రూ.ల ఓవర్‌డ్రాఫ్టు ఉన్నది. వారు నెల 15 రోజులుగా స్ట్రయికు చేస్తున్నప్పుడు గవర్నమెంటుకు ఇంటర్‌ఫియర్ అయ్యే అధికారం ఉన్నప్పుడు యీ ప్రభుత్వం సెంట్రల్ గవర్నమెంటుతో ఎందుకు సంప్రతించలేదు. అక్కడ ఉద్యోగులు పని చేయటంలేదు. కాబట్టి వారి సమ్మె పరిష్కారానికి వెంటనే ఒక కమిటీవేస్తే బాగుంటుందని కోరుతున్నాను.

The Minister for Home (Sri V. Krishnamurthy Naidu) :—The notice of the Hon'ble Members that the staff of State Bank and Andhra Bank Offices in the various parts of State are on strike causing much inconvenience to the lakhs of customers and that people are much agitated is factually correct. However, banking is a Central subject with which Government of India is concerned. The State Government have no authority to interfere in the matter, except to the extent of generally preserving law and order if the situation so warrants. This Government fully shares the concern about the inconvenience to lakhs of customers that is being caused on account of strike by the staff of Andhra Bank and State Bank in certain centres of the State.

However, the State Government have no authority to interfere in the matter as 'Banking' is a Central subject which is under the control of the Government of India. The Government of India are seized with the matter and intervened to resolve the dispute.

In regard to the dispute between the employees and management of the State Bank of India, the conciliation efforts by the Asst. Labour Commissioner (Central-I) having failed, the matter has been referred to the Govt. of India is awaited. In regard to the Andhra Bank which is not a Nationalised Bank the Regional Labour Commissioner (Central) has reported that it is understood that the Union Labour Minister has called the Representatives of the Union and the management to Delhi for discussions.

శ్రీ వి. శ్రీకృష్ణ :—సెంట్రల్ లేబరు మినిస్టరు అర్బిట్రేషన్‌కు ఇస్యూను రిఫర్ చేశారు. నేను నిన్న చీఫ్‌మినిస్టర్‌గారితో విక్టిమైజేషన్ అపుచేసే కండిషన్ మీద వారు స్ట్రయిక్ కాల్ ఆఫ్ చేసేటట్లుగా యీ ఇబ్బంది తొలగించేటట్లుగా నేను మాట్లాడాను. యూనియన్ లేబర్ మినిస్టర్ ఖాదిల్కార్‌గారు యీ డిస్‌ప్యూటెడ్ ఇస్యూసును అర్బిట్రేషన్‌కు వదిలేస్తున్నారు. ఈలోపల దీనిని పరిష్కరించటానికి On one condition that nobody will be victimised until the arbitration report is available. వారు స్ట్రయిక్ కాల్ ఆఫ్ చేసేటట్లు చూడాలి. They are prepared to resume work. అది నిన్న సాయంకాలం అనుకొన్నాను. అది ఏమైనా సెటిల్ అయినదా?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :—ఆ విషయం నాకుతెలియదు. నేను ముఖ్యమంత్రిగారితో మాట్లాడి వారికి తెలియపరుస్తాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—మంత్రిగారు ఇది సెంట్రల్ గవర్నమెంట్‌కు సంబంధించింది అని అంటున్నారు. కాని ఆ బ్యాంకు ఎంప్లాయిస్ మన స్టేటులో ఉన్నారు. వారు స్ట్రయిక్ చేయటంవల్ల మన రాష్ట్రంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీనిలో మన ప్రభుత్వం వారు జోక్యం తీసుకోవాలి. బ్యాంకు సమ్మె చేయటంవల్ల స్కూల్సులో టీచర్స్‌కు ఇంతవరకు జీతాలు ఇవ్వలేదు. మన ప్రజలు బాధపడుతుంటే ప్రజల సమస్యలు మన సమస్యలుగా తీసుకోకపోతే ఇక మంత్రులు ఉండి ఎందుకు? వెంటనే జోక్యం చేసుకొని ఆ సమస్య పరిష్కారం చేయాలి.

శ్రీ జి. సోమశేఖర్ :—అధ్యక్షా, వెంటనే వారికి నోటీసు ఇచ్చి యీ సమస్య పరిష్కారం చేయటానికి స్టేటు గవర్నమెంటుకు అధికారము ఉన్నది.

మిస్టర్ స్పీకర్ :—ఏ సెక్షను క్రింద అధికారం ఉన్నదో మీరు వారికి వ్రాసి చెప్పండి.

re : Agitation launched by the Tunikaku labourers to get a cooly rate of 10 paisa per bundle.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ :—అధ్యక్షా, ఈ తునికాకు ధర విషయమై గత 2 సం. ల నుంచి—యీ తునికాకు పరిశ్రమ జాతీయం చేసినప్పటినుంచి ఆ కార్మికుల యొక్క ఆందోళన ఆందోళనగానే మిగిలిపోయింది. ఇది మొత్తం తెలంగాణాలో 9 జిల్లాలలో సీజనల్‌గా జరుగుతున్నటువంటి పరిశ్రమ. ఏప్రియల్ నుంచి రెండు మాసాలపాటు అటవీ ప్రాంతంలో గిరిజనులకు, లంబాడీలకు, ఇతర విముక్త జాతులకు లక్ష జనాభాకు సీజనల్‌గా పనులు కల్పించే పరిశ్రమ. అది ఒక అటవీ సంపదగా వస్తున్న కార్యక్రమం. అనేక సంవత్సరాల నుంచి దానికి వేలంపాట సిస్టమ్ ఉండేది. కాకులను కొట్టి గ్రద్దలను బ్రతికించే పరిస్థితిలో నడిచిపోయేది. గత సంవత్సరం ప్రభుత్వం యీ పరిశ్రమను జాతీయం చేసింది. జాతీయం చేసినపుడు అనేకమంది కార్మికులు దీనిని హర్షించారు. చట్టం రూపొందించబడిన సమయంలో మేము చాలా సంతోషపడ్డాము. దానిద్వారా కాకులను గొట్టి గ్రద్దలను బ్రతికించే పద్ధతి స్వస్తి కాబడి ఆ అటవీ సంపద కార్మికులకు చెందుతుందని సంతోషపడ్డాము. కాని గత సంవత్సరం ఆచరణలో జరిగింది మేము ఆశించినదానికి భిన్నంగా ఉంది. ధరలు అనేక ప్రాంతాలలో డిఫరెంట్‌గా నిర్ణయించటం జరిగింది. ధరల నిర్ణాయక సంఘం గురించి చట్టం రూపొందించిన సందర్భంలో మంత్రిగారు ఇచ్చిన హామీలు ఖాతరు చేయకుండా, తమకు కీలుబొమ్మలుగా ఉన్నవారిచేత కమిటీలు వేశారు. మన అసెంబ్లీలో డిబేట్‌లో కూడ మాకు ఆనాడు యిచ్చిన హామీలు ఉన్నాయి. కన్‌సరన్డ్ పీపుల్‌తో కమిటి వేయబడలేదు. పాత దళారులుగా ఉన్నటువంటి ముస్తాదరులచేత ఈ కమిటీలు వేయబడ్డాయి. వారు గడిచినటువంటి ద్రవ్యం బైటికి పొక్కకుండా, ప్రభుత్వానికి లయజాన్‌గిరి పుచ్చుకొని మొత్తంపైన తక్కువ రేట్లు సలహా యివ్వడం ఆ రేట్స్ మేరకు ధరలు నిర్ణయించడం అనేది జరిగి పోయిన తరువాత గత సంవత్సరం దాదాపు రెండు వేల కళ్లాల పైన సమ్మె జరిగింది. ఈ సంవత్సరంలో మేమంతా మాట్లాడాము, యిదంతా అన్యాయమని. ఫారెస్టు మినిష్టర్‌గా క్రిందటిసారి వారే ఉన్నారు. ఈ సారి కూడ వారే ఉన్నారు. ఛీఫ్ కన్‌సర్వేటర్ ఆఫ్ ఫారెస్టును కూడ మేము కలుసుకున్నాము. వాళ్ళతో ముఖతః చర్చించాము. దీనిలో కొంచెం రిలాక్స్ చేయండి. దయతో ఆలోచించండి. గిరిజన ప్రాంత ప్రజలయొక్క జీవనాధారం అయిన ఈ సమస్య ఎడల దయాదాక్షిణ్యాలు కలిగి ఆలోచించండి అని చెప్పాము. దానిని రివైజ్ చేయడానికి వీలు లేదని డిపార్టుమెంటువారు చెప్పిన కట్టు కథలకు గురై మొత్తం మీద కార్మికులకు అన్యాయం తలపెట్టారు. ఈ సంవత్సరం మళ్లీ యిదే మొదలు అయింది. ఇంకా రెండు వారాల తరువాత ఆకు కోతకు వస్తుంది. ఇప్పుడు పాకానికి వచ్చి యున్నది. కోయలు అంతా ఆందోళన చెందు తున్నారు. ఈ సంవత్సరం వచ్చినటువంటి కరువు కాటకాలు, వర్షాభావంవల్ల ఏర్పడి నటువంటి క్షామ పరిస్థితుల దృష్ట్యా ఆందోళన చెందుతున్నారు. ఈ సమస్యపైన తిరిగి గవర్నమెంటు ఆలోచిస్తుందా, ఆలోచించదా ? అనే విషయంగా ఆలోచిస్తున్నారు. దానికోసం అని సమ్మెకు సన్నాహం దిద్దుతున్నారు. ప్రభుత్వం దగ్గరకు రాయబారాలు కూడ వచ్చాయి. కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన ఎల్లమందారెడ్డిగారు, ఆ ప్రాంతానికి

చెందిన అనేకమంది నాయకులు వచ్చి విజ్ఞప్తులు సమర్పించడం జరిగింది. ఈ సమస్య ఎడల సానుభూతితో వ్యవహరించి ఏమైతే రేట్స్ నిర్ణయించి ఉన్నాయో వాటిని రివైజ్ చేయాలని తమ ద్వారా కోరుతున్నాను. ఖమ్మానికి సంబంధించినంత వరకు భద్రాచలం, పాల్వంచ, బూర్గంపాడు, ఇల్లెందులలో ఆరు పైసలు, ఖమ్మం ఏరియా అశ్వరావుపేట ప్రాంతంలో 5 పైసలు రేట్ నిర్ణయించారు. ఇది చాల దారుణం. గతంలో కాంట్రాక్టర్స్ చేత ఒప్పించుకొని కార్మికులు 100 ఆకులు కట్టిన కట్టకు 10 పైసలు తీసుకొన్నారు. అట్లాంటి డాక్యుమెంట్స్ కూడ మేము వీరి ముందు ప్రొడ్యూస్ చేశాము. అప్పుడు చీఫ్ మినిష్టరుగా ఉన్నటువంటి బ్రహ్మానందరెడ్డిగారు ఈ సంవత్సరానికి యిలా పోనీయండి అని సంసార పక్షంగా కొన్ని మాటలు చెప్పి మమ్మల్ని పంపించారు. ఇప్పుడు చీఫ్ మినిష్టరు నరసింహారావుగారు అడవి ప్రజల యందు దయ గలిగి దయార్ద్ర హృదయంపై ఉన్నారు. సాగిసూర్యనారాయణరాజుగారు ఈ సమస్య ఎడల సానుభూతిగా ఆలోచించాలి. జాతీయం చేసిన తొలి సంవత్సరంలోనే అనేక లాభాలు వచ్చినట్లుగా వీరు ప్రకటించుకొన్నారు. కొత్తగూడెం, భద్రాచలం రేంజ్‌లో అనేక లాభాలు వచ్చినట్లుగా ప్రొగ్రెసివ్ రిపోర్టులో ప్రకటించుకొన్నారు. జాతీయం చేయబడిన తరువాత కార్మికులు అనుభవించాల్సిన లాభాలు ప్రభుత్వ బొక్కసంలో పడడం ఎంతవరకు న్యాయమో తమరు ఆలోచించాలని మనవి చేస్తున్నాను. ఆ లాభాలు అట్లా ముస్తాదారులు తీసుకొన్నారు. గత సంవత్సరం వాళ్ల శ్రమనంతా దోచుకొని ప్రభుత్వం బొక్కసంలో వేసుకొన్నది. ఈ సంవత్సరం కనీసం క్షామ పరిస్థితుల దృష్ట్యా రివైజ్ చేయాలని మనవి చేస్తున్నాను. ఖమ్మం, ఆదిలాబాద్, వరంగల్, కరీంనగరు జిల్లాలలో యిది పెద్ద పరిశ్రమ. లక్షల జనాభా దీనిలో పని చేస్తున్నారు. పీరియాడికల్‌గా అనుభవిస్తున్న అనుభవాన్ని వారికి చెందాలి అని మనవి చేస్తూ వారు దయతో సానుభూతితో, ఈ సమస్య మీద సమ్మెకు ఉపక్రమించకుండా కార్మికులకు ఏదో ఒక హామి యివ్వాలని నేను అప్పీల్ చేస్తున్నాను.

అటవీశాఖమంత్రి (శ్రీ సాగి సూర్యనారాయణరాజు) :—అధ్యక్షా, 1971 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్‌లో తునికాకుల ఉత్పత్తికి సంబంధించి చేసిన శాసనం క్రింద బీడి ఆకుల వ్యాపారం క్రమబద్ధీకరణ చేయడం జరిగింది. ఈ శాసనంలోని 6 వ సెక్షన్ ప్రకారం బీడి ఆకుల సేకరణ మరియు కొనుగోలు నిమిత్తం రేట్స్ నిర్ణయించు విషయంలో ప్రభుత్వానికి సలహా యిచ్చుటకు సలహా సంఘమును చేయుటకు నిర్దేశింపబడినది. శాసనమండలి వివిధ అంశాలను దృష్టిలో ఉంచుకొని ఈ రేట్సు నిర్ణయింపబడినవి. 1971 సంవత్సరంలో ఈ సలహా సంఘం చేసిన సిఫార్సులు ప్రభుత్వంచే అంగీకరింపబడినవి. అదేవిధంగా 72 సీజన్‌కు కూడ ఈ సలహా సంఘం ఏర్పాటు చేయబడింది. ప్రభుత్వం తగు ఆలోచన చేసి కమిటీవారు సిఫార్సు చేసిన రేట్సు మార్పు చేసి ప్రతి 100 బీడి ఆకుల కట్టకు ఒక పైస చొప్పున ఆకు ప్రోగు చేసిన పారిశ్రామికులకు హెచ్చు యిచ్చుటకు నిర్ణయించబడింది. 71 వ సంవత్సరం ప్రభుత్వం నిర్ణయించిన రేట్ 72 సంవత్సరంలో సలహా సంఘం

సిఫారస్సు చేసిన రేటు ప్రభుత్వం మార్పు చేసి హెచ్చించడం జరిగింది. ఆయా ప్రాంతాలలో ఉన్నటువంటి లేబరు రేట్సు మరియు ఆకుల నాణ్యతను బట్టి రేట్సులో హెచ్చు తగ్గులు ఉన్నవి. సలహా సంఘం 71 వ సంవత్సరపు కనీసపు రేట్సుకు ఒక పైస హెచ్చించుటకు సిఫారస్సు చేసినది. అయినప్పటికి ప్రభుత్వం తగు ఆలోచన చేసి యింకో పైస అదనంగా అన్నిటిపైన హెచ్చించినది. శ్రామికునికి రోజుకు మూడు రూపాయల 50 పైసల లగాయితు 6 రూపాయలవరకు ఆకుల సేకరణకు వేతనం ప్రభుత్వం నిర్ణయం చేసినది 71 వ సంవత్సరంలో శ్రామికునకు వచ్చిన రోజువారీ కనీస వేతనం 2-50 పైసలు మాత్రమే. ప్రభుత్వ ఆదాయం రూ. 31,50,000 తగ్గినప్పటికి శ్రామికుల క్షేమం దృష్టిలో ఉంచుకొని ఈ హెచ్చింపు వేతనం యివ్వుట జరిగింది. ఈ ప్రకారం నిర్ణయించిన వేతనపు రేట్స్ మహారాష్ట్రలో యిచ్చే రేట్స్‌కంటె చాల సమంజసంగా యున్నది. మహా రాష్ట్రలో 71 సంవత్సరంలో రాపుడు కట్టకు, 100 ఆకుల కట్టకు యిచ్చిన రేట్ మూడు పైసల నుంచి నాలుగు పైసలు మాత్రమే ఇంతవరకు ఈ వేతనపు రేట్స్ గురించి ఎట్టి ఫిర్యాదులు ప్రభుత్వానికి రాలేదు. 71 వ సంవత్సరం రేట్స్, ప్రభుత్వం స్వయంగా పెంపుదల చేసిన వేతనం శ్రామికులకు సంతృప్తి కలిగించిందని తెలియుచున్నది. ఈ సంవత్సరానికి నిర్ణయించిన రేట్స్ సమంజసంగాను, బాగుగాను ఉన్నవి అని మనవిచేస్తున్నాను.

శ్రీ వంకా సత్యనారాయణ :—టోటల్‌గా 100 ఆకులకు ఎన్ని పైసలు యిస్తున్నారు ? పది పైసల డిమాండ్ మీ దగ్గర యున్నది. సమ్మె నోటీసు కూడ యిచ్చారు. ఎటువంటి కంప్లయింట్స్ రాలేదు, విజ్ఞప్తులు రాలేదు అంటున్నారు. అది ఒకసారి డిపార్టుమెంట్‌ను వెరిఫై చేయండి. గతంలో కంట్రాక్టర్స్ చేతిలో ఉన్నప్పుడు 10 పైసలు యిచ్చేవారు. నేషనలైజ్ అయిన తరువాత తగ్గిస్తున్నారు. దీనిమీద లాభాలు కూడ వస్తున్నాయి ప్రభుత్వానికి. కోయవాళ్ళను, చెంచులను, వెనకబడ్డ జాతులను, ఆ వ్యాపారాన్ని యితరులు దోచుకుంటారనే దృష్టితో జాతీయం చేసి వాళ్ళను మరల ప్రభుత్వం దోచుకోవడం న్యాయం కాదుగదా ? పది పైసలు న్యాయసమ్మతమైనటువంటిది కాబట్టి ప్రభుత్వం కన్‌సిడర్ చేయడానికి అభ్యంతరం ఏమిటి ?

శ్రీ మహమ్మద్ రజబలి (ఖమ్మం) :—మహారాష్ట్ర రాష్ట్రంలో మూడున్నర రూపాయి దొరుకుతున్నది అంటున్నారు. సంతృప్తికరంగా, సమంజసంగా ఉన్నది అంటున్నారు. ఇది కేవలం నెలా పదిహేను రోజుల సీజను. నెలా పదిహేను రోజుల సిజన్‌లో 45 రోజులకు 45 × 3 వేసుకొన్నట్లయితే ఎక్కువలో ఎక్కువ 150, 175 రూపాయలు. దానితో సంవత్సరం పొడుగున బ్రతకవలసినదవి అనడం సమంజసమేనా ? అసలు వ్యవసాయ రంగంలోనే నాలుగు మాసాలు 5 మాసాలు కన్న ఎక్కువగా పని లభించడం లేదు కార్మికునకు. అలాంటిది సంవత్సరం పొడుగునా లెక్కలు గట్టి సంతృప్తిని కలిగించేటటువంటి మాటలతో

వెళ్ళబుచ్చడం అంటే కార్మికుల ఎడల అంష్య వైఖరి. స్పష్టి రమైనది కాదని మనవిచేస్తున్నాను. అందుకని దీనిని రివైజ్ చేయాల్సిన అవసరం యున్నది. ఆ కమిటీ చేత నిర్ణయించబడిన రేట్సు పైన ఆ పైన రియూలిగా అనినా పది పైసలు లేకపోతే దారుణంగా ఉంటుంది చీఫ్ మినిష్టర్‌గారు యింటర్‌ఫియర్ అయితే మంచిది గతంలో చీఫ్ మినిష్టర్‌గారి ద్వారా అస్యూరెన్స్ యున్నది.

శ్రీ సాగి సూర్యనారాయణరాజు: అధ్యక్షా, నిరుటి సంవత్సరం మనం యాక్ట్ పెట్టిన దగ్గర నుంచి యాజిటేషన్ చేస్తూనే యున్నారు. నేను కూడ వాళ్ళ దగ్గరకు వెళ్ళి కూలీలతో ప్రస్తుతం మీరు పని చేయండి, పని చేసి నష్టం వస్తే తేడా చేస్తాము అన్నాను. తరవాత పని జరిగింది. వీరు యాజిటేషన్ చేసినప్పటికి అడ్డ లేదు. సవ్యంగానే పని జరిగింది. రూ. 2 50 పైసలు ఇస్తున్నాయి. ఎక్కువ చేద్దాము అనే ఉద్దేశ్యంతో రూ. 3.50 పైసలు ఎక్కువ కాకుండా 6 రూపాయలకు ఎక్కువ కాకుండా ఉండే పద్ధతిలో లెక్క ప్రకారం ఏర్పాటు చేశారు. గాని కార్మిక ద్రోహం కాదని మనవిచేస్తున్నాను. 100 ఆకుల కట్టకు 10 పైసలు యిచ్చేవారు అన్నారు. దళారులు వారు వీరు కలిసి వారిని అమాయకులను చేసి 250 ఆకులవరకు కలిసి కట్టకు పది పైసలు యిచ్చేవారు. ఇప్పుడు 100 ఆకులు ప్రత్యేకంగా ప్రభుత్వం వారి దగ్గర ఉండి లెక్క పెట్టించి ఒక పద్ధతి ప్రకారం న్యాయం జరుగుతున్నది తప్ప అన్యాయం జరగలేదని మనవిచేస్తున్నాను. ఒక సంవత్సరం చూశాము. ఈ సంవత్సరం మళ్ళీ హెచ్చించాము. ఈ సంవత్సరం కూడ చూసి వచ్చే సంవత్సరం మళ్ళీ అవకాశం ఉంటే చేయవచ్చు 31 లక్ష రూపాయలు ఎక్కువ అయినప్పటికి మన ప్రభుత్వం పెట్టుకొని పారిశ్రామికుల కోసమే గదా మనం ఎక్కువ చేస్తున్నాము. ఇదివరకు వచ్చే డబ్బుకన్న ఎక్కువ రాబడుతున్నాము. అనుకొన్నాము. పూర్వం మనకు వచ్చే రాబడి తగ్గిపోబట్టే నేషనలైజ్ చేసి వచ్చే రాబడి మళ్ళీ పూర్తి చేసుకోవడం కోసం ప్రయత్నం చేస్తున్నామని మనవిచేస్తున్నాను.

### re: NEED FOR SUPPLEMENTING WATER IN THE KANIGIRI RESERVOIR FOR SUPPLY OF WATER TO THE LANDS UNDER THE RESERVOIR.

శ్రీ ఎస్. శ్రీనివాసులురెడ్డి :—అధ్యక్షా, నెల్లూరు జిల్లా కనిగిరి రిజర్వాయరు క్రింద రెండవ కారుకు అనుమతించడం జరిగింది. అనుమతించిన విస్తీర్ణానికి తగినంత నీరు చెరువులో లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రిసిడెంట్స్ కూడా వున్నాయి యితర సోర్సెస్ నుంచి సప్లిమెంట్ చేసిన సమయాలు చాలా వున్నాయి. కాబట్టి, అటువంటి మార్గాన్ని అన్వేషించి, కనిగిరి రిజర్వాయరుకు వేరే సోర్స్‌నుంచి నీళ్లు మళ్ళించవలసినదిగా కోరుతున్నాను.

Sri P. Narasa Reddy :—Mr. Speaker, Sir, As on 17-1-1972, the storage available in Kanigiri Reservoir was 1,576 mcft. Usually, the first crop is expected to be harvested by the end of January. However

due to late transplantation of first crop this year, water had to be supplied upto 15th March to the standing first crop. The decision for the second crop was taken in January 1972, on the presumption that there will be 560 mcft left for the second crop This quantity could irrigate 3,350 acres of land. Again on the above presumption that there would be 560 mcft water available for second crop a portion of the same had to be supplied to the standing first crop as the inflow into the Reservoir which was a minimum of 400 in January and 800 in February and March as noticed for the last 12 years. This did not materialise. Consequently level a the Reservoir fell down quickly. As such the available water has to be regulated and properly utilised to save the second crop to the extent possible. Necessary instructions are being issued to the Superintending Engineer, P. W. D., Nellore and the Chief Engineer, to make a judicious distribution of the available water. As water is not available in other resources for diversion to Kanagiri Reservoir, it is not possible to supplement water supply to Kanigiri Reservoir The other point I want to make clear is that the only source by which water could be supplemented to this Reservoir is Sangam ni under K. C. Canal. That water has to be diverted into the Canal and from there it has to be supplemented here. But since water to K. C Canal is itself in shortage we are unable to supplement from other sources

శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి :—అధ్యక్షా, ఎంత రెగ్యులరైజ్ చేసి, ఎంత జాగ్రత్తగా వాడినా వున్న నీళ్లు సరిపోవని మంత్రిగారికి బాగా తెలుసు. కె.సి. కెనాల్‌లో నీళ్లు లేకపోయినా, తుంగభద్ర నీళ్లు తీసుకువచ్చి కె. సి. కెనాల్‌లో దించాలని ముఖ్యమంత్రిగారు ప్రయత్నిస్తున్నారు. ఆ దించడంలో కొంచెం ఎక్కువగా చేసినట్లయితే కనిగిరి రిజర్వాయరుకు కూడా వస్తుందని మనవిజేస్తున్నాను.

## GOVERNMENT BILLS

### THE PUBLIC WAKFS EXTENSION OF LIMITATION (ANDHRA PRADESH AMENDMENT) BILL, 1972.

The Minister for Health and Medical (Sri Mohd Ibrahim Ali Ansari):—Sri, I beg to move "That the Public Wakfs Extension of (Limitation) Andhra Pradesh Amendment) Bill, 1972 be taken into consideration".

Mr. Speaker :—Motion moved.

شری سلطان صلاح الدین اویسی :—( یاقوت پورہ) جناب اسپیکر صاحب - یہ اچھی بات ھے کہ منسٹر صاحب قانون اوقاف میں امڈمنٹ لائے ھیں - لیکن ایک سوال یہ پیدا ھوتا ھے کہ یہ آخر کتنے دن تک رھیگا کیا اور کیا وقف بورڈ اس مدت کے اندر اوقاف کی جتنی جائیدادیں ھیں انکا کام ھوجائیگا - اس کے ساتھ ھی میں یہ عرض کرونگا کہ جو سروے کررھے ھیں اسکے نتائج بھی ھمارے سامنے آجاتے تو ھم یہ دیکھ سکتے تھے کہ اس میں کہاں خاطر خواہ کامیابی ھوئی -

دوسری چیز جو ہمارے سامنے آئی ہے وہ وقف بورڈ کی کارکردگی کا سوال ہے ، اگر آپ سارے حیدرآباد میں مسلم وقف بورڈ کے تحت قبرستانوں کا حال دیکھیں تو اس حقیقت سے کوئی انکار نہیں کرسکتا کہ قبرستانوں پر ناجائز قبضے ہورہے ہیں۔ وہاں مکانات تعمیر ہورہے ہیں اور کارخانے قائم ہوتے جارہے ہیں ۔ اس تعلق سے آج تک نہ کوئی قدم اٹھایا گیا اور نہ اسکے انسداد کی کوئی تدابیر اختیار کی گئی ہونا تو یہ چاہئے تھا کہ جب کوئی ایسی چیز پیدا ہوئی ہے تو اسکا خاتمہ ہوتا ۔ لیکن اب تو یہ دن بہ دن بڑھتی جارہی ہے جسکی وجہ سے عوام میں کافی تشویش پیدا ہو رہی ہے ۔ آج بھی جو قبرستان ہیں ان کو مٹایا جارہا ہے اور تباہی و بربادی مچائی جارہی ہے ۔ میں چاہونگا کہ ان تمام چیزوں کا انسداد کیا جائے اور وقف بورڈ کی جو حالت ہے اس میں تبدیلی کی جائے۔ منتخب عوامی نمائندوں کو وقف بورڈ میں لیا جائے۔ میں کسی پر تنقید کرنا یا کسی کے کیرکٹر کیرکٹر پر حملہ کرنا نہیں چاہتا لیکن کم از کم ایسے لوگ لوگوں کو جو عمر کی ایک حد تک پہنچ گئے ہیں اور جن کے حواس بھی برابر نہیں ہیں انہیں نہ رکھا جائے ۔ گورنمنٹ خود ان کو وظیفہ دے چکی ہے کیونکہ انکی عمر ہوچکی ہے پھر وظیفہ ہونے کے بعد ان کو وقف بوڈ میں لیا جارہا ہے ۔ میں چاہوں گا کہ منسٹر صاحب پوری توجہ سے اس طرف قدم اٹھائیں ۔ اگر اس تعلق سے وقف بورڈ کی حالت بہتر ہوجائے تو بہت اچھا ہوگا ۔

اس کے ساتھ ساتھ میں یہ کہونگا کہ جن لوگوں نے دھاندلیاں کی ہیں اور جن لوگوں نے پیسہ کھایا ہے منسٹر صاحب ان کو بے نقاب کریں تو میں سمجھتا ہوں کہ عوام کی زیادہ سے زیاد تائید حاصل ہوگی ۔ اور عوام کی طرف سے پورا پورا تعاون حاصل رہیگا ۔

میں اتنا کہتے ہوئے اور آپ سے اجازت چاہتے ہوئے اتنا اور عرض کرونگا کہ اس تعلق سے سخت قدم اٹھایا جائے تا کہ بیروزگاری جو بڑھتی جارہی ہے اس کو ختم کرنے کے لئے کوئی اچھا کام کیا جاسکے۔ اوقاف کی جو زمینات اور جائیدادیں اضلاع میں ہیں اور وہاں پر جو وقف کمیٹیاں بنائی گئیں ہیں انہیں بھی آپ دیکھیں تو معلوم ہوگا کہ وہ خراب کام کررہی ہیں ۔ اضلاع سے وقف کمیٹیوں کے بارے میں مسلسل شکایات آرہی ہیں کیونکہ ان میں ایسے لوگوں کو رکھا گیا ہے جن کی کوئی کارکردگی نہیں ہے ۔ ہمارا کڑوڑہا روپیہ وقف ہے ۔ مجھے معلوم ہوا ہے کہ صرف تلنگانہ میں اب تک (۸۴) کروڑ کے اوقاف برآمد ہوئے ہیں ۔ میں سمجھتا ہوں کہ اگر ہم یہی ایک اچھا کام کرلیں تو ہمیں کسی اور چیز کے کرنیکی ضرورت نہیں پڑیگی ۔

శ్రీ హబిబుల్లా (రాయచోటి):—అధ్యక్షా. పబ్లిక్‌వక్ఫ్స్ పరిమితి విస్తరణ బిల్లును నేనుకూడా బలపరుస్తూ కొన్ని ముఖ్యవిషయాలను మంత్రిగారి దృష్టికి తీసుకురావలయుననుకుంటున్నాను. పురాతనకాలములో కొందరు మహనీయులు యీ జాగీర్లను పుణ్యకార్యములకొరకు-వక్ఫ్ చేసిన ప్రాపర్టిని యీనాడు కొందరికి అవి పరిమితమై, వారి స్వాధీనములోనే వుంచుకుని అనుభవిస్తూ అవి వుద్దేశించిన విధంగా కాకుండా, వారి సంతతికే యిది వక్ఫ్ అయిపోయింది. కొందరు ట్రస్టీస్‌ను అప్పాయింట్ చేసివున్నప్పటికి, వారు వారి స్వంత లాభాలకు చాలావరకు దీనిని వుపయోగిస్తున్నారు. జిల్లాలో వున్న డిస్ట్రిక్టు కమిటీస్, రాష్ట్రంలో వున్న వక్ఫ్‌బోర్డు సరిగా యాక్షన్ తీసుకోకపోవడంవలన—దీనికి సంబంధించి ఎడ్మినిస్ట్రేషన్ చాలా కుంటుపడిందని మనవిజేస్తున్నాను ముఖ్యంగా యీ రూల్సు, యీ రెగ్యులేషన్సు యీ ఆక్టు వున్నప్పటికి, యివి అమల్లో లేవని, యీ ప్రాపర్టీ ఎవరి స్వాధీనంలోవుందో వారే అనుభవిస్తున్నారని, డిస్ట్రిక్టు కమిటీలో వున్న ఇనస్పెక్టర్సు, ఆడిటర్సు, సంవత్సరానికో, రెండు సంవత్సరాలకో ఒకసారి రావడం, ఆ ట్రస్టీస్‌దగ్గరనుంచి వారి జీతాలకు కావలసిన పర్సెంటేజ్ వారు తీసుకోటంతప్ప యిది ఎట్లా జరుగుతున్నది? ఇది సక్రమంగా వుందా లేదా? వక్ఫ్ జరిగినదానికి ప్రయోజనం వుందా లేదా? అనేది వారు గమనించడం లేదు. రాయచోటిలో వాక్ఫ్ ప్రాపర్టీ యీనాడు కొన్ని లక్షల రూపాయలవరకూ ఉన్నది. అందులో చాలాభాగం జిల్లాపరిషత్తువారు, అంతకుముందు జిల్లాబోర్డువారూ, హౌసింగు నిమిత్తం—పబ్లిక్ యూజ్‌కోసం—తీసుకున్నారు. అది ఫరవాలేదు. దానికి కొంచెం డబ్బు కేటాయించారు, డబ్బు కేటాయించినట్లు ఆ కమిటీకి తెలిపారుకానీ ఆడబ్బు ఎక్కడ వుందో ఆ కమిటీకి ఎప్పుడు అందుతుందో దానిని గురించిన జవాబు లేదని మనవిచేస్తున్నాను. మిగిలిన కొన్ని లక్షల రూపాయల ప్రాపర్టీకి సంబంధించి 9 మంది ట్రస్టీలతో ఒక బోర్డు ఉంది. వారు ఎంక్రోచ్ చేసుకొని తమ స్వార్థప్రయోజనాలకోసం ఉపయోగించుకుంటున్నారు, దానిపైన జిల్లా కలెక్టరు, జిల్లా వక్ఫ్ కమిటీకి, స్టేట్ వక్ఫ్‌బోర్డుకూ, పోలీసు అధికారులకూ ఎన్ని పర్యాయాలు రిపోర్టుచేసినా యాక్షను లేదు. ఈ ట్రస్టీలుగాని కమిటీలుగాని ఆ ఎంక్రోచ్‌మెంటునుంచి తొలగించాలని ఎంత ప్రయత్నం చేసినా సాధ్యపడలేదు. ప్రభుత్వంవారు యిటువంటి అన్యాయాలు జరగకుండా వక్ఫ్ ప్రాపర్టీలను కాపాడవలసిన అవసరమున్నది. టైము లిమిటేషను—ఎక్స్‌టెన్షను లేకుండా—వుంచవలసిన అవసరమున్నది. కాని యిట్లా పొడిగిస్తూ పోతూవుంటే కొన్ని ఏండ్లవరకూ వారి స్వాధీనంలోనే ఉంటుందికాబట్టి యీ టైములోనే ప్రభుత్వం కఠిన చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

شری سید حسن (چارمینار)- اسپیکرصاحب - اوقاف کے تعلق سےمجھے یه عرض کرنا ہے که مسلم اوقاف کا قانون انتہائی ناقص قانون ہے- جس میں مسلمانوں کی صحیح طور پر کوئی نمائندگی کی گئی ہے اور نه مسلمانوں کی نمائندگی کا یہاں کوئی صحیح مصرف اس قانون کی بناء پر ہے - اسکی جائیدادوں میں مسلمانوں کا دخل ہے اور نه مسلم وقف بورڈ کی نمائندگی پر صحیح تنقید کرسکتا ہے - اس لئے ضرورت اس

بات کی ہے کہ پہلے اس قانون میں ترمیم کی جائے اور صحیح طور پر مسلم نمائندگی اور مسلم مسائل کے حل کے لئے اس قانون کو درست کیا جائے۔ چنانچہ اس تعلق سے مجھے یہ عرض کرنا ہے آج جو مسلم وقف بورڈ موجودہ مسلم وقف ایکٹ کے تحت قائم ہے وہ ہماری صحیح نمائندگی نہیں کرتا۔ اس کے ریلیونٹ سکشن بڑھکر میں آپ کی توجہ منعطف کرنیکی کوشش کرونگا جس سے یہ ثابت ہوگا کہ اس وقت جو لوگ ہیں جو پنشنرس ہیں۔ ایسے لوگ ہیں جو اپنی زندگی کے کافی دن گزار چکے ہیں۔ نہ ان کی صحت اس قابل ہے اور نہ وہ وقت دے سکتے ہیں۔ وقف بورڈ بہتری اور بھلائی کے لئے۔ ریلیونٹ سکشن میں آپ کے سامنے بڑھ کر سناتا ہوں۔

" Appointment of the Members of the Board shall be appointed by the State Government by notification in the Official Gazett from any one or more of the following categories of persons, namely :

(1) Members of the State Legislature and Members of Parliament representing the State ;

یہاں آپ دیکھیں گے کہ موجودہ بورڈ میں نہ تو اسمبلی کا کوئی نمائندہ ہے اور نہ پارلیمنٹ کی نمائندگی اس میں کی گئی ہے بلکہ سارے وظیفہ یاب ہیں جنکو یہاں رکھا گیا ہے۔

اس کے بعد دوسری اہم چیز جسکو ممبرس کے اپوائنمنٹ یا نامنیشن میں ملحوظ رکھنا چاہئے تھا وہ یہ ہے کہ

(2) Persons having special knowledge of Muslims Law and representing organisations such as State Jamiat-ul-Ulama or State Shia Conference.

یہ تو اسٹیٹ شیعہ کانفرنس سے مشورہ لیکر شیعہ نمائندگی کی گئی اور نہ جمعیت علماء سے نامینشن کے وقت مشورہ لیا گیا۔ اب میرا اعتراض یہ ہے کہ ایک صاحب ڈاکٹر ہاشم علی صاحب نے " دی شعیاز " کے عنوان سے السٹریٹ ویکلی آف انڈیا میں ایک آرٹیکل دیا۔ اس پر سارے ہندوستان اور خاص طور پر حیدرآباد سے ہر طبقہ اور ہر فرقے کے مسلمانوں نے ان کے خلاف بیانات دئے ہیں اس کے بعد وہ مسلم نمائندگی کے ہرگز قطعی مستحق نہیں ہوسکتے۔ وہ شائد اپنے آبا و اجداد کے سلسلہ سے شیعہ ہوں لیکن یہ نہ شیعہ کانفرنس کے نامزد کردہ آدمی ہیں اور نہ کسی اور طریقہ سے ان کو اس کیٹیگری میں لایا جاسکتا ہے۔ ان حالات حالات میں ضرورت اس بات کی ہے کہ فورا منسٹر صاحب اس طرف توجہ کریں اور

قانون میں ایسی گنجائش نکالیں کہ اس بورڈ کو فورا تحلیل کردیا جائے اور اور موجودہ قانون جس کو ہم ایک ناقص قانون سمجھتے ہیں کم از کم اسی پر عمل کرتے ہوئے وقف بورڈ کی از سر نو ترتیب کی جائے

اس کے بعد میں وقف بورڈ کی جائیداد کے تعلق سے عرض کرونگا ۔ وقف بورڈ کی جائیداد اسقدر زیادہ ہیکہ اگر اسکا صحیح طور پر استعمال کیاجائے اور اس سے فائدہ اٹھایا جائے ۔ تو آندھرا پردیش یا ہندوستان کی حکومت پر مسلمان بار با بوجھ نہ بنینگے ۔ مسلمانوں کے حالات کو درست کرنے ۔ بیروزگاری دور کرنے اور الٹریسی کو ختم کرنے کیلئے مسلم وقف بورڈ کی جائیداد ہی کافی ہوگی اور بڑی حد تک مسلمانوں کے مسائل حل ہوجائینگے ۔ لیکن چونکہ بورڈ میں بھی ایسے پنشنرس کو جو اپنی عمر کی حد تک سے تجاوز کرچکے ہیں ۔ جنہیں سمجھنے بوجھنے کی صلاحیت ہے اور نہ جو اٹھیں تو بیٹھ سکتے ہیں اور نہ بیٹھیں تو اٹھ سکتے ہیں ایسے لوگوں کو لیکر بورڈ میں مزید خرابی اور ابتری پیدا کیجارہی ہے ۔ ایسا معلوم ہوتا ہے کہ وہاں کے ملازمین جیسا کہ پہلے زمانہ میں ہوتا تھا ۔ جبکہ نظام کا دور حکومت تھا ۔ جبکہ ملازمت ہی انکے لئے ایک واحد ذریعہ معاشی تھا ۔ گورنمنٹ سرویس کے بعد ایچ ۔ای ۔ ایچ دی نظام اسٹیٹ یا جاگرداروں کے پاس نوکری کرتے تھے ۔ اور اب چونکہ نہ صرفخاص باقی ہے اور نہ جاگیردار باقی ہیں تو وقف بورڈ وظیفہ یاب ملازمین کیلئے ذریعہ پروزش بن گیا ہے ۔ ایک یا دو صاحبین ۔ غازی الدین احمد صاحب اور غوث محی الدین صاحب ۔ ان دونوں سے میں شخصی طور پر واقف ہوں ۔ انہوں نے نہایت دیانتداری سے کام کرنے کی کوشش ہے ۔ ان سے ہٹ کر تمام کے تمام لوگ انتہائی مدفع ہیں اور پیسہ کمانے کی کوشش کرتے ہیں ۔ متولیوں سے ملکریہ لوگ اپنی آمدنی کو بڑھاتے ہیں اور وقف بورڈ کیلئے نقصان کاباعث بن رہے ہیں ۔ انکے وجود سے وقف بورڈ کو نقصان پہنچ رہا ہے ۔ اس سلسلہ میں ایک اور بات عرض کرونگا ۔ یہ ایک فارسی کہاوت ہے ''مزدور خوش دل کند کاربیش ،،
' One could expect a better job from a well-paid labourer '' گورنمنٹ کا ایسے وظیفہ یاب لوگوں کو صرف یہ خیال کرکے کہ وقف بورڈ کے پاس پیسہ کم ہے چھوٹی چھوٹی تنخواہیں پر لیکر یہ سمجھا کہ یہ لوگ عمدگی اور بہتری سے کام کرینگے بالکل غلط ہے ۔ آپکو اوقاف کی حالات کو ٹھیک کرنا ہے ۔ تو آپ نوجوان لوگوں کو لائیے ۔ پڑھے لکھے لوگوں کو لائیے ۔ اور انکو معقول تنخواہیں دیجئے ۔ فنڈس میں گنجائش نکالئے بلکہ یہ لوگ خود گنجائش نکالینگے ۔ اپنے روزی روزگار کیلئے محنت کرینگے ۔ ایسے ایونیوز ( ) جنکو چھپا کر ۔ دبا کر رکھا گیا ہے اور جنکو آگے بڑھانے کی کوشش نہیں کیجاتی وہ سامنے لائینگے ۔ یہ ساری کوششیں پڑھے لکھے ۔ اچھی تنخواہیں پانے والے لوگوں

چھا کام کرینگے۔ میری استدعا ہے اور مجھے خوشی ہیکہ یہ پورٹ فولیو ایک ایماندار اور دیانت دار شخص کے پاس ہے اور مجھے امید ہے کہ وہ اپنی دیانتداری کی وجہ سے اسمیں پوری دلچسپی لینگے۔ وقف بورڈ کو ری کانسٹیٹیوٹ کرینگے۔ اور اس ضمن میں جو کچھ سجیشن میں نے دئے ہیں اسپر عمل کرنے کی کوشش کرینگے تاکہ وقف بورڈ عمدگی اور بہتری سے کام کرسکے مسلم مسائل کا حل نکالنے اور مسلمان گورنمنٹ پر بار اور بوجھہ نہ ہوں۔ مجھے یقین ہے کہ منسٹر صاحب اسپر سنجیدگی سے غور کرینگے اور محض اسلئے کہ یہ تجویز اپوزیشن کی طرف سے آئی ہے (جیسا کہ منسٹرس کا طریقہ ہوتا ہے) اس کی مخالفت نہ کرینگے۔ محض اسلئے کہ اپوزیشن کی طرف سے یہ سجیشن آیا ہے وقف بورڈ اور مسلم مسائل کی حدتک منسٹر صاحب اس کی اس رنگ میں مخالفت نہ کرینگے بلکہ کوشش اس بات کی کرینگے کہ فورا اسپر عمل کیاجائے۔ ہم ہر وقت حاضربن ہر وقت تیار ہیں کہ مسائل کا حل ڈھونڈھ نکالیں اسلئے کہ ہمکو آئے دن شہر حیدرآباد میں جو مسائل پیش آتے ہیں وہ سارے کہ سارےیہی ہیں۔ بیروزگاری ہے جہالت ہے۔ پڑھ لکھے نہیں ہیں آج اسکو کہانے کےلئے نہیں ہے۔ آج اسکا بچہ دم توڑتا ہے۔ تو اسکے لئے کوئی انتظام نہیں ہے۔ ایسلئے ہی مسائل سے ہمیں سامنا کرنا پڑتا ہے۔ ایسی حالت میں ہم حکومت کے پاس بھکاری بن کر جانا نہیں چاہتے۔

ہم حکومت کو مانگنا نہیں چاہتے۔ بلکہ ہم چاہتے ہیں کہ وقف بورڈ کی جائیدادین و ہمارے اباوجداد کی جائیدادین ہیں جنہوں نے آج کے آنے والے حالات کو پیش نظر رکھکر اس طرح کی جائیدادین وقف کی تھیں اس سے پورا پورا فاعدہ اٹھائیں خود ہم اپنے مسائل کو حل کرنے کی قابل بنیں۔ مجھے یقین ہے کہ اسپر توجہ دیجائینگی اور ہمارا تعاون حاصل کیا جائیگا۔

شری رحمت علی (آصف نگر) جناب اسپیکر صاحب۔ جو بل آنریبل منسٹر صاحب نے پیش فرمایا ہے میں اسکی تائید کرتا ہوں اور اسکے ساتھ ہی جناب صلاح الدین صاحب جناب سید حسن صاحب اور ہمارے حبیب ا صاحب نے جن امور پر روشنی ڈالی ہے ان سے میں بھی صد فی صد اتفاق کرتا ہوں۔ میں یہ بات عرض کرنا چاہتا ہوں کہ ہمارے اسلاف نے ا کے نام پر کروڑ روپیہ کی کی جائیداد یں وقف کی تھیں۔ نہ صرف آندھرا پردیش بلکہ ہندوستان بلکہ ہندوستان بہر میں اگر مسلم اوقاف کا جائزہ لینے کی کوشش کی جائے تو یہ بڑی بد بختی کی بات ہے کہ مسلم اوقاف کا تحفظ اور جس غرض کیلئے واقف نے جائیداد کا وقف کیا تھا اسکا صحیح مصرف ہندوستان کے کسی حصہ میں نہیں ہو رہا ہے۔ البتہ صرف مدراس ایک ایسا مقام ہے جہاں پر وقف بورڈ کی بجائے ایک اڈمنسٹریٹر کام کرتا ہے اور وہاں کی کار کردگی واقعی اچھی اور مسلمہ کار کردگی ہے۔

آندھرا پردیش آندھرا پردیش میں جو وقف بورڈ ہے جس کا تذکرہ جناب صلاح الدین صاحب اور جناب سید حسن صاحب نے کیا ہے واقعی بڑی زبون حالی کا شکار ہے اور ہم یہ محسوس کرتے ہیں کہ جو موجودہ وقف بورڈ ہے اسکو تحلیل کرتے ہوئے ایک نیا وقف بورڈ بنایا جائے یا پھر یہاں پر ایک اڈمنسٹریٹر مقرر کیا جائے تو زیادہ مناسب ہے ۔

اس موقع پر میں یہ تجویز بھی هاوز کے سامنے رکھنا چاهتا هوں کہ جن اوقافی جائیدادوں پر نا جائیز قبضے هیں ان قبضوں کو برخواست کروانے کیلئے جو عدالتی کارروائیاں کرنی پڑتی هیں اگر اون امثلہ کا عالیجناب منسٹر صاحب معائنہ فرمائیں تو پتہ چلیگا کہ وقف بورڈ کے جو مشیران قانون هیں تو پتہ چلیگا کہ وقف بورڈ کے جو مشیران قانون هیں انکی لا پرواهی اور تساهل کی وجہ سے کتنے مقدمات میں همیں نا کامیوں کا سامنا کرنا پڑا ۔ اس سلسلہ میں میں یہ تجویز پیش کرنا چاهتا هوں کہ جسطرح آندھرا پردیش هاوزنگ بورڈ کے مقدمات کی سماعت کیلئے ایک کامپیٹنٹ اتھاریٹی کو قائم کیا گیا ہے جو خود اپنے مکانات پر ناجائز قبضوں یا کرایہ کی وصولی کیلئے اختیار سماعت رکھتی ہے اور اسکو عدالتی اختیارات حاصل هیں اسیطرح سے وقف بورڈ میں بھی ایک ایسی هی کامپیٹنٹ اتھاریٹی کا قیوم عمل لایا جانا چاهئے جسکو عدالتی اختیارات حاصل هوں ورنہ یہ هوگا کہ اگر اوقاف کسی نا جائیز قبضہ کو برخواست کروانا چاهے تو پولیس اسٹیشن میں ایک عام شہری کی حیثیت سے پہلے کمپلینٹ درج کروانا پڑیگا پھر اسکے بعد ایک لمبی چوڑی کارروائی هوگی ۔ وقف بورڈ جو ایک سرکاری ادارہ کی حیثیت رکھتا ہے وہ ایک عام شہری کی حیثیت سے پولیس میں کمپلینٹ درج کروانا بیٹھے تو اس سے مسائل حل نہیں هوسکتے ۔

جہاں تک دفتریت ۔ انصاف اور کارکردگی کا تعلق ہے یہ بات یقین کے ساتھ کہی جاسکتی ہے کہ اسپر خاص توجہ هونا ضروری ہے ۔ اسکے ساتھ هی میں یہ بات بھی عرض کرونگا چاهتا هوں ( جسطرح کہ ابھی جناب صلاح الدین صاحب نے کہا ) کہ کئی ایسے قبرستان هیں جنہیں دیدہ و دانستہ طور پر وقف بورڈ مسمار کرتے هوئے انہیں پٹوں یا لیز پر الاٹ کر رہا ہے ۔ اگر اسطرح قبروں کی بے حرمتی کیجائے تو اسکو کوئی بھی آدمی برداشت کرنے کیلئے تیار نہ هوگا ۔ میں چاهتا هونگا کہ عالیجناب منسٹر صاحب اسپر توجہ دیں اور اس قسم کی غیر اصولی اور ناموزوں جو کارروائیاں هوئی هیں ان پر توجہ کیجائے ۔ اسکے ساتھ میں میں یہ بات بھی عرض کرنا چاهتا هوں کہ فی الفور اس وقف بورڈ کو تحلیل کیا

جائے اور اسکی جگہ ایک اڈمنسٹریٹر کو مقرر کیا جائے تاکہ اڈمنسٹریٹر کی نگرانی میں جو خرابیاں ہیں ان پر قابو پایا جاسکے ۔

شری شفیع الرحمن (سیتا رام باغ) - جناب اسپیکر صاحب - مجھ سے قبل جن ممبرن نے تقاریر کی ہیں میں اون سے متفق ہوں - اس سلسلہ میں مجھے ایک ہی چیز عرض کرنی ہے - منسٹر صاحب اس معاملہ میں دلچسپی لئے رہے ہیں تو یہاں یہاں جو بددیانتی اور دھاندلیاں ہوئی ہیں انکو دور کیاجائے اور اوقاف میں ایسے لوگوں کو نامزد کیاجائے جن پر عوام کو اعتماد ہو - اگر ایسے اراکین آجائیں تو میں آپکو یقین دلاتا ہوں کہ ہمیں حکومت کے آگے دست دراز کرنے کی ضرورت نہ ہوگی - میں یقین کے ساتھ کہہ سکتا ہوں کہ انجینیرنگ کالج - مڈیکل کالج اور بہت سارے معاشی پروگرام اوقاف کے ذریعہ سے چلا سکینگے - اس سے نہ صرف ہم اپنے مسائل کو حل کرنے کے قابل ہونگے - بلکہ ہم حکومت کا بھی ہاتھ بٹاسکینگے -

دوسری چیز یہ ہے کہ اراکین وقف بورڈ کو ہائیکورٹ جج کے اختیارات حاصل ہونے چاہیں تاکہ بورڈ عدالتی چکروں میں پڑنے کے بجائے وہ اپنی جائیدادوں کا حفاظت اور قبضہ وغیرہ کے سلسلہ میں انتظام کرسکے - اس بارےمیں اگر کوئی معزز رکن اسمبلی یا معزز رکن پارلمینٹ بھی آجائے تو انکا کچھ خیال نہ کیاجانا چاہئے کیونکہ بہت ساری اوقاف کی جائیدادوں پر بہت سارے ذمہ دار لوگ بھی قابض ہیں اس سلسلہ میں ایک آدہ نام لوں تو بے نہ ہوگا - جناب ملکونے صاحب ہماری راکھوں کی جائیداد پر قابض ہیں اور ایک زمانے سے ہم کارروائی کررہے ہیں لیکن انکے کان پر جون تک نہیں رینگتی - اسلئے ہم ہائیکورٹ جج کے اختیارات چاہتے ہیں کہ اراکین بورڈ اچھی طرح سے کام کرسکیں - جہاں ہم قوم کیلئے کام کرینگے تو ساتھ ہی ساتھ ہم حکومت کا بھی ہاتھ بٹاسکینگے - کیونکہ یہ بیروزگاری قوم اورملک کیلئے نقصان دہ ہے - اسلئے میں معزز منسٹر صاحب سے ایک مرتبہ پھر خواہش کرونگا کہ وہ ہمارےان خیالات کو وقف بورڈ کے بارےمیں ملحوظ رکھیں -

Sri Mohd. Ibrahim Ali Ansari :—The object in introducing the Bill is to extend the period of limitation specified in Section 3 of the Public Wakfs (Extension of Limitation) Act, 1959 (Central Act 29 of 1959) for filing suits in certain cases to recover possession of immovable property forming part of public wakfs, which expired on 31st December 1970. As the survey of the properties could not be completed in our State due to some person going in writ, we could not file the suits. This is a simple Act and we are extending the period of limitation upto 31st December 1972.

Regarding the suggestion made by the hon. Members, I welcome them and shall try to do our best.

Shri Syed Hasan :—How about the representation against Shri Hasim Mohammed Ali Khan ?

Sri Mohd. Ibrahim Ali Ansari:—I shall try to enquire into it.

Mr. Speaker:—The question is:

"That the Public Wakfs (Extension of Limitation) (Andhra Pradesh Amendment) Bill, 1972" be taken into consideration.

The motion was adopted.

CLAUSES 2, 1, ENACTING FORMULA AND LONG TITLE

Mr. Speaker:—The question is:

"Clauses 2, 1, enacting formula and long title of the Bill do stand part of the Bill."

The motion was adopted.

Clause 2, 1 enacting formula and long title were added to the Bill.

Sri Mohammad Ibrahim Ali Ansari:—I beg to move:

"That the Public Wakfs (Extension of Limitation) (Andhra Pradesh Amendment) Bill, 1972 be passed"

Mr. Speaker:—Motion moved.

(Pause)

Mr. Speaker:—The question is:

"That the Public Wakfs (Extension of Limitation) (Andhra Pradesh Amendment) Bill, 1972 be passed."

The motion was adopted.

THE ANDHRA PRADESH PAYMENT OF SALARIES AND REMOVAL OF DISQUALIFICATIONS (AMENDMENT) BILL, 1972.

Sri P. V. Narasimha Rao:—I beg to move:

"The Andhra Pradesh Payment of Salaries and Removal of Disqualifications (Amendment) Bill, 1972" be taken into consideration.

Mr. Speaker:—Motion moved.

శ్రీ పి. వి. నరసింహారావు:—అధ్యక్షా, ఈ బిల్లు యిదివరకు ఎప్పుడో లోగడ తీసుకున్నటువంటి నిర్ణయాన్ని అనుసరించి తీసుకురాబడినది. ఇందులో ఆంధ్రప్రదేశ్ రీజియనల్ కమిటీ అధ్యక్షుల హోదా పెంచడం, వారికి మన రాష్ట్రప్రభుత్వంలో ఒక మంత్రిగారికి ఉన్నటువంటి స్థాయిలో సౌకర్యములన్నీ కల్పించడం, యివి దీని ముఖ్యమైన ఉద్దేశ్యములు. దానికొఱకు యివన్నీ డ్రాఫ్టుచేసి బిల్లు స్వరూపం యివ్వడం జరిగింది.

శ్రీ కె. రంగదాస్ (కొల్లాపూర్):—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు అమెండుమెంటు ఏదయితే తెచ్చారో అదేరీతిగా శాసనసభ్యుల వేతనాలు పెంచేవిషయంలోకూడా ముఖ్యమంత్రిగారు కాస్త కనికరిస్తే బాగుంటుందని అభిప్రాయపడుతున్నాను. తమకు శాసనసభ్యులు పడుతున్న బాధలు తెలుసు. శాసనసభ్యులు క్వార్టర్సుకూడా లేకుండా

ఎక్కడనో హోటల్సులో సత్రములలో కాలం గడపవలసిన పరిస్థితులు ఏర్పడినవి. వారి జీతం 350 రూపాయలనుంచి 500 రూపాయలవరకు పెంచేటటువంటి అమెండుమెంటు ముఖ్యమంత్రిగారు ప్రవేశపెడతారని నేను విశ్వసిస్తున్నాను. సిట్టింగ్ అలవెన్సుకూడా 30 రూపాయలను 40 రూపాయలకు పెంచవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ వై. వెంకటరావు (వేమూరు):—అధ్యక్షా, ఈ బిల్లులో పెద్ద వ్యతిరేకించ వలసిన విషయాలు ఏమీ లేవు కాని క్లాజు 4 గురించి తీవ్రమైన అభ్యంతరం ఉంది. "The income tax payable by the Chairman of the Regional Committee in so far as it relates to the salary allowance and perquisites mentioned in this section shall be borne by the State Government." అధ్యక్షా, వేయి రూపాయలు యిచ్చారు. బాగానే ఉంది. ఎం. ఎల్. ఏలు మినిస్టర్సు శాలరీలోంచి యిన్‌కంటాక్సు పే చేస్తున్నారు.

Mr. Speaker :—Not the Ministers.

శ్రీ వై. వెంకటరావు :—ఎం. ఎల్. ఏలు పే చేస్తున్నారు, తెలంగాణా రీజియనల్ కమిటీ అధ్యక్షులు కట్టవలసిన యిన్కంటాక్సు స్టేటుగవర్నమెంటు పేర్ చేయకూడదు.

శ్రీ పి. వి. నరసింహారావు :—మంత్రులకు ఏవి వర్తిస్తవో అచ్చంగా అవే వర్తించేటట్లు చేసినాము.

శ్రీ వై. వెంకటరావు :—కనీసం యిన్కం టాక్సు విషయంలోనైనా మార్చండి. స్టేటు గవర్నమెంటు భరించకుండా చూడండి.

శ్రీ పి. వి. నరసింహారావు :—మంత్రులకు ఏమి అప్లయి అవుతుందో అదే ఎలిజిబుల్ చేసినాము. మంత్రులకు అప్లయి కావడం పొరపాటు అనండి అది వేరు విషయం. ఇప్పుడు చేసినది మంత్రితో సమానమైన హోదా ఆయనకు యిచ్చే ఉద్దేశ్యంతో 4 ఐటమ్సు యిచ్చి ఒక ఐటం యివ్వకపోవడం అంత బాగుండదని మనవి చేస్తున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్షా, ఎం. ఎల్. ఏల గురించి నేను ఏమీ వేతనాలు పెంచాలని చెప్పను. ఐ యాం అపోజ్డు టు దట్. ఎక్కడికి పోయినా ఫస్టుక్లాసు పాసు, బస్సులో పోయినా ట్రెయినులో పోయినా సౌకర్యం యిచ్చినట్లయితే తన కాన్‌స్టిట్యూయెన్సీలో పోవడానికి సౌకర్యంగా ఉంటుంది. అది అవసరం.

శ్రీ సి. హెచ్. పరశురామనాయుడు :—అధ్యక్షా, శాసనసభ పనిమీద వచ్చిన శాసన సభ్యులకు లాడ్జింగు నిమిత్తం రెంటు చార్జి చేయడం సరియైన విషయం కాదు. అవి ప్రభుత్వ బిల్డింగులు. శాసనసభ్యులకొరకు ఉద్దేశించబడినవి. అవి చాలకుండా ఉన్నాయి. వాటికి రెంటు చార్జి చేయడం న్యాయమైన విషయం కాదు. మరొక విషయం. పార్లమెంటు సభ్యులు ఏ విధముగా అయితే దేశం మొత్తం మీద బాధ్యత కలిగి ఉన్నారో అదే విధముగా రాష్ట్రం మొత్తం మీద శాసనసభ్యులు బాధ్యత కలిగి ఉన్నారు. అవి నెరవేరుస్తున్నారా లేదా అనేది వేరే విషయం. కాని నెరవేర్చాలనేది

ముఖ్యమైన విషయం. కావలసిన ఫెసిలిటీస్ యివ్వాలి. రైల్వే దగ్గర నుంచి మేము అలా పాసులు పుచ్చుకొనడానికి అధికారం లేదంటే దానికి సరిపోయే ఛార్జెస్ కాంపెన్సేటరీగా రైల్వేకు ఎరేంజి చేసి పాసు పుచ్చుకోడానికి యివ్వడానికి అవకాశం లేకపోలేదు. తగిన ఏర్పాట్లు చేయవచ్చు. లెజిస్లేటర్సు తమ విధులను నెరవేర్చడానికి అది చాలా ముఖ్యం. మిగతా విషయాలలో యితర గౌరవ సభ్యులు చెప్పిన వాటితో ఏకీభవిస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. వెంకటరెడ్డి (పరమాదు) :— అధ్యక్షా, తమకు తెలుసును. రాయలసీమ జిల్లాలు తెలంగాణా జిల్లాలు అన్నింటికంటె వెనుకబడినవి. తెలంగాణా రీజియనల్ కమిటీ మాదిరి రాయలసీమ ప్రాంతానికి శాసనాధికారం గల ప్రాంతీయ సంఘాన్ని ఏర్పాటు చేస్తే బాగుంటుందని ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను.

శ్రీ వి. శ్రీకృష్ణ :—మేము సాధారణంగా మినిస్టర్సు యొక్క శాలరీస్ తగ్గించాలని ఒక వైపు చెబుతున్నాం. అలాగే అప్పర్ హౌస్ విషయంలో ఒక స్టాండ్ ఉన్నప్పుడు దేశంలో ఆర్థిక పరిస్థితులు దిగజారి ఉన్నప్పుడు శాలరీస్ అండ్ అలవెన్సెస్ ఎం. ఎల్. ఏ కి పెంచాలనేది మా పార్టీ అంగీకరించదు. అయితే అస్సాంలో బెంగాలులో సభ్యులు తమ నియోజకవర్గాలతో రెస్పాన్సిబిలిటీస్‌ను డిస్చార్జి చేయడానికి ఒక పాసు యిచ్చి బస్సులలో తిరిగే అవకాశం కలిగించారు. అట్లాంటి అవకాశం, పాసు సౌకర్యం, డ్యూటీస్ నిర్వహించడానికి టెలిఫోన్ సౌకర్యం, పోస్టు సౌకర్యం కలిగిస్తే చాలు.

శ్రీ పి. వి. నరసింహారావు :—అధ్యక్షా, శాసనసభ్యులకు సౌకర్యం కల్పించే విషయంలో నాకు ఎలాంటి విరోధము లేదు. దాని సాధకబాధకాలు చూడడానికి తమ అధ్వర్యంలో అందరిని పిలిచి మాట్లాడండి. ఆచరణ సాధ్యమైనవి మన పరిస్థితుల దృష్ట్యా ఏవి వీలయితే వాటిని చేయడానికి సిద్ధముగా ఉన్నాను. ఇదివరకు అనుభవం ఏమిటంటే ఈ శాలరీస్ గురించి ఒక పక్షం పెంచమని చెప్పడం యింకో పక్షం పెంచ వద్దని చెప్పడం, యిక్కడ దానిని పాసు చేయడం, యిక్కడ వ్యతిరేకించినవారే బిల్లు మొట్టమొదట యిచ్చుకోవడం జరుగుతూ వచ్చింది. దిస్ ఈజ్ ఎ కామన్ మేటర్. పార్టీ వ్యవహారం కాదు. తమరందరూ కూర్చుని చెప్పండి. ఏదయినా ఆచరణ యోగ్యమైనది, ఆచరణ సాధ్యమైనది ఉంటే చూద్దాం.

శ్రీ వి. సత్యనారాయణ :—అయితే ముఖ్యమంత్రిగారు శాసనసభ పాసు చేసిన తరువాత శాసనసభ యొక్క రూల్సుకు భిన్నంగా ప్రతిపక్షాన్ని బిహేవ్ చేయమంటారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :—వాలంటరీగా మాకు వద్దని అంటారేమో అనుకున్నాను.

మిస్టరు స్పీకరు :—బిల్లు తొందరగా కాష్ చేస్తే యాక్టివ్‌గా ఉంటారు.

శ్రీ వి. శ్రీకృష్ణ :—మా ఎనిమిది మంది తీసుకోకుంటే ఏం మిగులుతుంది ? ఈ హౌసులో మా పార్టీ సభ్యుల జీతాలు ఏమి చేస్తామో చాలాసార్లు చెప్పబడింది. Our party surrenders the extra amount.

Sri P. V. Narasimha Rao :—Let us not repeat it. Let us do it jointly.

Sri V. Srikrishna :—I assure that all the members who are having properties will surrender their entire salary to the party.

Sri P. V. Narasimha Rao :—To the party ? That is little consolation to us so long as the money goes from the Exchequer.

శ్రీ వి. శ్రీకృష్ణ :—270 మంది తీసుకున్న తరువాత మేము 8 మంది తీసుకోక పోయినందువల్ల ప్రయోజనం ఏముంది. అధ్యక్షా.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—ఇక్కడ అపోజ్ చేసినవారే ముందు విత్డ్రా తీసుకొంటున్నారని చెప్పారు. ఇక్కడ మెజారిటీతో పాస్ అయినది అందరూ ఒప్పుకొనే పద్ధతి వుంది. దానిని అంగీకరించి చెప్పారు. దానికి కట్టుబడి వున్నాము కాబట్టి తీసుకొంటున్నాము. ఇక్కడ వద్దు అంటారు. అక్కడ తీసుకొంటారు అంటే ఎన్నో చేయవచ్చును.

Mr. Speaker —The question is :

"The Andhra Pradesh Payment of Salaries and Removal of Disqualifications (Amendment) Bill, 1972 be taken into consideration."

The motion was adopted.

Mr. Speaker :—I shall now put the clauses to vote.

CLAUSES 2 TO 9, 1, ENACTING FORMULA AND LONG TITLE

Mr. Speaker ;—The question is :

"That Clauses 2 to 9, 1, enacting formula and long title do stand part of the Bill."

The Motion was adopted.

Clause 2 to 9, 1 enacting formula and long title were added to the Bill :

Sri P. V. Narasimha Rao :—I beg to move :

"That the Andhra Pradesh Payment of Salaries and Removal of Disqualifications (Amendment) Bill, 1972 be passed."

Mr. Speaker ;—Motion moved.

(Pause)

Mr. Speaker :—The question is :

"That the Andhra Pradesh Payment of Salaries and Removal of Disqualifications (Amendment) Bill, 1972 be passed."

The motion was adopted.

## DISCUSSION ON FIRE ACCIDENTS IN THE STATE

Mr. Speaker :—Now the discussion on Fire Accidents in the State.

శ్రీ సి హెచ్. పరశురామనాయుడు :—అధ్యక్షా, అగ్నిప్రమాదాలు అనేది చాల ప్రాముఖ్యమైన విషయమైనప్పటికి ప్రభుత్వమువారు ఇందుకు అవసరమైన శ్రద్ధ వహించలేదని మనవిచేస్తున్నాను. మన దేశములో పల్లెలలో వున్న ఇండ్లలో నూటికి 80, 90 ఇళ్ళు పూరిండ్లుగానే వున్నాయి. గడ్డితో కట్టినవి, తాటాకుతో నేత జరిగిన ఇండ్లు వున్నవి. ఇవన్నీ పేదవారి ఇండ్లే. సరిగా సంక్రమణ కాలమునుంచి వర్షాకాలము వచ్చేవరకు ఈ 6 మాసాలు ఎప్పుడూ ప్రమాద పరిస్థితిగానే వుంటుంది. ఇది ప్రతి సంవత్సరము జరుగుతూ వుండేదే. ఎంత కాలమునుంచి ఈ ప్రమాద పరిస్థితి వుందనేది అందరికి తెలిసినదే. ఏ క్షణములో ఎప్పుడు ఏ ఇల్లు అగ్నికి ఆహుతి అవుతుందో చెప్పలేము. చాల దగ్గర శ్రేణిలో వుంటాయి. అగ్ని తగలగానే గాలిదేవుడు తోడు అయితే ఒక్క క్షణములో వ్యాపిస్తుంది. ఒక జాడ్యాన్ని ఏ విధంగా ఎదుర్కొనాలో దీనిని కూడ ఆ విధంగా ఎదుర్కొనవలసి వుంటుంది. ప్రాణాలకు ప్రమాదము. పశువులకు ప్రమాదము, ఆస్తులకు నష్టము, రైతులకు తమ ఇళ్ళ ముందర సాలలు వుంటాయి. పశువులు కట్టుకొంటారు. రాత్రిపూట పడుకొన్నపుడో, వారు పొలాలకు వెళ్ళినపుడో, వారు ఇళ్ళదగ్గర లేని సమయంలోనో ఈ ప్రమాదాలు సంభవిస్తూ వుంటాయి. అప్పటివపుడు పశువులను రాటనుంచి విప్పే పరిస్థితి కూడ వుండదు. పశువులు కాలిపోవడము సంభవిస్తూ వుంటుంది. తెలియని విషయము కాదు. జరుగుతున్న విషయము అయినప్పటికి, ఇంత పెద్ద ప్రమాదకరమైన విషయము అయినప్పటికి ప్రివెంటివ్ సైడ్‌న ఏమి చేస్తున్నారు అంటే ఏమీ లేదనే చెప్పాలి. ఫైర్ స్టేషన్సను ఏర్పాటు చేశారు. తాలూకా సెంటరులో ఒకటి

( Mr. Deputy Speaker in the Chair )

11.15 A. M. ఏర్పాటు చేశారు. 20, 30 మైళ్ళ దూరములో అక్కడక్కడ ఒక స్టేషను పెట్టి వున్నారు. అవసరము వచ్చినపుడు ఫోన్ చేద్దాము అంటే కనెక్షను ఫెయిల్ అవుతుంది. ఫెయిల్ కావడమనేది మామూలు విషయము. తొందరగా కావాలనుకొన్నపుడు ఫెయిల్ అవుతూనే ఉంటుంది. ఫైర్ ఇంజన్సు వచ్చేటప్పటికి అంతా కాలిపోవడము జరుగుతూ వుంటుంది. ఫైర్ స్టేషన్సు కాకుండా ఇతరత్రా ప్రివెంటివ్ సిస్టమ్‌ని ప్రభుత్వము ఏమీ రూపొందించలేదు. సమ్ సార్టు ఆఫ్ అన్‌అఫిషియల్ ఆర్ సెమి అఫీషియల్ ఆర్గనైజేషను సివిక్ గార్డ్సు మాదిరి ఏర్పాటు వుండాలి. దీనిని ఏ విధంగా ఎదుర్కొనాలనేది నలుగురితో చర్చించి ప్లాను ఏర్పాటుచేయవలసి వుంటుంది. పేదవారి పూరిండ్లె కాలిపోతూ వుంటాయి. అందరికి అనుభవమే. చాలా హృదయ విదారకమైన విషయము. గోల పెడుతూ వుంటారు. తినడానికి తిండి వుండదు. వీధులలో పెడుతూ వుంటే కేకలు. ఆ బాధలు చూడలేని స్థితి ఏర్పడుతుంది. ఇంట్లో కాడి వుంటే కాలిపోతుంది. బట్టలు, ధాన్యము ఏమి వుంటే అన్ని కాలిపోయి దిగంబరులుగా మిగులుతారు. అటువంటి సందర్భములో వారికి ప్రభుత్వము ఏర్పాటు చేసిన రిలీఫ్ చాల హాస్యాస్పదము. రు. 50 లు ఇస్తారు: అది గడ్డి కొనుక్కోడానికి కూడ చాలదు. వారు సన్యాసిలాగ మిగులుతారు. వారికి వున్నదంతా పోతుంది.

రు. 30 ల విలువగల కంప ప్రభుత్వమువద్దనుంచి యిస్తామని చెప్పారు. కాని అది ఎక్కడా యివ్వలేదు. దానిని తెచ్చుకొనడానికి అవకాశములేదు. ఆ రు. 50లు వెదుట కర్ర తెచ్చుకోడానికి కూడ చాలదు. వరదలు వచ్చినప్పుడు రిలీఫ్ ఆపరేషన్సు అని చాల విస్తారముగా జరుగుతూ వుంటాయి. ఈ 6 మాసాల కాలములో కొన్ని వేల యాక్సిడెంట్సు జరుగుతూ వుంటాయి. ఇప్పుడే నా నియోజకవర్గములో అరడజను యాక్సిడెంట్సు జరిగినట్లు రిపోర్టులు వచ్చినవి. నేను స్వయముగా 3 చూశాను. బాదరింగం గ్రామము గ్రామమంతా కాలిపోయింది. 10 పశువులు కాలిపోయినవి. ధాన్యము అంతా పోయింది, రిలీఫ్ క్రింద ఒక్కొక్కరికి రు. 50 లు యిచ్చారు. మనిషి చనిపోతే రు. 1,000 లు ఇవ్వడానికి కలెక్టరుకు అధారిటీ ఇచ్చినట్లు చెప్పారు. పశువులు చనిపోతే ఏమి యిస్తారు? వ్యవసాయదారుని విషయములో రు. 20 ల శిస్తు కన్న పైన వుంటే వారికి రిలీఫ్ అంటున్నారు. స్వాతంత్ర్యము రాకపూర్వమునుంచి వున్న రు. 20 ల లిమిట్ అట్లాగే ఇప్పటికి కంటిన్యూ అవుతున్నది. ఈనాడు ఒక్క ఎకరము వున్నవాడు రు. 20 ల పైన శిస్తు కట్టవలసి వుంటుంది. 5 ఎకరాల భూమి వరకు పేదవారి క్రిందనే లెక్కవేయాలి. 5 ఎకరాల పల్లము, 10 ఎకరాల మెట్ట వున్నవారు లాండ్ లెస్ పూర్ క్రిందనే క్లాసిఫై చేశారు. అంతకంటె ఎక్కువ భూమి వున్నవారికి కొంత భూమి ఇవ్వవచ్చును. అందువల్ల రు. 20 ల లిమిట్ మారాలి. పూర్వకాలములో బ్రిటిష్‌వారి హయాములో వున్న దృక్పథములోనే ఈ వ్యవహారము జరగకూడదు. రు. 50 లు కాకుండా రు. 250 లు అయినా యివ్వాలి. ఫిలాన్‌త్రోఫిక్ ఆర్గనైజేషన్సు ద్వారా జరిపిస్తామని చెపుతారు. అవి జరిగే విషయము కాదు. ఇక్కడ కాగితాల మీద పెట్టే రీయని మాట కాని జరిగే విషయం కాదు. ఇల్లు కాలిపోయిన వారికి వారి చుట్టాలు తీసుకువెళ్ళి 2, 3 రోజులు తిండి పెడతారు అనుకోండి. ఒక చోట గ్రామము కాలిపోయిన మరొక అరగంటకు వర్షము వచ్చినది. అప్పుడు వారి బాధ ఏమని చెప్పాలి. వారు ఎక్కడ వుండాలో తెలియని పరిస్థితి ఏర్పడింది. అందువల్ల ఒక పర్మనెంటు ఆర్గనైజేషను వుండాలి. సిస్టమెటిక్ ఆర్గనైజేషను, సెమీ అఫిషియల్ ఆర్గనైజేషను రిలీఫ్ ఆపరేషన్స్ నిమిత్తము వుండాలి. వరద బాధితులకు ఫ్లడ్ రిలీఫ్ ఆపరేషన్సు క్రింద కొన్ని అర్జంట్ వర్క్సు ఏర్పాటు చేస్తున్నాము. లేబరు అంతా దిక్కుమాలి పోయి వుంటే వారికి అవసరమైతే రిలీఫ్ యిచ్చే విధంగా ఆర్గనైజేషను వుంది. రిలీఫ్ సైడ్ ఇలా వుండగా ఇక ఫయిర్ స్టేషన్స్ సంగతి చెబుతాను, ఎకానమి అనేది ఎసెన్షియల్ సర్వీసెస్‌కు కూడా వర్తింపచేస్తున్నారు. 10 పర్సెంట్ కట్‌లో 2 ఫయిర్ స్టేషన్స్ మూసి వేయాలని ఆర్డరు వేశారంటే ప్రభుత్వం బాధ్యతారహితంగా పని చేస్తున్నాదో దీనివల్లనే తెలుస్తున్నది. శ్రీకాకుళం జిల్లాలో పూరిండ్లు ఎక్కువ. పార్వతీపురంలో మరీ ఎక్కువ. అక్కడ జ్యూట్ గ్రోయింగ్ చాలా ఎక్కువగా వుంది. జ్యూట్ కేన్ మంట పెట్టుకోటానికి, వంటకు ఉపయోగిస్తారు. ఆ జ్యూట్ వల్ల కూడా ఫయిర్ యాక్సిడెంట్స్ ఎక్కువ అవుతున్నాయి. జ్యూట్‌కు సరైన ధర వచ్చేవరకూ వ్యాపారులు ఇంట్లో నిలవచేసుకొంటూవుంటారు. కూలీలుకూడా నిలవ చేసుకొంటూవుంటారు. పార్వతీపురంలో ఈ జ్యూట్ వ్యాపారం మరీ ఎక్కువ. అక్కడ ఫయిర్ స్టేషన్ పెట్టాలని 4, 5 సంవత్సరాలనుండి కోరుతున్నాము. పార్వతీపురంకు వెంగళరావుగారు వచ్చినప్పుడు ప్రజలు 50 వేలు విరాళం ఇస్తారని,

అక్కడ ఫయిర్ స్టేషన్ పెట్టాలని కోరారు. వెంగళరావుగారు ఆర్డర్స్ వేశారు కాని చాలా జనరల్ ఆఫర్ ఇచ్చారు. మేము అంగీకరించాము. ఫయిర్ స్టేషన్ ఇవ్వదలచుకున్నాము. మీరు 50 వేలతోపాటు స్థలం ఇవ్వాలి. స్థలంతో పాటు పెర్మెనెంట్ బిల్డింగ్ కట్టి ఇవ్వాలి అని డెప్యూటీ సెక్రటరీగారు మాకు వ్రాశారు. మేము తక్షణం మునిసిపల్ కౌన్సిల్ మీటింగు పెట్టుకొని స్థలం ఇవ్వటానికి తీర్మానించి ఆ తీర్మానాన్ని గవర్నమెంటుకు పంపుకున్నాము. అది పంపి 6 మాసాలైంది. ఇంతవరకు జవాబు లేదు. నేను ప్రశ్నకూడా పంపాను. ఇంత ఎసెన్షియల్ సర్వీసు గురించి ప్రభుత్వం ఇంత జాప్యం చేస్తున్నదంటే ఎంత లోపభూయిష్టంగా నడుస్తున్నదో అర్థమవుతుంది. నేను సెక్రటేరియట్‌కు ఆరుసార్లు వెళ్లాను. హోమ్ డిపార్టుమెంటుకు, ఫైనాన్స్ డిపార్టుమెంటుకు కాళ్ళు అరిగిపోయేట్లు తిరిగాను ఫలితం కన్పించలేదు. మినిష్టరుగారికి మనవిచేసుకున్నాను. మెమొరాండం ఇచ్చాను రిలీఫ్ సైడ్‌తోపాటు ప్రివెంటివ్ సైడ్‌కూడా ఆలోచించాలని, ఇటువంటి ఎసెన్షియల్ సర్వీసెస్‌పై ఎకానమీ చూడకూడదని మనవిచేస్తూ ఫయిర్ స్టేషన్స్ ఎక్కువగా ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. సన్యాసిరావు :— అధ్యక్షా, మేము చెప్పేది ఏమంత్రిగారు నోట్ చేసుకుంటున్నారు, ఏ మంత్రిగారు సమాధానం చెబుతారు ?

ఎక్సైజ్‌శాఖ మంత్రి (శ్రీ పి. మహేంద్రనాథ్) :—ముఖ్యమంత్రిగారు ఏదో మీటింగ్ ఉందని వెళ్ళారు. వారు సమాధానం చెబుతారు. నేను నోట్ చేసుకొంటున్నాను.

శ్రీ పి. సన్యాసిరావు (విశాఖపట్టణం-2) :—అధ్యక్షా, క్రిందటి నెల ఒకప్రక్క ఎన్నికలు జరుగుతుంటే మరో ప్రక్క అగ్నిప్రమాదాలు జరిగాయి. మార్కాపురంలో 900 ఇండ్లు, గోపాలపట్నంలో 300 ఇండ్లు, గొడ్డువాని పాలెంలో 45 ఇండ్లు, పొడుంబట్లపాలెంలో 150 ఇండ్లు తగులబడి పోయాయి. విశాఖపట్టణములో నక్కవాగుపాలెంలో 15 ఇండ్లు తగులబడిపోయాయి. ఈ యాక్సిడెంట్స్ ఎందుకు జరుగుతున్నాయో నాకు ముందు మాట్లాడిన సభ్యులు చెప్పారు. ఇండ్లు కాలిపోయిన తరువాత వారికిచేస్తున్న సహాయం ఎంత అయినా అది వెంటనే రావడం లేదు. పదవ తేదీన కాలిపోతే 2వ తేదీన పేమెంట్ చేశారు. క్రిందటి నెల 17వ తేదీ కాలిపోతే ఇంతవరకూ ఇంకా పేమెంట్ జరుగలేదు. ఒకప్రక్క ఆదుకొంటున్నాము, సహాయం చేస్తున్నామని చెబుతున్నారు కాని వాస్తవంగా ఆచరణలో వారికి అందడం లేదు. ఆదంతా అక్కడవున్న అధికారులపై ఆధారపడి వుంది. ఇండ్లు కాలి ఒక ప్రక్క ఏడుస్తూకూర్చుంటే ఇచ్చేసహాయం ఎలా ఎగకొడదామా అని అధికారులు చూస్తున్నారు. 20 రూపాయలకుపైన శిస్తు కట్టేవారికి ఇవ్వకూడదని అన్నారు. నెలకు 50 రూపాయలకుపైన ఆదాయం వచ్చేవారికికూడా ఇవ్వకూడదని ప్రభుత్వం ఆర్డర్ జారీ చేశారు. మార్కాపురంలో 900 ఇండ్లు కాలిపోతే 350 కుటుంబాలకు మాత్రం ఇచ్చారు. ఆ గ్రామంలో భూములు లేవు. రోజూ కూలీ పని చేసి చాలామంది జీవిస్తూవుంటారు. రోజుకు మూడు రూపాయల కూలి వారికి ఇస్తారు. పని వున్నా లేకపోయినా రోజుకు మూడు రూపాయల చొప్పున నెలకు 90 రూపాయలు నీకు వస్తుంది కనుక ఈ సహాయం నీకు రాదని అధికారులు చెబుతున్నారు. అందువల్ల 130 మందికి ఆ సహాయం అందలేదు. నెలకు 50 రూపాయల ఆదాయం అంటే అటువంటివారు ఎంతమంది వుంటారో, అది ఎంతవరకు న్యాయమో తమరే

ఆలోచించండి ఏనాడో బ్రిటిషువారు పెట్టిన లెక్కనే, ఆ లెక్కనే ఇటు వల్లెవేస్తున్నారు. వెనుకబడినవారిని అభివృద్ధి చేస్తాం, వారికి సహాయం చేస్తాం అని ఉపన్యాసాలు ఎక్కడ పడితే అక్కడ, రేడియోలోకూడా వస్తుంటే అవి వినలేక చెవినొప్పి వస్తున్నది. ఈ అగ్నిప్రమాద బాధితులకు 50 రూపాయలు యిస్తున్నారు. 50 రూపాయలు అంటే పెద్ద ఆదాయము గాదు, 50 రూపాయలపైన ఆదాయము వున్నవారికి యివ్వవద్దని చెప్పడం అన్యాయము. అలాగే 20 రూపాయలు శిస్తు కట్టినవారికి యివ్వవద్దు అన్నారు. ఒక ఎకరము వుంటే, నీటి తీరువా శిస్తు అవి అన్నీ కలిపితే వస్తుంది, అంటే ఒక ఎకరము వుంటే పెద్ద ధనవంతుడని. మంత్రులు, ప్రభుత్వము ఈ రకంగా ఆలోచిస్తే ఎట్లా? అగ్నికి ఆహుతి అయ్యే లక్షాధికారులను, సామాన్యులను ఒకేవిధంగా అగ్నిహోత్రుడు చూసేటప్పుడు, కాంగ్రెసు ప్రభుత్వానికి ఆ మాత్రం కనికరము లేదు. అది సానుభూతితో ఆలోచించాలి, గ్రామాలలో వేలమంది బీద ప్రజలు వుంటారు, 50 వేల రూపాయల ఆస్తి వుండేవారు కమ్మ గుడిసెలలో వుంటారని యిస్తారుగదా? కమ్మ గుడిసెల్లో వుండేవారు పేదవారు గాదా వెనుకబడినవారు గాదా? వారి విషయములో ప్రభుత్వము తీసుకున్న చర్య ఏమిటి? ఇండ్లు కట్టిస్తామంటున్నారు, కాని ఇక్కడ ఒక విషయం మీ దృష్టికి తీసుకరావలసి వుంటుంది. కరువుకాటకాలు అయితే అప్పుడప్పుడు వస్తూ వుంటాయి, కాని అగ్ని ప్రమాదాలు రాష్ట్రము మొత్తములోను ప్రతి జిల్లాలో, అనేక వందల గ్రామాలలో ఎప్పుడు జరుగుతూనే వున్నాయి. మరి 25 సంవత్సరాలు అయినా, యీ గ్రామాల విషయములో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోకపోవడము చాలా అన్యాయమని మనవిచేస్తున్నాను. ఈ అగ్ని ప్రమాదాలు ఎక్కడ జరుగుతున్నాయి? పూరిపాకలు వుండేచోట జరుగుతున్నాయి, మరి వారిని బాగు చేయడానికి ప్రభుత్వము ఏమి చేస్తుంది? ప్రభుత్వము యిచ్చే 50 రూపాయలతో తిరిగి కట్టుకోవాలంటే సాధ్యము అవుతుందా? అందులో ఒక్కొక్క గ్రామములో సంవత్సరానికి రెండు మూడు పర్యాయాలు పేద ప్రజలు అగ్నిప్రమాదాలకు గురి అవుతున్నారు. ఈ రకంగా లక్షలాది కుటుంబాలు అనేక నష్టాలకు గురిఅయినప్పుడు ప్రభుత్వం దగ్గర ఒక స్కీము ఏదైనా వుందా? ఆలోచన వుందా? రాజకీయ విధానము వుందా అంటే లేదు లేదు లేదు అని చెప్పవలసి వుంటుంది. ఈ విధంగా ప్రజలు నష్టపడడానికి కారణము ప్రభుత్వమే అని మనవిచేస్తున్నాను. ఇప్పటికైనా ప్రభుత్వము ప్రత్యేక శ్రద్ధ వహించి ఏ గ్రామాలు అయితే అగ్ని ప్రమాదాలకు గురి అవుతున్నాయో అక్కడి ప్రజలకు నష్ట పరిహారం యివ్వడమేగాక యింకొక విధంగా ఆదుకోవలసివుంటుంది. ఈనాడు అనేక బిల్డింగ్స్ కోఆపరేటివ్ సొసైటీస్ పెడుతున్నారు; కొత్త వాటిని నిర్మించడానికి. అటువంటి స్కీమునే యీ గ్రామాలలో అమలు జరిపినట్లయితే నష్ట పరిహారము క్రింద ప్రజలకు యిచ్చే డబ్బుకూడా తక్కువ అవుతుంది. అందుకని ఇటువంటి బిల్డింగ్ కోఆపరేటివ్ సొసైటీస్ ద్వారా యీ అగ్ని ప్రమాదాలకు గురి అయ్యేవారికి కొంత డబ్బుయిచ్చి వారికి ఇండ్లు కట్టించి ఇకముందు యిలాంటివి జరుగకుండా చూడాలని కోరుతున్నాను. రెండవది, యిప్పుడు యిచ్చే 50 రూపాయల నష్ట పరిహారము చాలదని, దానిని 100 రూపాయలు చేయాలని కోరుతున్నాను. అదే విధంగా 20 రూపాయల శిస్తు అని లిమిట్ పెట్టడం బాగాలేదు. ఎవరైనా పరే వారికి నష్టపరిహారము యిచ్చేట్లు చూడాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

అగ్ని ప్రమాదాలకు సంబంధించి ఒక మెమోరాండమును ముఖ్యమంత్రి గారికి సమర్పించుకుంటున్నాను.

Sri Ch Parasurama Naidu :— Sir, for the first time you are presiding over this House. I request you kindly to see that the Home Minister, who is concerned is present

Sri A. Madan Mohan :— Sir, it is the collective responsibility of the Cabinet. Though the Minister concerned is not present, the other colleagues are taking notes of what is being told.

Mr. Deputy Speaker :— You are unnecessarily raising ..

Smt. B Jayaprada :— The Minister is in the Council, Sir.

Sri Ch. Parasurama Naidu : The Hon'ble Minister, Mrs. Jaya prada made an incorrect statement An incorrect statement should not be made so recklessly

Smt. B Jayaprada :— I never meant to make a reckless statement. I just thought as usual to-day also the Council is there. I thought that he is there and subject to verification I never meant that I should make a reckless statement on the floor of the House.

Mr. Deputy Speaker :— The Chief Minister will look into this particular subject You need not worry The Ministers are noting down the points. Now, Sri Venkata Rao to speak.

శ్రీ వై. వెంకటరావు —అధ్యక్షా, ఈ ఫయిర్ యాక్సిడెంట్స్‌కు గురిఅవుతున్న అగ్నిప్రమాద బాధితులకు అందించే సహాయచర్యలగురించి, కార్యక్రమాలగురించి ప్రభుత్వమువారు ఒక నోటు యిచ్చారు, అది చదువుతూవుంటే ప్రస్తుత పరిస్థితులకు అన్వయించేదిగా లేదు. ఔట్ మోడెడ్ జెన్ మాన్యువల్ ఎట్లా వుందో—50 రూపాయలు సహాయము చేస్తున్నారంటే, అది ఎప్పుడో ఫిక్స్ చేసినటువంటి మొత్తము—ఈరోజులలో అన్ని వస్తువుల ధరలు పెరిగాయి, క్యాదెస్, బ్యాంబూస్, యింటికి సంబంధించి వాడే వస్తువుల ధరలు అన్ని పెరిగాయి. దొంగతనము జరిగితే కొంత ఆస్తిమాత్రమే నష్టము అవుతుంది, కాని యిల్లు తగలబడితే మొత్తము నష్టము అయిపోతుంది. తిరిగి సమకూర్చుకోవాలంటే ఎంత కష్టమో అగ్నిబాధితులకే తెలుస్తుంది; చూచినవారికే తెలుస్తుంది. ఇక్కడ చాలామందికి అది తెలియదు. అయితే పల్లెలకు గ్రామాలకు వచ్చినప్పుడు చూచినవారు వున్నారు. మరి 50 రూపాయలు యిస్తున్నారు, ఒక్కొక్క బ్యాంబు ఖరీదు రూపాయకు పెరిగిపోయిన యీరోజులలో మరి తిరిగి యిల్లు కట్టాలంటే ఎంత కిమ్మతు అవుతుందనేది ప్రభుత్వ ఆలోచనలో వుందో లేదో తెలియకుండా వుంది. పోతే పల్లెలలో ఒక్కొక్క యింటిలో మూడునాలుగు కాపురాలు వుంటాయి, మరి మూడు నాలుగు పోర్షన్స్ వుంటాయి, దానిని అంతటినీ ఒకే యిల్లుగా ట్రీట్ చేసి 50 రూపాయలు యివ్వడం జరుగుతున్నది. అది మాత్రము చాలా ఆక్షేపణకరము. అనేకసార్లు వారి దృష్టికి తీసుకుపోయాము. అంతేకాకుండా మరి 30 రూపాయలు టింబర్‌కు యిస్తున్నామన్నారు, మా ప్రాంతములో యిచ్చినట్లులేదు. అడవిదగ్గర వున్నచోట్ల ఇస్తున్నారేమో, అదిమాకు ఇవ్వడంలేదు. అన్నిటికంటె ముఖ్యమైనదేమంటే, అగ్నిప్రమాద బాధితులకు వెంటనే ఏడ్ రావాలి తక్షణ సహాయ చర్యలు తీసుకుంటే వుపయోగముగాని సన్యాసిరావుగారు చెప్పినట్లు యీరోజు ప్రమాదం జరిగితే 20 రోజుల

తరువాత యిస్తే దానివల్ల సహాయము చేసినట్లుగాదని మనవి చేస్తున్నాను. అక్కడక్కడ ఫిలాంత్రఫిస్ట్స్ ఫీడింగ్ యిస్తున్నారని చెప్పారు. సర్వీస్ ఆర్గనైజేషన్స్, సోషల్ ఆర్గనైజేషన్స్ రోటరీక్లబ్ లయన్స్‌క్లబ్స్ వున్నాయి. అవి విక్టిమ్స్‌కు సహాయము అందజేస్తున్నాయి.కాని ఆ సహాయము చాలదు. ప్రభుత్వముమాత్రము అది దృష్టిలో పెట్టుకోవాలి. ఈరోజు కనీసము 250 రూపాయలకు తక్కువగాకుండా సహాయము అందించాలి. అగ్నిప్రమాదం జరిగితే కట్టుకునేబట్టలు, పశ్శాలు, గ్రేన్స్‌అన్నీ కంప్లీటుగా తగలబడిపోతాయి.

ఏదయినా సాల్వ్ చేయాలన్నప్పుడు ఆ రేట్స్ చాలా తక్కువ. 50 రూ. లు. చాలా తక్కువ సహాయము. కుటుంబానికి 250 రూ. లు అయినా సహాయం ఇవ్వాలి. 20 రూ ల లోపు వారికి ఇస్తున్నారు. శిస్తు రేట్లు పెంచినతరువాత అర యకరము 70 సెంట్లు ఉన్నవారికి సహాయం అందుతుందితప్ప యితరులకు సహాయం అందడంలేదు. కాబట్టి 2-3 యకరాలున్నవారికికూడ ఇటువంటి సహాయం చేయాలని కోరుతున్నాను. శిస్తు పెంచారుకాబట్టి 2-3 యకరాలవారికి యీ ఆర్థిక సహాయం తప్పకుండా అందివ్వాలి. తరువాత ఫయిర్ స్టేషన్సు ఉంటాయి. అక్కడున్న వెహికిల్స్ అప్-టు-డేట్‌గా వుండవు, సక్రమంగా అవసరమయినప్పుడు పనిచేయవు వాటికి హోస్ పైప్స్ వుండవు. లీకింగ్ పైప్స్ ఉంటాయి. గ్రామాలలో కొన్నిచోట్ల బావులు వుండవు. చెరువులలో నీరు ఉండదు. నీటికొరత బాగా ఉంటుంది. అందువలన కొన్ని గ్రామాలలో లాస్టు ప్రెజరు ఉంటేతప్ప నీరు యింజనులు లాగలేవు. కాబట్టి చాలా గ్రామాలు నీటి కొరతవలన పరశురామప్రీతి అయిపోతున్నాయి. మంచినీటి కొరత, విద్యుశ్చక్తి కొరత బాగా ఉన్నందువలన అటువంటి ప్రాంతాలలో ఫయిర్ ఆక్సిడెంటు అయినప్పుడు వారివి చిన్న చిన్న పూరిగుడిశలు కాబట్టి వారికి ఎయిడ్ రష్ అప్ కావాలి. తరువాత ఎక్స్‌గ్రాషియా పేమెంట్ 500 రూ. ల నుంచి 1000 రూ. లు. అన్నారు. కుటుంబపెద్ద చనిపోతే 1000 రూ. లు, అంటే చాలదు. వారికి ఆ వెయ్యి రూ. లు. 2500 రూ. లకు పెంచినట్లయితే ఆ కుటుంబము ఇంకొక విధముగా సరిపెట్టుకోగలదు. కాబట్టి ఆ ఇచ్చే 50 రూ. లు 250 రూ. లకు 2-3 ఎకరాలు వున్నవారికి పెంచాలని ఎక్స్‌గ్రాషియా 1000 రూ. ల. నుంచి 2000 రూ. లకు పెంచాలని కోరుతున్నాను. ఆ యిచ్చే సహాయము వెంటనే అందివ్వాలి కాని తహశీలు దారుగారు ఇంకా పరిశీలించలేదని అదని యిదని ఏ 15 రోజులకో ఇస్తే లాభంలేదు. ఇచ్చే సహాయం వెంటనే చేయాలి. యీ ఫయిర్ స్టేషనులు చాలా కట్టుదిట్టంగాచేసి వెహికల్సు సక్రమంగా పనిచేసేటట్లుగా చూడాలని కోరుతున్నాను. హెడ్‌క్వార్టర్సునుంచి వెహికల్సు రావడం ఆలశ్యం అవుతున్నదికాబట్టి యీ ఫయిరు స్టేషన్సు తాలూకాకు ఒకచోట తప్పకుండా పెట్టాలని కోరుతున్నాను. యీ ఆర్థిక సహాయం త్వరగా వెంటనే వారికి అందేట్లుగా చూడాలని కోరుతూ శలవుతీసుకుంటున్నాను.

శ్రీ యం. తులశీదాస్ (సోంపేట) :—అధ్యక్షా, యీ ఫైర్ స్టేషన్సు ఆక్సిడెంట్సు చర్చ సందర్భంలో చాలామంది గౌరవసభ్యులు చాలావిషయాలుచెప్పారు. వారు చెప్పినసలహాలన్ని ప్రభుత్వం పాటించాలి; కాని నేను చెప్పేవాటికి ప్రభుత్వం వారు ప్రత్యేకశ్రద్ధ వహించి చర్యతీసుకోవాలని కోరుతున్నాను. 50 రు.లు ఇస్తూ 20 రు.లతో మెటీరియల్ ఇస్తున్నారు. ఆ మెటీరియల్ వారికి సరిగా అందడంలేదు. అదికూడా ధనరూపేణా ఇచ్చి మెటీరియల్ చవకగా వారికి ఇప్పించాలి. సోంపేట

తాలూకా బారువాలో 15 సారులు ఒకేస్థలము పరశురామ ప్రీతి అయిపోయింది. అటువంటిచోట్ల జింక్ షీట్సు సప్లయిచేయిస్తె ఇటువంటి ఫైర్ ఏక్సిడెంట్సు కొంత వరకు అరికట్టవచ్చును. 2-3 సంవత్సరములలో వరుసగా 4-5 సారులు రిపీటెడ్‌గా కాలిపోయిన ప్రాంతాలు కొన్ని ఉన్నాయి. అటువంటిచోట్ల జింక్ షీట్సు చిన్న భవనాలు కట్టుకునే ఏర్పాట్లుచేస్తె హరిజనులు, గిరిజనులకు బాగుంటుంది. కోస్టల్ ఏరియాస్‌లో ఫిషర్ మన్ ఉన్నారు. వారు చాలా వెనుకబడ్డవారు. వారి గుడిశలు రిపీటెడ్‌గా కాలిపోతుంటాయి. వారికిచ్చే ధనసహాయం చాలాతక్కువ. దానికి మన ఆర్థిక పరిస్థితులు కారణం కావచ్చు. వారికిచ్చె సహాయంమాత్రం చాలాతక్కువ. వారి ఇళ్లు 1-2 సారులు రిపీటెడ్‌గా కాలిపోతుంటే వారికి జింక్ షీట్సు సప్లయి చేయించి వారికి పెంకుటిళ్లు ఏర్పాటుచేయిస్తె వారికి అగ్నివలన బాధ ఉండకుండా ఉంటారు తరువాత వెహికిల్సు ఆర్డరులో ఉండడంలేదు అని సభ్యులు కొంతమంది చెప్పారు. ఫైరు ఆక్సిడెంట్సు ఎప్పుడో వస్తుంటాయని వారు వెహికల్సును కంట్రోల్ ఉంచడములేదు. ఆ వెహికిల్సును కట్టుదిట్టంగాచేస్తె బాగుంటుంది. హరిజనులు గిరిజనులు ఫిషర్‌మన్ ఇతరులకు కొంత పట్టా లిమిట్ పెట్టారు. 20 రు.లు శిస్తు తక్కువగా కట్టేవారయి ఉండాలన్నారు. కాని వారేకాకుండా డిపర్సింగు కేసెస్ కాని ఉంటె అటువంటి వారి విషయంలో కొంచెం రిలాక్సు చేయాలి. ఫైరు అక్సిడెంటు రిపీటెడ్‌గా వుంటే జింక్‌షీట్స్ వారికి సప్లైయిచేయించాలి. హరిజనులు గిరిజనులు ఫిషర్‌మన్ ఉన్న కోస్టల్ ప్రాంతములలో తాలూకా హెడ్ క్వార్టర్సుకు ఒక ఫైరు స్టేషను ఓపెను చేయించాలని కోరుతున్నాను.

Sri D. Venkatesam :—I want to put a straight question to the Government. What is the distinction between a hut and a house? వారికి 50 రు లు ఇస్తున్నారు. నాలుగు తాటాకులతోవున్న గుడిశయినా 50 రు.లే పక్కాగోడలతో ఉన్న ఇల్లు కాలిపోయినా 50 రు.లే అంటున్నారు. So there is no distinction between a hut and a House. I request the Government to kindly consider the value of the House and to pay proper compensation to the victims. 19-3-72న మాపలమనేరు తాలూకాలో గడ్డంపల్లి గ్రామం 4-30 గంటలకు పరశురామప్రీతి అయిపోయింది అక్కడ ఏమీనీరులేదు. వారు మంటలు ఆర్పలేక చూస్తూవున్నారు. ఆర్పలేకపోయారు. ఇటువంటి విషయాలలో బార్డరు ఏరియాస్ 72 మైళ్ళ దూరంలో ఉంది. మైసూరు, మద్రాసు వారిని వెహికల్సు పంపించమంటె వారి ఫయిరు స్టేషన్సునుంచి పంపించాలంటె అది కష్టము. They say "it is in Andhra: we cannot send our vehicles. యీ పరిస్థితిదృష్ట్యా అటువంటి గ్రామాలలో ఫైరు ఆక్సిడెంట్సు అరికట్టడానికి సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నాను. ఇప్పుడు హవుసింగ్ స్కీమ్సు ఉన్నాయి. వాటికి ఎన్నో ఫార్మాలిటీస్ ఉన్నాయి. ఇప్పటికి ఆ హవుసింగ్ స్కీమ్సు ప్రారంభించలేదు. Why should we not think of constructing houses for fire victims so that we may be able to save these hut-dwellers in their desperate mood? రెండవది ఈ ఫైర్ యాక్సిడెంట్సు మామూలుగా అకస్మాత్తుగా జరిగినాయి అంటాము. అవి అకస్మాత్తుగానే జరుగుతూ ఉంటాయి. అన్నిచోట్ల కూడా మనం ఫైర్ స్టేషన్సు పెట్టి వారికి వెంటనే ఆదుకొనే అవకాశం లేని పరిస్థితులు ఉన్నందువల్ల నేను ప్రభుత్వాన్ని కోరేది ఏమంటే ఫైర్ ఎక్స్‌టెంగ్విషర్సు అన్నా మనం పంచాయితీలకు పెడితే కనీసం ఈ ఫైర్ యాక్సిడెంట్సును సకాలంలో ఆదుకొనే దానికి వీలు

అవుతుందేమోనని కూడా యోచించమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మనం ప్రభుత్వం తరపున లేక పంచాయితీల తరఫున అవి పంచాయితీలలో పెడితే వెంటనే వారిని ఆదుకొనడానికి అవకాశం ఉంటుంది. దీనిని ఆలోచించమని ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తున్నాను ఫైర్ యాక్సిడెంట్సు జరిగినచోట వారిని ఆదుకోవడానికి 50 రూపాయలు, 30 రూపాయలు అన్నారు. ఈ 50 రూపాయలు వారికి అందజేయడానికి కనీసం 3, 4 రోజులు పడుతుంది. ఇళ్లు కాలిన రోజునుంచి కనీసం వారి అవసరాలు తీరేవరకు చెట్ల క్రిందో లేక గుడ్డ క్రిందో ఉండాలి. ఏదో పెద్ద రైతులు భిక్షం ఎత్తో లేక డొనేషన్సు ఇచ్చో గంజి పోస్తున్నారు. ప్రభుత్వంవారు వెంటనే పూనుకోవడానికి ఏమి కష్టం అంటున్నాను. వారికి రిలీఫ్ క్రింద తిండి గింజలు ఇచ్చేటటువంటి ఏర్పాటు, వారు గుడిసె వేసుకొనడానికి ఏమైనా సహాయం చేయడానికి ప్రభుత్వం పూనుకోవాలని మనవిచేస్తున్నాను. ఈ కరువు కాటకాలకు ఆలవాలమైనటువంటి తాలూకాలు ఉన్నాయి. ముఖ్యంగా గిడ్డపల్లి గ్రామం అని నేను చెప్పాను ఆ పరిసర ప్రాంతాలలో వారికి తిండి పెట్టడానికి వీలులేని పరిస్థితులు ఉన్నాయి. గ్రామ ప్రజలందరూ కూడా వలసపోయి మైసూరు రాష్ట్రంలో ఉన్నారు. అక్కడ భిక్షం ఎత్తుకొని గంజి త్రాగుతున్నారు ఈదుర్భర పరిస్థితిని మనం ఎట్లా ఆదుకోవాలి. అది క్రానికల్లీ డ్రాట్ ఎఫెక్టెడ్ ఏరియా కాబట్టి గ్రామాలనుంచి ఏ సహాయం లేకుండా నిస్సహాయులై ఉండాలని ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఈ రోజు చిత్తూరు జిల్లాలో రెండుచోట్ల ఫైర్ స్టేషన్సు ఉన్నాయి. ఒకటి చిత్తూరులోను రెండవది తిరుపతిలోనూ ఉన్నాయి. మిగిలిన 11 తాలూకాలలో ఎక్కడ ఏమి ఏర్పడినా ఈ ఫైర్ స్టేషన్‌నుంచి మూవ్ కావడానికి దాదాపు 80 మైళ్లు ట్రావెల్ చేసి పోయేటప్పటికి చాలా టైము పడుతుంది. అప్పటికి అంతా పూర్తి అయి ఉంటుంది. సకాలంలో చేరే అవకాశం లేదు. మీరు ఈ హట్ అండ్ హౌసు డెఫినిషనును గమనించి ఖచ్చితంగా రైతుకు నష్ట పరిహారం చూసి తప్పనిసరిగా కొంత ఎన్‌హాన్సు చేయకపోతే సర్వస్వం కోల్పోయిన రైతు ఏ మాత్రం బాగుపడడు. యూనిఫారమ్‌గా 50 రూపాయలు ఇస్తే అతనికి ఏమీ లాభం ఉండదు. కనుక దీనిని గురించి ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ వహించి అన్ని ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాను ఫైర్ ప్రూఫ్ ఆర్టికల్సును అయినా వెంటనే అందచేయడానికి ప్రభుత్వం పూనుకోవాలని కోరుతున్నాను. ఎక్కడ ఫైర్ యాక్సిడెంటు జరిగితే అక్కడికి ఇమ్మీడియట్‌గా ప్రభుత్వంవారు వెళ్ళడానికి మెటీరియల్సు అన్నా సప్లయి చేస్తే వాడు ఇల్లు కట్టుకొనే అవకాశం ఉంటుందని మనవిచేస్తున్నాను. ఈ హౌసింగు స్కీమ్సును ఫైర్ యాక్సిడెంట్సు జరిగినటువంటి వ్యక్తులకు ప్రత్యేకించి కేటాయించే దానికి పూనుకోవాలని మనవిచేస్తున్నాను. ఈ చనిపోయిన వ్యక్తులకు 1,000 రూపాయలు గ్రాట్యుయిటీ అన్నారు. మంచిదే. ఇంతో అంతో ఆస్తిని తాకట్టు పెట్టుకొని అయినా వెనువెంటనే డిస్ట్రెస్‌డు లోన్సు ఇస్తే వాళ్లు సకాలంలో వానికి కావలసిన సౌకర్యం చేసుకొనే దానికి అవకాశం ఉంటుంది. ఈ మూడు విషయాలను గమనించి ప్రభుత్వం ఫైర్ విక్టిమ్ రిలీఫ్ మెజర్సు వెంటనే ఈ విక్టిమ్సుకు అందజేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ బి. రామశర్మ :—అధ్యక్షా, ఈ అగ్ని ప్రమాదం అనేటటువంటిది తెలంగాణా ప్రాంతంలో చాలా తీవ్రంగా ఉంటుంది. తెలంగాణా ప్రాంతంలో లంబాడీ

తండాలు అన్నీ కూడా గడ్డి, వెదురుతో కట్టబడి ఉంటాయి కాబట్టి వచ్చిందంటే మొత్తం తండాలు అన్నీ తగలబడేటటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయి వాటికి ప్రభుత్వం ఇచ్చేటటువంటి 50 రూపాయలు గాని ఏదైతే ఉందో అది ఏమీ సరిపోవడం లేదు. అసలు ఇప్పుడు కూడా జరిగేటటువంటి కాలంలో ఇచ్చేటటువంటి పరిస్థితి లేదు. అందువల్ల ప్రతి తాలూకా సెంటర్‌లో ఈ ఫైర్ స్టేషను పెడితే ఉంటే ఆ తాలూకాలో ఉండే 25, 30 మైళ్ళ ఏరియాను కవర్ చేయడానికి అవకాశం ఉంటుంది. అందువల్ల ప్రతి తాలూకా సెంటరుకి ఒక ఫైర్ స్టేషన్ చొప్పున ఉండాలని నా అభిప్రాయం. ఈ రిలీఫ్‌గా ఇచ్చేటటువంటి 50 రూపాయలు ఏదైతే ఉందో అది ఏమాత్రం సరిపోదు. అది కనీసం 300 రూపాయలకు తగ్గకుండా ఉంటే అతనికి వెంటనే ఉపయోగపడడానికి అవకాశం ఉంటుంది. ఈ ఇళ్ళు కట్టడం గురించి వ్యవహారం వచ్చినప్పుడు ఎల్. ఐ. సి. నుంచి, ఇతర సంస్థల నుంచి వచ్చేటటువంటి గ్రాంట్లు ఏవైతే ఉన్నాయో వాటితో కట్టి ఇవ్వడం అనేది జరుగుతుందని నా అభిప్రాయం. పోతే సిటీలలో జరిగేటటువంటి వాటికి ఒక టాప్ చొప్పున అయినా కట్టి అవసరం అయితే సంవత్సరానికి ఇంత అని రెంటు వసూలు చేసినా పరవాలేదు. యథార్థంగా కొద్దో గొప్పో ఇస్తే మళ్ళీ వారు [illegible] ఇళ్ళు వేసుకుంటే అది ఒకవేళ తగిలితే ఆ ఏరియా అంతటికి ప్రమాదం వస్తుంది. కాబట్టి ఆ విధంగా రూమ్స్ కట్టించి అయినా రెంటు వసూలు చేస్తే బాగుంటుంది. అందువల్ల ఆ విధంగా కట్టించడానికి మునిసిపాలిటీలకు డబ్బు కేటాయించాలని కోరుతున్నాను. తెలంగాణా ప్రాంతంలో లంబాడీ తండాలకు జరిగేటటువంటి ఈ ప్రమాదాలకు కట్టెలు ఏవో ఇవ్వాలి అంటే ఫారెస్టువాళ్ళ దగ్గరకు పోతే వాళ్ళు ఇవ్వరు అది జరుగదు అలాగకుండా 500 రూపాయలు చొప్పున ఇస్తే తక్షణ ఏర్పాట్లకు అయినా తోడ్పడుతుంది. కాబట్టి ఆ [illegible]మైన ఏర్పాటు చేయాలని కాలేటటువంటివి ఏవైతే ఉన్నాయో అవి గోడలు, రేకులతో కట్టించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను

శ్రీ పి. గోవర్ధనరెడ్డి (మునుగోడు) :- అధ్యక్షా ఈ ఫైర్ యాక్సిడెంట్సు విషయంలో ఎవరైతే చర్చ పెట్టారో అది ఒక మంచి ఉద్దేశంతో పెట్టడం జరిగింది. ఫైర్ యాక్సిడెంటు జరిగితే ప్రభుత్వం ఇవ్వవలసిన డబ్బు ఏదైతే ఉందో అది చాలా పాత పద్ధతిగా ఉంది తప్ప కాస్టు ఆఫ్ లివింగు పెరిగిన తరువాత ఇవ్వవలసిన పద్ధతిలో లేదు. ముఖ్యంగా మా నల్గొండ జిల్లాలో దేవరకొండ తాలూకా ప్రాంతంలో కాని లేకపోతే మునుగోడు ప్రాంతంలో కాని లంబాడీ తండాలు చాలా ఉన్నాయి. ప్రతి సంవత్సరం కూడా మా జిలాలో ఒక డజను తండాలైనా కాలి పోతూ ఉండడం జరుగుతోంది వారికి తిండి గింజలు కాని, డబ్బు కాని దాచుకొనడానికి ఏమీ ఉండదు గత సంవత్సరం నా నియోజకవర్గములో రెండు లంబాడీ తండాలు పూర్తి కాలిపోతే, దానికి నష్టపరిహారంగా వారికి 50 రూపాయలు మాత్రం ఇవ్వడం జరిగింది. కాని వారి నష్టము చూస్తె చాలా భరించలేనంత ఉన్నది. దాని తరువాత కలెక్టరుతో చెప్పడం జరిగింది. కనీసం వారికి 100 రూపాయలైనా ఇప్పించాలని, తరువాత హౌసింగు స్కీములో హౌసెస్ ఇచ్చే విషయంలో వారికి ప్రియారిటీ ఇవ్వాలని కోరడం జరిగింది. కాని ఆ విధంగా కాకుండా 50 రూపాయలు మాత్రం ఇవ్వడం జరిగింది. అక్కడ దగ్గరలో పెద్ద అడవి కూడ లేదు, కట్టెలు కొట్టుకొని ఏదైనా

కట్టుకోడానికి ఆ విధంగా వారు దాదాపు 6 నెలలపాటు ఎండలో వానలో ఉండవలసిన పరిస్థితి ఏర్పడింది. ఇంకా స్కూలు బిల్డింగ్సులో చాలామంది చాలా కాలంగా కాపురము చేయడం జరిగింది. ఇప్పుడు చిన్న చిన్న గుడిసెలు నిర్మించుకొన్నారు. ఈ గవర్నమెంటు 10 సంవత్సరాలుగా లంబాడీ వాళ్ళకుగాను ఒక లక్ష రూపాయలు మేరకు కలెక్టరుకు అలాట్ చేస్తూ వచ్చింది తరువాత తెలంగాణాలో ప్రతి జిల్లాకు కూడ ఒక లక్ష రూపాయలు గత సంవత్సరం ఇవ్వడం జరిగింది. కాని లంబాడీ వారికి పాపులేషన్ బట్టి ప్రతి పంచాయితీ సమితికి డబ్బు అలాట్ చేసి ఇళ్లు కాలినవారికి తగిన సహాయం చేయాలి. ఇంకా ఎవరైతే ఈ రోజువరకు ఇళ్లు లేకుండా ఉన్నారో వారికి సహాయం చేయాలి. కాబట్టి గవర్నమెంటు వెంటనే కలెక్టరుకు ఒక స్ట్రిక్టు ఆదేశము పంపించాలి. కాలిన ఇళ్ళకు మొట్టమొదట ప్రిఫరెన్సు ఇస్తూ వారికి ఫైర్ ప్రూఫ్ ఇళ్లు కట్టిస్తె బాగుంటుంది. ఈ వేళ లైట్ రూఫింగ్ సిస్టం వచ్చిందని వింటున్నాము. కాబట్టి 500 మాత్రమే కాకుండా ఇంకొక 500 వరకు వారికి హౌసింగు స్కీములో ఇళ్ళు కట్టించి ఇళ్లు కాలిపోయినవారికి వెంటనే నూరు రూపాయలైనా ఇచ్చి, వాళ్ళకు ఇళ్ళు కట్టిస్తె బాగుంటుంది. ముఖ్యంగా వారి ఇళ్లు కాలిపోయినప్పుడు, వారు ఇళ్లలో ఉండే సమస్తము, ధాన్యము, గుడ్డ, ఇతర పదార్థములు అన్నీ వారు కోల్పోతారు. అటువంటి సందర్భంలో వారికి తిండి గింజలు కొనుకోడానికి, కట్టుకోడానికి గుడ్డకు, ఏదైనా టెంపరరీ రూఫ్ వేసుకోడానికిగాను అసలు కనీసం 200 రూపాయలైనా ఇవ్వాలి. ఫైర్ ఇంజన్సు గ్రామాలలో పెద్ద ఉపయోగము లేదు. అక్కడ టెలిఫోన్ సౌకర్యము ఉండదు. రవాణా సౌకర్యము కూడ అంత మాత్రంగానే ఉంటుంది. ఏదో నల్గొండ, దేవరకొండలో ఫైర్ ఇంజన్సు ఉంటే మనము టెలిఫోన్ చేసినా కూడా—నా గ్రామంలో కొన్ని ఇళ్లు తగలబడిపోతె టెలిఫోన్ చేస్తె ఫైర్ ఇంజన్సు రెండు గంటల తరువాత వచ్చాయి. అవి వచ్చేసరికి ఏమి మిగిలి ఉండదు. కాబట్టి ఈ ఫైర్ ఇంజన్సువల్ల గ్రామాలకు పెద్ద లాభము ఉండదు. కనుక ఈ హరిజన్సుకు, లంబాడివారికి వీళ్ళందరికి ఫైరు-ప్రూఫ్ ఇళ్ళు కట్టిస్తె ఫైరు యాక్సిడెంట్సు కలగకుండా ఉండడానికి అవకాశముంటుందని, కనుక ఈ లంబాడీవారికి, హరిజన్సుకు ప్రయారిటీ బేసి మీద ఇళ్లు కట్టించే పరిస్థితి చేయాలని ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరుతున్నాను.

జై హింద్

శ్రీ వి. చక్రధరరావు (నిజామాబాద్)·—అధ్యక్షా, ఇక్కడ ప్రభుత్వము ఇచ్చిన దాంట్లో నష్టపరిహారము ఉన్నది. కాని మనము ఇప్పుడు ఆలోచించవలసిన విషయాలు మూడు ఉన్నాయి—1. నష్టపరిహారము చెల్లించడం, 2. అగ్నిప్రమాదాలను అరికట్టడం ఏ విధంగా అనేది. 3. వీటిలో అవినీతిపరులను అరికట్టుట. పురపాలక సంఘాలలో ఈవేళ స్లమ్ ఏరియాస్ దినదినానికి పెరిగిపోతున్నాయి. కనుక ప్రభుత్వము ఈ స్లమ్ రియాస్‌ను అరికట్టడానికిఆలోచించాలి పూరిగుడిసెలుకూడా పెరిగిపోతున్నాయి. ఈరోజు పట్టణాలలో 50 %పూరిగుడిసెలు వుంటున్నాయి. నిజాంబాదులో వారంరోజులక్రిందట అక్కడ కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ చుట్టుఉన్నటువంటి200 గుడిసెలుకాలిపోయినాయి. అటువంటి పరిస్థితిలో వారందరికి ఉండడానికి నీడలేక, తినడానికి తిండిలేక, కట్టుకోడానికి గుడ్డలేని పరిస్థితిలో వారికి 50రూపాయలు యిస్తే దానితోవారికి రెండురోజులు పొట్టగడవడానికికూడవీలులేదు. కాబట్టి ఈసందర్భంలోప్రభుత్వం మొట్టమొదట ఆలోచించవలసింది

ఈఅగ్నిప్రమాదాలను ఏవిధంగా అరికట్టడం అనేది. ఈ విషయంలో ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలి తరువాత స్లం ఏరియాస్‌ను ఏవిధంగా డెవలప్ చేయడం అనేది ఆలోచించాలి దానికిగాను మొదట ప్రభుత్వము లాండ్ అక్విజిషన్ మొదలైనవి చేసి పురపాలక సంఘాలలో వారికి బిల్డింగ్సు, సెంట్రల్ గవర్నమెంటుద్వారానైనా లేక మన స్టేట్ గవర్నమెంటు అయినాసరే కట్టించేటటువంటి ఒక ప్రణాళికవేసి మధ్యతరగతి యిళ్లు అనో లేక సింగల్‌రూం టెనమెంట్ అనో దానికి 2,500 వరకైనా పెట్టి ఆ విధంగా చేస్తే బాగుంటుంది ఈరోజు బ్యాక్‌వర్డు క్లాసెస్‌కని, హరిజనులకని ఏవిధంగా ఒక ప్రణాళికవేసి హౌసింగు స్కీము అని ప్రభుత్వము నిర్ణయించిందో అదేమాదిరిగా దీనికికూడ ఒక ప్రణాళిక వేసట్టి, ప్రతి పురపాలక సంఘములో కనీసం 2 వేలనుంచి 4 వేల వరకు ఇళ్ళు వుండేటట్లు చేసినట్లయితే ఇటువంటి అగ్నిప్రమాదాలు అరికట్టడానికి వీలవుతుందని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. ఆదేవిధంగాకూడా పల్లెటూళ్ళలోకూడ లాండు అక్విజిషన్ చేసి ప్రభుత్వము బీదవారికి ఇళ్లు కట్టించాలి. మరి ఈరోజు ఇందిరాగాంధి ప్రభుత్వముతో "గరీబీ హటావ్" అనేది వున్నప్పుడు ఈ బీదప్రజలగురించి మొట్టమొదట ఆలోచించాలి, వారికి ఇళ్లు కట్టాలికనుక కోఆపరేటివ్ సొసైటీలైనా లేక ప్రభుత్వము అయినా దానికిగాను ముందుకు వచ్చి ఈ హౌసింగ్ సొసైటీలు యేర్పాటుచేసి పూరిగుడిసెలు లేకుండా చేసేందుకుగాను వాళ్లకు యిళ్లు నిర్మించవలసియున్నది అప్పుడే పట్టణాలుగాని, పల్లెటూళ్లుగాని అభివృద్ధికి వస్తాయి. ఈరోజు, ఎక్కడచూచినా ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిరోజు వేలకొలది ఇళ్లు కాలిపోతున్నాయి. ఆప్రకారంగా ప్రతి సంవత్సరం లక్షకొలది ఇన్లు కాలిపోతున్నాయి. నిజాంబాదులో మూడుమాసాలుగా కనీసం వందఇళ్ళు అయినా కాలిపోతున్నాయి, ఎక్కడ చూచినా నీళ్ళ యిబ్బందికూడా వున్నది. అగ్నిమాపక దళాలను పిలిస్తే మాకు నీళ్ళు లేవని అంటారు, రెండవది, ఆ మోటారువెహికిల్సుకు, మెషినరీకి పార్టుస్ సక్రమంగా సప్లయి లేదని, దానికి బడ్జెటులో కేటాయించడంలేదని ఈవిధమైన కంప్లైయింట్సు చెప్పుతూ వుంటారు. అగ్నిప్రమాదాలలో ఈ అగ్నిమాపక దళాలు వెంటనే వచ్చే అవకాశము వుండాలి. 15 నిముషాలు ఆలస్యం అయినాకూడా ఎంతో నష్టము జరుగుతుంది. కనుక ప్రభుత్వము దీనిని ఆలోచించి ఈ అగ్నిమాపకదళాలు అతి తొందరగా ఆ స్థలాలు చేరేటట్లు చేయాలని కోరుతున్నాను. రెండవది, ఈ ఆర్థిక సహాయము. 50 రూపాయలు అనేది పందరూపాయలకు తక్కువ ఆదాయము ఉన్నవాళ్ళకు ఇస్తామని అంటున్నారు. అంతకంటె ఎక్కువ ఆదాయము ఉన్నవారికి ఇవ్వమని కలెక్టరు తాశిల్దారు చెప్పడం జరిగింది. నిజామాబాదుకు 4 మైళ్ళదూరములో 7 యిళ్లు కాలిపోతే ఒక్కొక్క యింటిలో 50 వేలు సరుకు. పొగాకు, కాలిపోయింది. ఇంకా వారు ఆయింటిలో పెట్టుకొనిఉన్న నోట్సు అవన్నీ కాలిపోయినాయి. వారికి దగ్గర దగ్గర 3 లక్షలుపైన నష్టము వచ్చింది. దానిఫలితంగా వారికి తినడానికి ధాన్యముకూడ లేకుండా, కట్టుకోడానికి బట్టకూడ లేకుండా ఉండేటటువంటి పరిస్థితిలో కలెక్టరును అడిగితే వారికి ఏదైనా తగిన సహాయము చేయమని, వారికి మామూలుగా బీదవారికి ఇచ్చేటటువంటి 50 రూపాయలు ఇవ్వడానికికూడ కష్టము, అదికూడ సమస్యగా ఉంటుందని తాశిల్దారుగారు చెప్పడం జరిగింది. మరి ఇటువంటి పెద్ద నష్టము కలిగినప్పుడు, ఎటువంటివారికైనాకూడ వారి నష్టాన్ని తీర్చడానికి ప్రభుత్వము ముందుకు రావాలి. కాని ప్రభుత్వం ఇటువంటి సందర్భాలలో ఏమీ

సహాయం చేయడం లేదు. నిజామాబాదులో లయన్స్ క్లబ్ వారు, వ్యాపారస్తులుముందుకువచ్చి ఇట్లాంటి పరిస్థితులలో సహాయము చేస్తున్నారు. ప్రభుత్వమనంటే మేమే ఎక్కువ సహాయము చేస్తున్నాము. నేనుకూడ లయన్స్ క్లబ్‌లో ఉన్నాను, గనుక మేము సహాయము చేస్తున్న విషయము చెప్పుతున్నాను. ప్రభుత్వము ఉండగా ఇటువంటి సోషియల్ సర్వీసెస్ ఇతరులు చేయడం ఎంతవరకు సబబుగా ఉంటుందో గమనించాలి. కనుక ప్రభుత్వము ఇకముందైనా గట్టి చర్యలుతీసుకొని అగ్ని ప్రమాదాలుజరిగితే వానికి సరియైన విధానంలో నష్టపరిహారము చెల్లించేందుకు పూనుకోవలెనని, ఈ విషయంలో అవినీతిపరులను అరికట్టవలసిన అవసరంకూడ ఉన్నదని మనవి చేస్తున్నాను

శ్రీ డి. ప్రకాశం (అద్దంకి) :—అధ్యక్షా. ఈ ఫైర్ యాక్సిడెంట్స్ విషయం చాలా ముఖ్యమైనది. అగ్నిహోత్రునికి హరిజనవాడలంటే చాలా ప్రేమ. అగ్నిదేవుడు ఎక్కువగా హరిజనవాడలను తగులబెట్టటం పేదల ఆస్తులను నాశనంచేయటం మనమందరం చూస్తున్నాము, ప్రభుత్వం ఎల్ ఐ సి. నుంచి లోన్ తీసుకువచ్చి, అందులోనుంచి 1,800 రు ల చొప్పున హరిజనులకు, గిరిజనులకు, పేదవారికి ఇండ్ల కొరకు ఇచ్చే ఏర్పాటుచేసింది. ఆ ఎల్ ఐ సి. లోన్ నుంచి, ఒక కోటి రూ.లు ప్రత్యేకంగా ఉంచి, ఇండ్లు తగులబడినవారికి గృహాల నిర్మాణంకొరకు 1,800 రూ.లు చొప్పున వారికి శాంక్షన్ చేసి ఇండ్లుకట్టించి ఇవ్వాలని కోరుతున్నాను. నా ఏరియాలో తెల్లవాడు గ్రామంలో హరిజనవాడ 9, 10 సార్లు తగులబడిపోయింది. ఈ మధ్య ఎలక్షన్స్ టైమ్‌లోకూడ తగులబడిపోయింది. వారికి 50 రు.చొ. ఇవ్వలేదు. వారికి ఇచ్చిన బొంగులు పెన్సిల్ పరిమాణంలో ఉన్నవి. అవి 30 రు.లు విలువకూడ చేయవు. ఆ బొంగులు గవర్నమెంట్, తహశీల్దార్ ఇస్తున్నారు, అవి తీసుకోక పోతే ఏమి ఇబ్బంది వస్తుందోనని భయపడి వారు తీసుకోవటం జరిగింది. హరిజనులకు గిరిజనులకు ఇండ్లు తగులబడితే, తిరిగి ఇండ్లు కట్టించి ఇస్తే బాగుంటుంది. వారికి ఇచ్చే 30 రు., 50 రు. ఎందుకూ ఉపయోగపడవు. ఎల్, ఐ. సి. లోన్సుద్వారా అటువంటివారికి సహాయంచేయాలి. నా నియోజకవర్గం కేంద్రం అద్దంకి తాలూకా హెడ్‌క్వార్టర్స్. అక్కడ ఫైర్ స్టేషన్ పెట్టుమని గవర్నమెంటును కోరితే, అందుకు 2 లక్షలు అవుతుందని, తర్వాత చూస్తామని చెప్పటం జరిగింది. నా తాలూకాలో 100 గ్రామాలు ఉన్నవి. అక్కడి హరిజనవాడలలో, గిరిజనవాడలలో బంగళాలుగాని, పెంకుటిళ్ళుగాని లేనటువంటి గ్రామాలు అవి. కాబట్టి అద్దంకిలో ఫైరుస్టేషన్ ఏర్పాటుచేయాలని కోరుతున్నాను. అద్దంకికి చుట్టుప్రక్కల 30, 40 మైళ్ల దూరములో ఎక్కడా ఫైరుస్టేషను లేదు. అక్కడనుంచి ఫోన్ చేసుకొనే ఏర్పాట్లుకూడా లేవు. కాబట్టి వెంటనే ఫైరుస్టేషను అద్దంకిలో నెలకొల్పాలని కోరుతూ సెలవుతీసుకొంటున్నాను.

Sri M Narayana Reddy (Bodhan) :—Mr. Deputy Speaker, Sir, the problem of fire accidents is a problem of human distress and I hope we will approach the problem with the same spirit. Some Rs. 25 to 30 lakhs is being spent for giving relief to the fire victims every year by the State Government. It has to be examined whether half of this amount cannot be utilised before fire accidents occur, to put the hutment dwellers on a sound basis by providing fire resistance material specially light roofing material. I am referring to the industrial colonies where a large number of hut dwellers live. In such

places of concentration of huts, it should be seen whether we cannot either through the industrial establishments or through any other agency, utilise the same amount that is normally used for relief, for changing the roofs and making the huts more fire-resistant, so that in the ultimate analysis we may spend less for granting relief.

With regard to the existing procedure and rules for giving relief, I would like to draw the attention of the hon Minister to the provisions of G. O. No. 1741 dated 8-11-1962; apart from the requirement of land revenue not exceeding Rs. 20, there is a further requirement with respect to those who do not possess any land but where the income of the family should be less than Rs. 50. As we know, Sir, only very poor men and families live in huts, and when the hut is burnt it is not only a loss to the individual owner it is also loss to the national economy and the nation. Therefore, in these days to insist upon the requirement, i.e of income not exceeding Rs. 50, is not reasonable. It might have been all right 10 or 20 years ago. Therefore, there is immediate need for amending the G. O. There need not be any income provision, once we accept that it is only poor men, men without any resources, that live in the huts. On the 25th of March last I have seen in Nizamabad a colony known as Nehurunagar and it took several days for the Tahsildar to determine whether the victims are eligible in terms of this G O. to receive any relief. He took 6 to 7 days. On account of such instances, there is much hardship to the victims resulting from such G O. Therefore, there need not be any such requirement or condition. Likewise, the cash relief as mentioned in G O. Ms. No 322 is also to be enhanced from Rs. 50 to Rs. 200; and it should be termed so flexible for giving authority to the Collector or any other officer, depending upon the loss, distress and misery, to raise grant to Rs. 200 or Rs. 250; not that he should in each case but to the extent of Rs. 200 or Rs. 250 or some such higher limit can be prescribed and leaving discretion to the granting authority depending upon the merits of each case. Such an amendment is necessary in the present day both in regard to income and in regard to relief.

Then, Sir, timber worth Rs. 30 is to be sanctioned wherever Government timber is available. This is very vague and also somewhat unhelpful. The Government timber is not available everywhere except in Adilabad or some parts of Warangal in Telangana region. instead of saying 'timber wherever Government timber is available', in these days the material for the rehabilitation of the family or for the reconstruction of the hut can be supplied, and for that some more amount is necessary. So, instead of saying 'where Government timber is available', it is always good to supply some materials, say, light roofing material which has come into the market very recently which costs much less than one-third of the cost of asbestos sheet; it is not only fire-proof, but it is also water proof. So instead of timber, we can also give material to the extent of Rs 50 or Rs. 100 as a grant. Such an amendment is necessary.

Again, for the loss of human life relief to the extent of Rs. 1,000 is being given. I suggest that it should also include loss of cattle as it happened in many cases. Sir, general insurance has been nationalised for the benefit of the common man. I also plead with the Government that they should take up with the L. I. C. that wherever there is

a colony of huts of more than 50 or 100 in industrial estates like Nizam Sugar Factory or any other Co-operative sugar factory or in Sanatnagar, where workers are concentrated in large number of huts in one place and where the resultant loss due to fire accident is also heavy, the Corporation should allow insurance of colonies. The general insurance has three categories. One is fire proof of R. C. buildings; the second class is houses of country tiles and the third category is huts and other like constructions. For the first category, the Corporation charges 40 paise as premium for Rs 1,000, 55 against fire insurance for the second category; for the third category they charge Rs. 2.65 per Rs. 1,000. Their worth will not be more than Rs. 500 and they can charge Rs. 5 or Rs. 10 and it does not matter. Therefore, in order to achieve social justice to every one, it is necessary that group insurance is effected for colonies of huts where poor men live. This practice was in vogue when private companies were operating. But since general insurance has been nationalized for the benefit of poor men, I would plead with the Government to take up this matter. Apart from that, we can also institutionalise relief through the L. I. C.

Then, Sir, there are the public sector undertakings and Co-operative undertakings like the Sugar Factories, Ajamjahi Mills, Sirpur Paper Mills, Andhra Paper Mills, Rajahmundry, etc. where large numbers of workers are concentrated in huts. The living conditions of those workers are not very healthy or wholesome. Their dwellings are also in thatches sheds. But the public undertakings and in fact it is expected of them, can be asked to provide housing and deduct some part from their wages on a long-term basis so that this granting of relief on an *adhoc* basis is avoided; in fact we should also consider such long-term measures to avoid fire accidents by creating conditions or by constructing such dwellings which become more fire resistant. I would also suggest to the hon. Chief Minister to take up this matter with the public undertakings to see that the workers are provided with light roof material worth Rs.50 or 100. Very recently, with the good offices of the Lion's Club; some such hutments have been constructed and the difference in cost between the thatched sheds as we see today in many places and the light roof material ranges from Rs. 100 to 200 and not more. It should be easy for the public undertakings to provide this out of their own resources.

Then, Sir, I would touch upon the provision of fire brigades by Government. In Nizamabad there are two fire lorries or vehicles which are not in working condition; whenever they are needed, they always give trouble. In industrial areas or in places like Nizam Sugar Factory where there are large concentrations of workers and where there is always danger of fire accidents, I would request the Chief Minister to provide more fire engines. If the resources of the Government do not permit for immediate sanction, I would plead that the huge undertakings like the Nizam Sugar Factory can be asked to maintain their own brigades. If any loss occurs, it will happen to several mills; fire accidents when they occur burn the surrounding buildings also.

The most important thing in these fire accidents is, a large number of huts are burnt and a larger number of people are involved; the fire accident does not restrict itself to six or seven huts, but it

extends and burns 500, 400 or 600 huts. Immediately we engage ourselves in granting relief and not in finding out the original contributory cause for such fires; the moment fire takes place, everybody is after relief; we never consider how this fire came and who is responsible for it and what are the measures that should be taken in the locality for future safety, so that similar ameliorative measures can be taken in other places also. Therefore I would plead with the Chief Minister to ensure that where fire accidents take place it should be incumbent or it should also be the duty of that particular officer, Deputy Collector or whover it is, to enquire how this fire originated and what were the contributory causes to that fire, so that we can take preventive measures for future; because this invoies rehabilitation of some people, in order to avoid such recurrence of such accidents we can take measures based on the report how fire fighting measures are to be reinforced Such a report is necessary. Therefore, I would plead that the officer will *ipso facto* enquire into the cause and take such measures as will prevent such fire accidents in future.

Besides the above, I also plead that we should create some sort of Revolving Fund for granting relief under any distressing circumstances; whether it is on account of fire accident or for any other human distress arising out of natural causes, some amount should be granted. In addition to that Revolving Fund or Chief Minister's Relief Fund, we should also provide some amount from the normal budget. Apart from other resources, I would plead that it is always helpful to have a Revolving Fund carrying forward the accumulating balances, so that depending on the extent of loss and suffering we can give adequate relief. Apart from the limits prescribed in the G O, depending on the distress the Collectors may also be asked to take measures under Rule 027 of Treasury Code. Some Collectors are resorting to this while other Collectors are not bold or imaginative enough to resort to this. I can cite one instance. About a year back in Chittoor where hundreds of huts of a co-operative sugar factory are burnt the Collector there provided lot of relief, whereas in similar circumstances in Nizamabad Co oprative sugar factory the victims could not receive any relief. Therefore, I would plead that the Government should see to it that some measure of permanent nature should also be taken apart from these *ad hoc* measures. Since we have passed the 25th amendment to the Constitution only recently, there should not be any difficulty in amending small rules and G.Os. here and there to provide relief to the distressed people.

The last point which should be examined is this. With respect to towns and cities there are some provisions in the Municipalities and other Acts for obtaining permission for putting up thatched huts. The question is, whether we cannot have a similar provision prohibiting the use of highly inflammable materials like hay, sugarcane leaves etc. for dwelling purposes. These are not only a danger to the huts, but the entire surroundings, Therefore, measures of a permanent natuere should also be thought of in a debate like. I once again stress that not only measures for temporary relief but also for permanent relief should be taken to prevent human distress.

I once again plead with the Chief Minister that one more fire brigade should be stationed at Bodhan, which has a large industrial area, either on behalf of Government or on behalf of the public sector undertakings. The Sugar Factory should be asked to improve the lot of the hut-dwellers We have seen how the huts have come up indiscriminately spoiling the view of the area. The management of the Sugar Factory should set an example not only to the public sector but also to the private sector in improving the living conditions of the hut-dwellers so that they will not have to suffer and so that they can live in a healthy atmosphere.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— అధ్యక్షా ప్రభుత్వం యీ సమస్యను సీరియస్‌గా తీసుకోవడం లేదు. ప్రభుత్వమే గనుక యీ సమస్యను సీరియస్‌గా గనుక తీసుకున్నట్లయితే గుడిశెలు తగలబడితే యాభై రూపాయిలు యిచ్చి చాలా గొప్ప కార్యక్రమం చేస్తున్నట్లు మాట్లాడదు. యాభై రూపాయిలు యిస్తున్నారు. ఆ యిచ్చే యాభై రూపాయలు, ఎవరి డబ్బు యిస్తున్నారు ? అనేది కూడా ప్రభుత్వం గమనించాలని నేను చెబుతున్నాను. ఇది ప్రజల డబ్బు, దీనిని ఏవిధంగా ఖర్చు పెట్టాలనేది ప్రభుత్వం గమనించాలి. ఇది చాలా ముఖ్యమైన ప్రాబ్లెంగా, నేషనల్ ప్రాబ్లెంగా టేకప్ చేయవలసివుంది. ప్రతి సంవత్సరమూ యీ సమస్యను మనలను ఎదుర్కొంటున్నది; తగులబడేది ముఖ్యంగా ఎవరి గుడిశెలు ; ఆ గుడిశెల్లో వుంటున్న వారెవరు ? షెడ్యూల్డు కాస్ట్సువారు, పేదవారు. బాక్‌వర్డుక్లాసెస్ వారు కూడావున్నారు. కాని ముఖ్యంగా షెడ్యూల్డుకాస్ట్సువారే యిందులో ఎక్కువగావున్నారు. మెజారిటీ ఆఫ్ ది పీపుల్ షెడ్యూల్డుకాస్ట్సువారు. ఎండాకాలంలో యీ అగ్నిప్రమాదాలు ఎక్కువగా జరుగుతుంటాయి. అగ్నిప్రమాదం జరిగితే వారు తమకున్న సర్వస్వాన్ని కోల్పోతారు. ఫైర్ స్టేషన్స్ ఎక్కడా లేవు. ప్రతి తాలూకాకు ఒక ఫైర్ స్టేషన్ వుండితీరాలి. అగ్ని ప్రమాదం జరిగితే వారికున్న కాస్త గడ్డి కాలిపోతుంది, కోళ్ళువుంటె కోళ్ళు కాలిపోతాయి, మేకలువుంటే మేకలు కాలిపోతాయి, పశువులు వుంటే పశువులు కాలిపోతాయి ఇంత ఘోరం జరిగితే ప్రభుత్వం వారికి యిచ్చేది యాభై రూపాయిలు. యాభై రూపాయిలు యిచ్చి ప్రభుత్వం ఏదో మేలు చేస్తున్నట్లు భావించడం సరియైనది కాదని నేనుచెబుతున్నాను. ఇవాళ గుడిసెవేసుకోవాలంటే; అందుకుకావలసిన వస్తువుల ధరలు ఏవిధంగా వున్నాయో మీకు తెలుసు. రూపాయికి సన్నబొంగులయితే రెండు. కాస్త మంచివయితే ఒకటితప్ప రావడం లేదు. ఇటువంటి పరిస్థితులలో యాభై రూపాయిలతో వారు ఏమి చేసుకుంటారు ? ఇది ఆలోచించాలి. ప్రజలపై సరాళ్లమాదిరిగా ప్రభుత్వం ఆలోచించడం మాని॥ దీనికి సంబంధించి ఒక పర్మనెంటు స్కీమును అమలు జరపడానికి ఆలోచించాలి. ప్రతి సంవత్సరం దీనికి సంబంధించి కొంతకార్యక్రమం జరగాలి. ప్రతిగ్రామంలోను కనీసం 30, 40 ఇళ్ళు షెడ్యూల్డుకాస్ట్సు వారవి వుంటాయి. బ్యాక్‌వర్డుక్లాసెస్‌వారివి కూడా వుంటాయి. ప్రతి ఊరులోను వీరికి సంబంధించి 30,40 ఇళ్ళు కట్టిస్తూవుంటే బాగుంటుంది. అప్పుడు యీ ప్రమాదాలకు సంబంధించి ప్రభుత్వం పెట్టే ఖర్చుకూడా తగ్గుతుంది. వారికి ఇళ్ళుకూడా యిచ్చినవారం అవుతాము, అందువలన. ఒక స్కీము దీని గురించి వెయ్యాలని మనవిజేస్తున్నాను. ఇంక, పశువులు చనిపోతే వారు మళ్ళీ పశువులను ఎట్లా కొనుక్కోగలుగుతారు ? యాభై రూపాయిలలో వారు పశువులనేమి కొనుక్కోగలరు ? ఆ డబ్బుకూడా ఎప్పుడో యిస్తారు. కలెక్టరు నుండి

తహసిల్దారుకురావాలి; తహసిల్దారు సాక్ష్యం సేకరించాలి. నిజంగా కాలిపోయిందా, లేదా? అని. దగులబడినట్లు తెలిసినాకూడా ఇదంతా జరగాలి చనిపోయినవారికి వెయ్యి రూపాయలు అంటున్నారు. చనిపోయిన తరువాత. వెయ్యిరూపాయిలు యిచ్చినాకూడా లాభం లేదు, వారు బ్రతికి వున్నప్పుడే వారు తమ జీవితాలు సాగించుకునేట్లు, లైఫ్ చక్కగా లీడ్ చేసుకోవడానికి అవకాశాలు కల్పించాలి వాడు కూడా మనిషే అనుకోవాలి. 25 ఏళ్లయింది స్వాతంత్ర్యంవచ్చి, ఎలక్షన్సులోమాత్రం పూరిగుడిశెలు తీసివేసి భవనాల కట్టిస్తాం, బంగళాలు కట్టిస్తాం అని వాగ్దానాలు చేస్తారు ఇందిరమ్మ గరీబి హటావ్ అనే నినాదం యిచ్చింది. ఇందులో యిదికూడా చేర్చి ఒక స్కీముచేసి యీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికి ప్రయత్నించాలని చెబుతున్నాను. వాడు పేదవాడు, ఒక రెండు కోళ్లు పెట్టుకుని, అవి గుడ్లు పెడితే అమ్ముకుని జీవించాలనుకుంటున్నాడు, పశువులను పెంచుకుని, మేకలను పెంచుకుని బ్రతుకువెళ్లచేస్తూవుంటాడు. గరీబిహటావో కార్యక్రమంలో దీనినికూడా చేర్చి పేదవారికి గుడిశెలుకాలిపోయిన వారి జీవితం ఎందుకూ కొరకుండా నానా కష్టాలూపడే విధంగా యింకా చేయకుండా, వారికి ఇళ్లుకట్టించి యిచ్చే కార్యక్రమాన్ని టేకప్ చేయవలసినదిగా కోరుతున్నాను. పక్కా బిల్డింగ్సుకట్టాలి. మనుషులంటే మట్టిఅనుకోకూడదు. మనుషులంటే రక్తమాంసాలతో వున్న ప్రజలుగా ప్రభుత్వం భావించి చెప్పేదొకటి, చేసేదొకటిగా కాకుండా వారి కష్టాలను నిజంగా తీర్చడానికి ప్రయత్నించాలి. అట్లాగే, వరదలు, తుఫాను బాధితులకువలె లోన్సు కూడా వీరికి యివ్వాలి. ఇంటరెస్టులేకుండా లోన్సు యివ్వాలి. పేదవాడు యింటినెనుకూడా కట్టగలననుకోవడం పొరపాటు మనం పెద్ద పెద్ద భవనాల్లో వుంటాము, మనకు మనిషికొక డ్రాయింగ్ రూం కావాలి. ఫర్నిచర్ కావాలి, ఫాన్సు లేనిదే యీ కాలంలో మనం బ్రతకలేము. వాళ్లు పూరిగుడిశెలో వుంటున్నారు. కష్టపడి, వాడి చెమటతో, రక్తమంతా నీళ్లుగాచేసి, మనం ఆనందగా, సంతోషంగా ఉంటాము, మనకు పెద్ద పెద్ద భవనాలు కావాలి, అందులో ఫర్నిచర్ కావాలి, కార్పెట్లుకావాలి. మనం పట్టుపరుపులపై పడుకుంటే వాడు కనీసం గొంగడిమీదనయినా పడుకునేట్లు చూడాలి. ప్రభుత్వం షెడ్యూల్డుకాస్టువారికి ఎంతో చేస్తున్నాం అని చెబుతున్నది. ఒక్క షెడ్యూల్డు కాస్టువాడయినా బాగుపడ్డాడా? అని నేను అడుగుతున్నాను. ఒక చక్కని యన్సిడెంటు యివ్వమని చెప్పండి. పైసలు యిస్తున్నామంటారు. ఎవరి పైసలు ఇస్తున్నారు. ప్రజలు టాక్సులు యివ్వలేక చచ్చిపోతున్నారు. 50 రూపాయలే అంటే ఎట్లా? అక్కడ సమితి ప్రెసిడెంట్సు వారికి అనుకూలంగా వున్నవారికే ఆ డబ్బు యిస్తారు. లేకపోతే గుడిసె కాలినా కూడా కాలలేదని చెబుతారు. మెజారిటీ వుందని ఎప్పుడూ ఇట్లాగే చేస్తుంటారు. ఒక పేద మనిషిని బ్రతకనివ్వరు. యాజబెస్టాస్ షీట్సు వేసి అయినా గుడిసెలున్నచోట ఇళ్లు కట్టించి యిస్తే బాగుంటుంది. అది ఒక పర్మనెంటు స్ట్రక్చరుగా వుంటుంది. ఆ విధంగా చేయడానికి ప్రభుత్వం పూనుకోవాలని కోరుతూ నేను విరమిస్తున్నాను.

శ్రీ హబీబుల్లా మహల్: అధ్యక్షా, అగ్ని ప్రమాదమనేది మన రాష్ట్రంలో ఒక తీరని సమస్యగా వున్నది. అగ్ని ప్రమాదాలకు ఒకటికాదు, రెండుకాదు, అనేక కారణాలున్నాయి. అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ఆ విక్టిమ్స్ రూయిన్

కావడం జరుగుతోంది. వారికి ఏ విధంగా సత్వర సహాయం చేయాలో గౌరవ సభ్యులు పలువిధాలు చెప్పారు. మన ప్రభుత్వంలో అన్ని శాఖలూ విభాగాలుగా అభివృద్ధి చెందాయి. ఒక్క ఫైర్ సర్వీస్ డిపార్టుమెంటు మాత్రం యిదివరకు ఎట్లా వున్నదో యిప్పటికీ అట్లాగే వున్నది. క్రొత్తగా ఫైర్ స్టేషను ఓపెన్ చేయాలంటే డబ్బు లేదనడం, ఆలోచిస్తామని చెప్పడమే జరుగుతోంది. అతివృష్టి వచ్చినప్పుడు గోదావరి కృష్ణా డెల్టాలలో వరదలు సంభవించి పంటలు, పశువులు, ఇండ్లమీద — కొన్ని లక్షల రూపాయల నష్టం రావడం జరుగుతున్నది. అనావృష్టి వచ్చినప్పుడు రాయలసీమ ప్రాంతములో పశువులకు గడ్డిలేక, పంటలులేక, తిండిలేక అలమటిస్తున్న విషయం కూడా మనకు తెలుసు కానీ, ప్రభుత్వం డబ్బు లేదని వూరకుంటున్నదా? లేదు. ఎట్లాగైనా సెంట్రల్ గవర్నమెంటు నుంచి గ్రాంట్సు తెప్పించిగాని, మన ప్రభుత్వం వేరే విధంగా ఏర్పాటుచేసిగానీ లక్షల, కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరుగుతున్నది. ప్రజానీకాన్ని ఆదుకొంటూనే వున్నారు. ఏవో పనులు చేస్తున్నారు. మన ప్రజలలో 80 పర్సెంటు వెనుకబడివున్నారు, 75 పర్సెంటు మంది పూరిండ్లలో వున్నారు. ప్రభుత్వం డబ్బులేదనడం బాగుండదు సెంట్రల్ గవర్నమెంటునుంచి గ్రాంట్సు తెప్పించి అయినా ప్రతి తాలూకాలోనూ దా ఫైర్ స్టేషను ప్రారంభించాలని మనవిచేస్తున్నాను. ఈ సమాజంలో ప్రతి మానవునికీ ఉండడానికి ఇల్లు. తినడానికి తిండి, గుడ్డ ఎంతో అవసరం. దానికోసం ప్రభుత్వం కృషిచేస్తోంది. కాంగ్రెసు పార్టీ సిద్ధాంతాలలో, ఎలక్షను మానిఫెస్టోలోకూడా దరిద్రం నిర్మూలించాలని గరీబీ హటావో అని చెప్పడం జరిగింది ప్రజానీకంలో వెనుకబడినవారికి, ఆర్థికంగా నిస్సహాయులుగా వున్నవారికి కనీసం యిండ్లు కాలిపోయినప్పుడైనా సత్వర సహాయం చేయడం ప్రభుత్వంయొక్క ముఖ్యధర్మంగా ఉండాలి. ఇండ్లు కాలిపోయినవారికి ప్రభుత్వం రు. 50 లు యివ్వడం జరుగుతోంది. ఆ 50 రూపాయలతో వారు ఆ యిల్లు ఎట్లా కట్టుకోవాలి, పోయిన సొత్తు ఎట్లా సంపాదించుకోవాలి అనేది అర్థం కావడంలేదు. అందువల్ల ఒక్కొక్క కుటుంబానికి ప్రభుత్వం కనీసం 200 రూపాయలైనా సహాయం చేయాలని మనవిచేస్తున్నాను. దొంగతనం జరిగితే పోయిన వస్తువులు కొన్ని సంవత్సరాలలో అయినా సంపాదించుకోవచ్చు కానీ ఇల్లు కాలిపోతే వారు అప్పుడే తల్లికి పుట్టినవారుగా తయారవుతారు. ఈశ్వరీబాయిగారు ఏదో చెప్పారు. ప్రజానీకానికి యీ ప్రభుత్వంపైన, కాంగ్రెసుపైన విశ్వాసం వుండే కాంగ్రెసును అఖండ విజయంతో గెలిపించారు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—ప్రజానీకానికి ప్రభుత్వంపైన చాలా ప్రేమ వున్నది. అందుకే వారికి కల్లు పోసి అక్కడే వుండండి అంటుంది ప్రభుత్వం.

శ్రీ హబీబుల్లా మహల్ :—ప్రభుత్వం వారికోసం చేసినది వారికి తెలుసు కాబట్టి ప్రభుత్వంపైన, పార్టీపైన విశ్వాసం వుంచుతున్నారు. రాయలసీమలో కడప జిల్లాలో మూడు ఫైర్ స్టేషన్సు మాత్రమే ఉన్నాయి. ఒకటి, కడప, రెండు, ప్రొద్దుటూరు మూడు జమ్మలమడుగు. ఎన్నో తాలూకాలున్నాయి. ప్రతి తాలూకా వారూ ఒక ఫైర్ స్టేషను కావాలంటున్నారు. పంచాయతీ రాజ్ చట్ట ప్రకారమే ఏ పంచాయతీ వారైనా ముందుకు వచ్చి తమ ప్రాంతములో ఫైర్ స్టేషను నిర్మాణానికి

ఆర్థికంగా సహాయపడతామంటే ప్రభుత్వం కూడా తప్పకుండా సహాయం చేస్తుందని మెమోలు జి. ఓలు కూడా యివ్వడం జరిగింది. పంచాయతీ సమితులవారు ఆ విధంగా సహాయం చేస్తామని డైరెక్టర్ ఆఫ్ ఫైర్ సర్వీసెస్‌కు తెలిపితే క్రొత్తగా ఫైర్ స్టేషన్సు ఓపెన్ చేయకూడదని ప్రభుత్వ ఆర్డర్సు వున్నాయి, కాబట్టి చేయడానికి వీలు లేదు అని జవాబులు యివ్వడం జరుగుతున్నది. రాయచోటి తాలూకా వెనుకబడిన ప్రాంతం. అక్కడ 90 పర్సెంటు పూరిండ్లు వున్నాయి. ప్రతి సంవత్సరం ప్రతి నెలా ఫైర్ యాక్సిడెంట్సు జరుగుతూ వుంటాయి. అక్కడ ఫైర్ స్టేషను ఓపెను చేయడానికి రాయచోటి పంచాయతీవారు ముందుకు వచ్చి కావలసిన ఆర్థిక సహాయం చేస్తాము. బిల్డింగ్సు కట్టిస్తాము అని డైరెక్టరుగారికి పంపిస్తే వారు ఓపెను చేయడానికి వీలులేదని ప్రభుత్వం ఆర్డరు ఉందని చెప్పారు. ప్రభుత్వం అటువంటి ఆర్డరును సడలించి ఏ పంచాయతీవారైనా ముందుకువచ్చి కావాలన్నప్పుడు తప్పకుండా ప్రభుత్వం కూడా సహాయం చేయవలసిందని మనవిచేస్తున్నాను. ప్రభుత్వం వారు సానుభూతితో పరిశీలించి ఎక్కువగా ఫైర్ స్టేషన్సు ఓపెను చేసి ప్రజానీకాన్ని ఆదుకోవాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎస్. నారాయణరెడ్డి :— అధ్యక్షా, అగ్ని ప్రమాదాలు మార్చి, ఏప్రెలు, మే నెలల్లో ఎక్కువగా జరుగుతూంటాయి. అగ్నిసూచక కేంద్రాలు ఎక్కడ ఉన్నాయో ప్రజలకు తెలిసేట్లు ప్రచారం ఈ మూడు నెలల కాలమైనా చేయడం అవసరం. ఎండాకాలం వచ్చింది. అగ్ని ప్రమాదాలు జరుగవచ్చును. ప్రజలు హెచ్చరికతో ఉండవలసింది. ఫలానా జాగ్రత్తలు తీసుకోవలసింది—ఈ విధంగా కొంత ప్రచారం చేస్తే కరపత్రాల ద్వారా కాని మరొక విధంగా కాని, కొంత ప్రయోజనం ఉంటుంది. ఈ విధంగా ప్రచారం చేయడానికి వేరే డిపార్టుమెంటు పెట్టాలని నేను అనడం లేదు. ఈ డిపార్టుమెంటు వారికి అగ్ని ప్రమాదాలు జరిగే కాలంలోనే ఎక్కువ పని ఉంటుంది. మిగతా సమయాల్లో ఎక్కువ పని ఉండదు. కనుక డిపార్టుమెంటు వారి చేతనే ఈ విధమైన ప్రచారం చేయించవచ్చును. ఇండ్లు కాలిపోయిన వారికి ప్రతి ఒక్కరికి ఉచితంగా ఇల్లు కట్టించి ఇవ్వాలంటే సాధ్యంకాదు. హరిజనులకు గిరిజనులకు శాంక్షన్ చేసినట్లుగానే, రూ. 1,800 లు రేటున అగ్ని ప్రమాదాలకు గురైన వారికి ఇండ్లు కట్టుకోడానికి శాంక్షన్ చేస్తే బాగుంటుంది. ఇప్పుడు ఇండ్లు కాలిపోయిన వారికి మాత్రమే రూ. 50 లు సహాయం చేస్తున్నారు. గడ్డి వాములు కాలిపోతాయి. పశువుల మేత పోతూంటుంది. పశువుల మేత దొరకడం చాలా కష్టం. ఏ విధంగా అగ్ని ప్రమాదానికి గురై నష్టపడిన వారికి ఏ విధంగా సహకారం చేస్తారో, గడ్డి వాములు కాలిపోయి నష్టపడిన వారికి అదే విధంగా సహాయం చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. అగ్ని సూచక దళ కేంద్రాలు ఎక్కువగా పెట్టడానికి డబ్బు లేదనవచ్చును. అన్నిచోట్ల పెట్టడానికి వీలు లేకపోవచ్చును. కొన్నిచోట్ల రెండు ఫైర్ ఇంజన్సు ఉంటాయి. ఈ మూడు నెలల కాలంలో ఎక్కడ రెండు ఫైర్ ఇంజన్స్ ఉంటాయో అందులో ఒకటి దగ్గర కేంద్రానికి ట్రాన్స్‌పోర్టు చేస్తే ఆ ఏరియాలో అగ్ని ప్రమాదం సంభవిస్తే మరొకటి కావాలంటే దానిని తెప్పించుకుని రెండింటితో పని చేయించుకోవచ్చును. ఒక ఇంజన్ రెడీగా ఉంటే పని చేయడానికి అవకాశం ఉంటుంది. రెండు ఇంజన్లు ఉన్నచోట

సమీప కేంద్రానికి మరొకటి సర్వీసుకి పిలుపు ఇస్తే బాగుంటుంది. మా నియోజక వర్గం పెనుకొండ ఎన్నికల సమయంలో 29 ఫిబ్రవరి నాడు ఒక అగ్ని ప్రమాదం సంభవించింది 15 రోజుల తరువాత మరల ప్రమాదం సంభవించింది. పందివర్తి అనే చోట గడ్డి వాములు తగలబడ్డాయి. వారికి కూడా సహాయం అందచేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎస్. వెంకట్రాపు :—అధ్యక్షా, అగ్ని ప్రమాదాలు సాధారణంగా హరిజన వాడలలో ఎక్కువగా సంభవిస్తూంటాయి. హరిజన వాడలు ఎక్కువగా క్రిక్కిరిసి ఉంటాయి. స్థలం చాలక ఒక దాని ప్రక్క ఒకటి గుడిసెలు వేసుకుని ఉంటారు. ఇండ్ల స్థలాలకై ఎంతకాలం వారు ప్రయత్నం చేసినా జరగడం లేదు. పందుల మాదిరి గుడిసెలలో ఉండడమే తప్ప మానవులుగా బ్రతికే పరిస్థితి వారికి లేదు. అందువల్ల అగ్ని ప్రమాదాలకు హెచ్చుగా గురి అయేవి హరిజన వాడలు. వెనుకబడిన జాతుల వారు కూడా ఉన్నారనుకోండి. ప్రభుత్వంవారు దయతో అనేకమైన సహాయ కార్యక్రమాలు చేస్తున్నారు. ప్రభుత్వం కంటె ముందుగా రోటరీ క్లబ్ వారు, రామకృష్ణ మిషన్ వారు, లైన్స్ క్లబ్ వారు, ఇటువంటి సేవా సంస్థలు ముందుకు వస్తున్నాయే కాని ప్రభుత్వం ముందుగా రావడం లేదు. ఇటువంటి ఫిలాంత్రఫిక్ సంస్థలు చొరవ తీసుకుని ముందుకు వచ్చిన తరువాతనే ప్రభుత్వం వస్తున్నది. వారి ద్వారానే ముందుగా తిండి, బట్టలు, మందులు వంటి రిలీఫ్ మెజర్స్ ముందు అందుతున్నాయి. ప్రమాదం సంభవించిన తరువాత ఇచ్చే రిలీఫ్ ఎంతవరకు సరిపోతుందనేది తరువాత విషయం. రూ. 50 లు అంటున్నారు. రూ. 30 లు టింబరుకు అంటున్నారు. తక్కువగా పన్ను చెల్లించడానికి కూడా కొంతవరకు కలెక్టరుగారి అనుమతి ప్రకారం చేస్తున్నాం అంటున్నారు. ఇది సరిపోకపోవడం విషయం అట్లా ఉండగా, పంచేటప్పుడు స్థానికమైన ఉద్యోగులు అవకతవకలు అనేకం చేస్తున్నారు. రూ. 50 లలో రూ. 30 లు కూడా వారికి ముట్టకుండా ఉంది. ముష్టిలో వీరముష్టి అన్నట్లు స్థానిక ఉద్యోగులు కొంత తినేస్తున్నారు. వారికి ఇచ్చే రూ. 50 లైనా సరాసరి స్థానికోద్యోగుల ద్వారా విక్టిమ్స్‌కు అందేట్లు చేయాలని కోరుతున్నాను. హరిజనులకు ఉండే ఇబ్బందులు ఎప్పుడూ ఉండేవే. ప్రతి సంవత్సరం జరుగుతూండేవే. రాష్ట్ర మొత్తంమీద అగ్ని ప్రమాదాల గురించి చదువుతూనే ఉంటాము. ఇదంతా రికరింగ్ ఎక్స్‌పెండిచర్ కనుక నా స్వంత అభిప్రాయం ఏమిటంటే—హరిజనులకు వెనుకబడిన వారికి కాలనీలు ఏర్పాటు చేసి అందులో వారిని ప్రవేశపెట్టి ఇటువంటి యాక్సిడెంట్స్ రాకుండా చేస్తే బాగుంటుంది. ప్రమాదం సంభవించిన తరువాత కోలుకోడం చాలా కష్టం. కూడు, గుడ్డ లేకపోవడమే కాక కూలి కూడా దొరకని కారణంచేత నానా ఇబ్బందులు పడుతూంటారు. అటువంటప్పుడు వారికి వెంటనే సహాయ కార్యక్రమాలతోపాటు పనులు కల్పించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తే చాలావరకు బాగుంటుందని అనుకుంటున్నాను. ఫైర్ ఇన్‌స్యూరెన్స్ పద్ధతి పేద ప్రజల ఇండ్లకు ఏమైనా వర్తింపచేట్లు చేయవచ్చునేమో ఆలోచించి వారికి ఫైర్ ఇన్‌స్యూరెన్సు ద్వారా తగిన సహాయం చేస్తే చాలావరకు హరిజనులకు వెనుకబడిన తరగతులకు లాభసాటిగా ఉంటుందని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. కోటయ్య (సంతనూతలపాడు) :— అధ్యక్షా, ఒంగోలు జిల్లా ప్రకాశం జిల్లాగా నూతనంగా ఏర్పడినది. పూర్వం ఒంగోలు, చీరాలలో మాత్రమే అగ్నిమాపక కేంద్రాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ మాదిరిగానే ప్రకాశం జిల్లా భౌగోళికంగా మూడు ముక్కలతో ఏర్పడినది. వైశాల్యాన్ని, పెరిగే జనాభాను దృష్టిలో పెట్టుకుని ఆ జిల్లాలో రానున్న కాలంలో హెచ్చుగా అగ్నిమాపక కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. విదేశ మారక ద్రవ్యం సంపాదించిపెట్టే పొగాకు పరిశ్రమకు టంగుటూరు కేంద్రం. అక్కడ అనేక పొగాకు కంపెనీలున్నాయి. అనేక లక్షలాది కార్మికుల గుడిసెలు ఆ ప్రాంతంలో ఉన్నాయి కనుక ఆ ప్రాంతంలో ఒక అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. అగ్ని బాధితులకు ఇప్పుడు చేస్తున్న సహాయం చాలా స్వల్పమైనది. కూలినాలి చేసుకుని జీవించే పేదవారు వారంతట వారే కొంత నిధిని ఏర్పాటు చేసుకుని నూతనంగా గృహం నిర్మించుకోవాలంటే కష్టసాధ్యం. కనుక వారికి కనీసం రూ. 100 లైనా సహాయం ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ప్రస్తుతం ఇస్తున్న రూ. 50 లైనా బ్రిటిషు వారు ఏర్పాటు చేసిన యంత్రాంగం ద్వారా ఇస్తున్నారు. దానివల్ల చాలా జాప్యం జరుగుతోంది. అధికార వికేంద్రీకరణ అమలులో ఉన్న ఈ రోజులలో పంచాయతీ సమితుల ద్వారా రూ. 100 ల సహాయాన్ని సత్వరంగా అందచేయాలని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను, అగ్ని ప్రమాదంలో చనిపోయిన వారికి పేద, ధనికుడు అనే భేదం లేకుండా చిన్న పెద్ద అనే తేడా చూడక ప్రతివానికి రూ. 1,000 లు చొప్పున అందించే ఏర్పాటు చేయాలి. అంతే కాదు. 1969 సంవత్సరంలో ప్రభుత్వం ఒక మంచి అనుభవం సంపాదించుకున్నది. తుఫానులు వరదలు వచ్చినప్పుడు గుడిసెలు కొట్టుకుపోయిన పేద ప్రజలకు యిండ్లను కట్టించడానికి కాలనీలను ఏర్పాటు చేసినారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పడిన కష్టాన్ని కేంద్రానికి విన్నవించుకొనగా సహాయం వచ్చింది. అదే విధముగా అగ్నిమాపక నిధిని ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. ప్రమాదం సంభవించిన తరువాత పునర్నిర్మించడానికి కనీసం ఒక కోటి రూపాయలతో ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయవలసినదిగా ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. రైతుల ధాన్యం కూడా తగులబడిపోయినందువల్ల సామాన్య రైతులు అల్లాడిపోతున్నారు. ఈ సందర్భంలో లారీగాని బస్సుగాని ఫైరు యాక్సిడెంటుకు గురియైనప్పుడు ఎల్. ఐ. సి. ద్వారా రక్షణ యిస్తున్నది గాని రైతులకు అలాంటి సదుపాయం లేని పద్ధతిలో ఉన్నారు. సన్నకారు రైతులకు జీవిత భీమా చేసి వారికి రక్షణ కల్పించవలసినదిగా ప్రభుత్వాన్ని ప్రార్థిస్తున్నాను... ....అగ్నిప్రమాదాలు సాధారణంగా హరిజనుల యిండ్లకు, గిరిజనుల యిండ్లకు, ఎక్కువగా సంభవిస్తున్నాయి. ప్రభుత్వం వారికి నివాస గృహాల విషయంలో సత్వరంగా చురుకుగా ఎక్కువ నిధులను కేటాయించి యిండ్లు కట్టాలి. దూరదూరంగా యిండ్లను కడితే తాత్కాలికంగా వెంటనే నివారించడానికి వారికి వీలవుతుంది; అగ్నిప్రమాదం జరగడానికి కూడా అవకాశాలు తక్కువగా ఉంటాయి. మాది ప్రకాశం జిల్లాగా ఏర్పాటు చేసిన మెట్ట ప్రాంతం అని ముఖ్యమంత్రిగారికి తెలుసును, వారు బంగ్లాదేశ్ నిధిని సేకరించారు. 21 జిల్లాలలో భౌగోళికంగా గాని ఆర్థికంగా గాని చాలా వెనుకబడినది మా జిల్లా. దానిని వారు ఒక కంట కని పెట్టాలి. టంగుటూరుకు ఒక నూతన అగ్నిమాపక దళాన్ని ఏర్పాటు చేయాలని

మనవి చేస్తూ అధ్యక్షులవారు నాకీఅవకాశం యిచ్చినందుకు కృతజ్ఞత తెలియచేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. బసప్ప (ఉరవకొండ) :—అధ్యక్షా, ఈ విషయం పైన చాలా సమగ్రంగా చర్చలో సభ్యులు పాల్గొన్నారు. అయితే అగ్ని జ్వాలలకు పల్లెటూర్లలో గుడిశలు యిండ్లు తగులబడడమే కాకుండా, గ్రామాలలో పశుగ్రాసానికి అవసరమైన వాములు ఎక్కువగా కాలిపోతున్నాయి. రైతులకు అవసరమైన ఎద్దులకు మేతకు చాలా కరువుగా ఉంది. వ్యాపార పంటలు ఎక్కువ వేసినందువల్ల ధాన్యం తక్కువ అయిపోయింది. అందుచేత పశుగ్రాసం తక్కువగా ఉన్నది. ప్రతి సంవత్సరం కొన్ని లక్షల రూపాయల పశుగ్రాసం అగ్నిచేత కాలిపోయి నష్టం కలిగింది. మా ప్రాంతంలో ఈ నష్టాన్ని భర్తీచేయడానికి ప్రయత్నిం నిధిని వసూలు చేసినప్పటికి వాముల కొఱతవల్ల పశుగ్రాసం చేకూర్చడానికి చాలా కష్టంగా ఉంది. మా ప్రాంతం నీరులేని కరువుప్రాంతం త్రాగడానికి నీరు లేదు. అందుచేత అగ్నిప్రమాదం సంభవించినప్పుడు గడ్డివాములకు ఆర్పడం చాలా కష్టం అయింది. ఎన్నికల సమయంలో ఒక ఊరిలో నేను చూస్తుండగానే బ్రహ్మాండమైన అగ్నిప్రమాదం జరిగింది. దూరంనుంచి అగ్నిమాపకదళం రావడానికి ఆలస్యం అయింది, అందుచేత ఆర్పడం వీలుకాలేదు. చూస్తూచూస్తూ ఉండగా 20 వేల రూపాయలు వేసి ధాన్యం, గడ్డి పూర్తిగా కాలిపోయింది. 20—30 మైళ్ళ దూరంనుండి అగ్నిమాపకవాహనాన్ని తీసుకువచ్చే ప్రయత్నం జరగలేదు. అందుచేత కాన్‌స్టిట్యుయన్సీకి ఒక అగ్నిమాపక కేంద్రాన్ని యేర్పాటుచేస్తే కొంతవరకు ఉపయోగకరంగా ఉంటుంది. అగ్నిబాధకు గురి అయినవారికి కేటాయించినమొత్తం చాలా స్వల్పం జరిగిన నష్టాన్ని లెక్కవేసి తగినంత పరిహారం యివ్వాలి. ఎంత బీదవాని యిల్లు కాలిపోయినా రెండు మూడు వేల రూపాయల నష్టం జరుగుతుంది. అందుచేత 50 రూపాయలు యివ్వటం చాలదు. ఏదయినా ఫండు ఏర్పాటుచేసి దానిద్వారా జరిగిన నష్టాన్ని కొంతవరకయినా సహాయంచేస్తే బాగుంటుంది. ప్రతి నియోజకవర్గానికి ఒక అగ్నిమాపకదళాన్ని ఏర్పాటు చేయాలని ఆ విధముగా ఆర్పడానికి ప్రయత్నం చేయాలని మనవిచేస్తూ శలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఎ. వెంకటరెడ్డి (అనంతపూర్) :—అధ్యక్షా, గౌరవసభ్యులు తమ నియోజకవర్గాలలోని ఫయిర్ యాక్సిడెంట్స్ గురించి స్పష్టంగా చెప్పినారు. ఇప్పటికే కాలం కొద్దిగా ఉన్నందున రెండు విషయాలు చెప్పి ముగిస్తాను. అనంతపురం జిల్లాలో 9 వ తేదీన 22 వ తేదీన పెద్ద ఫైర్ యాక్సిడెంట్స్ జరిగి హట్స్ కాలిపోవడం జరిగింది. తమకు తెలుసు. హట్స్‌లో ఉన్నవారు బీదవారు, హరిజనులు, గిరిజనులు వెనుకబడినవారు. అనంతపురంలో కమలానగరులో 30 హట్స్ అంటుకొని కంప్లీటుగా కాలిపోయినాయి. హట్ ఒక్కొంటికి 300—400 నష్టం జరిగింది. రాణీనగరులో మునిసిపల్ లాండ్‌లో 470 మంది కూలినాలి చేసుకునే హరిజనులు గిరిజనులు వెనుకబడినవారు హట్స్ వేసుకొని కాపురం చేస్తున్నారు. 22 వ తేదీనాడు ఒక స్త్రీ అజాగ్రత్తవల్ల హట్ అంటుకొని తరువాత 300 హట్స్ కంప్లీటుగా కాలిపోవడం జరిగింది. 100 హట్స్ అక్కడ వున్న ప్రజలు ప్రయత్నంచేసి కాపాడగలిగినారు.

వారికి 50 రూపాయలు ఇచ్చే సహాయం చాలదు. దానిని బ్రిటిషుకాలంలో ఏర్పాటు చేసినారు. ఇప్పుడు దానిని వంద రూపాయలకు పెంచవలసినదిగా ప్రభుత్వానికి విన్నవిస్తున్నాను. కనీసము రు. 100 లు యిస్తే కొంత రిలీఫ్ వుంటుందేమో అదనముగా ఇంకొక రూ. 50 లు యివ్వాలని ముఖ్యమంత్రిగారికి మనవిచేస్తున్నాను. యల్ ఐ సి సహాయముతో 10 కోట్ల రూపాయల గృహనిర్మాణానికి పథకాన్ని ప్రభుత్వము చేపట్టినది. ఇల్లు కాలినవారికికూడా ఈ పథకాన్ని అమలుపరిస్తే వారికి ప్రభుత్వము ఎంతో సహాయము చేసినట్లు అవుతుంది. ఈ గృహనిర్మాణ పథకము అనంతపురము పట్టణములోకూడ అమలుపరుస్తారని ఆశిస్తూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె. కె. వి యస్. రాజు (ఎలమంచిలి):—అధ్యక్షా, విశాఖపట్టణము, శ్రీకాకుళం జిల్లా వెనుకపడిన ప్రాంతాలలో కమ్మల ఇండ్లే ఎక్కువగా వున్నవి పెంకుటిళ్లు చాల తక్కువ. ప్రతి సంవత్సరం వేసవికాలంలో అగ్నిప్రమాదాలు సంభవిస్తూ వుంటాయి. ఇల్లు పోయినవారికి రూ. 50 లు సహాయము అని ఒక ప్లాటు రేటు గవర్నమెంటులో వుంది. అది మంచి విధానము కాదు. 1000 తాటాకు వున్న ఇంటికి రూ 50 లు. 4, 5 వేల తాటాకు వున్న యింటికి రూ 50 లే అంటే ఎట్లా సరిపోతుందో ఆలోచించాలి. తాటాకు 100 కి 8 రూ. కిమ్మతు వుంది 1,000 తాటాకుతో గుడిసె వేసుకొనడానికి రూ. 50 లు చాలదు ఏదో ఒక ఐటమ్ ఎక్స్పెండిచరు గుమ్మాలో, తలుపులో, లేక తాటాకో వెదురో తీసుకొని ప్రభుత్వము సహాయము చేయాలని కోరుచున్నాను రూ 50 ల సహాయము అంటే కూలిఖర్చులు కూడా రావు. అది సహాయము అనిపించుకోదు. అందువల్ల ఏదో ఒక ఐటమ్ ఖర్చును ప్రభుత్వము సహాయము చేసేటట్లు పునర్వ్యవస్థీకరించాలని మనవిచేస్తున్నాను. ఇం ఆఫీసర్ల అజాగ్రత్త చాల హెచ్చుగా వుంది. ఎలమంచిలి హెడ్క్వార్టర్సులో ఒక బ్రాహ్మణ కుటుంబమునకు వారి తాతగారి టైమునుంచి 30 యకరాల మాగాణి భూమి వుండేది. దానధర్మాలు చేయడమువల్ల ఈనాడు సెంటు భూమి లేని పరిస్థితి యేర్పడింది. వారి యిల్లు కాలిపోతే ఈనాడు గవర్నమెంటును సహాయము అర్థించవలసి వచ్చినది అటువంటివారికి సహాయము చేయవలసిన పరిస్థితిలో యన్. జి. ఓ. ల స్ట్రయిక్ టైములో మునసబు, కరణాలు పంపిన రిపోర్టు పోయింది అన్నారు. ఆ తరువాత ఏమైనా సహాయము చేద్దామూఅంటే కాలదోషము పట్టింది, ఇప్పుడు ఏమి రిలీఫ్ వస్తుందని క్వశ్చన్ చేశారు. మొత్తముమీద వారికి రిలీఫు యివ్వడము మానివేశారు. ఇది ఎంత శోచనీయమైన విషయమో ఆలోచించండి. కాకపాకులో బెస్తవారి ఇండ్లు 12 కాలిపోతే 2 నెలలవరకు ఎంక్వయిరి జరిగి పేమెంటు జరగలేదు. మరల ఎంక్వయిరీ చేస్తే ఆ రిపోర్టు ఆర్ ఐ. దగ్గర పెండింగ్లో వుందనిచెప్పి 3 నెలలతరువాత గవర్నమెంటు సహాయాన్ని వారికి అందించగలిగారు. యాక్సిడెంటు జరిగినపుడు స్థానికాధికారులు అజాగ్రతగా వుంటే, పట్టించుకోకుండా వుండే, ఎవరైనా అడిగితే కాలదోషము పట్టింది, లేటు అయినది. సరియైన రిపోర్టు రాలేదు అని తప్పించుకొనే విధానాలను చెక్చేసి అజాగ్రత్త, అక్రమాలు జరగకుండా కట్టుదిట్టాలు చేయాలని మనవిచేస్తున్నాను. బిల్డింగ్ సొసైటీలు పట్టణాలకే పరిమితమై వున్నవి. ప్రతిపల్లెకు సొసైటీ ఏర్పాటుచేయడానికి అవకాశములేకపోతే గ్రూప్ ఆఫ్

విలేజెస్ 10, 12 విలేజెస్‌ని తీసుకొని ఆ గ్రూపులో ఒక సొసైటీని కాన్‌స్టిట్యూట్ చేసి దానిద్వారా సన్నకారు రైతాంగానికి కొంతమందికి పెంకుటిళ్లు కట్టుకొనే అవకాశం కలుగచేస్తే బాగుంటుంది. హరిజనవాడలలోవున్న గుడిసెలు ప్రతిసంవత్సరము తగులబడిపోయే అవకాశములేకుండా అస్బెస్టాస్ రేకులతో వేసి అయినా హరిజన కాలనీలను కట్టించే ప్రయత్నము చేయాలని మనవిచేస్తున్నాను. 2, 3 ఎకరాలు వున్న సన్నకారు రైతుల విషయములో 10, 12 గ్రామాలను గ్రూపుక్రింద చేసి బిల్డింగ్ సొసైటీని కాన్‌స్టిట్యూటు చేసి ఆ సొసైటీద్వారా ధనసహాయము అప్పుగా యిస్తే తాటాకు ఇండ్లు పెంకుటిళ్లు అయి, ఈ అగ్నిప్రమాదాలకు గురికాకుండా వుండే పరిస్థితి కలుగుతుంది. అటువంటి సౌకర్యాన్నిగురించి ఆలోచించాలని మనవిచేస్తున్నాను.

శ్రీ జె. దామోదరరావు (బుగ్గారాం) :—అధ్యక్షా, అగ్నిప్రమాదాలకు గురయ్యే పేదప్రజలపయిన ప్రభుత్వమువారు చాల నిర్లక్ష్యాన్ని చూపుతున్నారనడములో అతిశయోక్తి ఏమీలేదు. సర్వము దగ్ధమైపోయిన పేదవారికి ప్రభుత్వము యిస్తున్న సహాయము రు 50లు అది దేనికికూడ సరిపోదు. రామరాజ్యములోనే 50 రు.లకు ఇల్లు అవుతుందనే విశ్వాసములేదు. ఇప్పుడు యిస్తున్న ఈ ప్రభుత్వాలకు విశ్వాసం వుందేమో మాకుతెలియదు. దేవునికే దయలేక ఇల్లు కాలిన పరిస్థితిలో ఈ ప్రభుత్వానికి రైతులపట్ల దయ ఎట్లావస్తుందనేది ఉంది. ఇండ్లు కాలినవారి విషయములో ప్రభుత్వానికి దయవుండాలి. అటువంటివారికి ప్రభుత్వ అండ ఉండాలి అనేది మా ఆశ. ఆశయము. 71-72లో జగిత్యాల తాలూకాలో 37 అగ్నిప్రమాదాలు జరిగి 256 ఇండ్లు తగులబడిపోయినవి. జైన గ్రామములో 92 ఇండ్లు కాలిపోయినవి. అంటే గ్రామములో నాలుగవభాగము అగ్నిప్రమాదానికి గురిఅయినది. వాడకువాడ కాలిపోతే ఇంటికి 50 రూ.లు యిస్తే ఏమిఅవుతుంది? పూర్తిగా ఇల్లు కట్టించి యిచ్చేఅవకాశము లేకపోయినా కొంతవరకు ఋణరూపములో అయినా డబ్బు సహాయము చేసి ఇండ్లు కట్టుకొనే ఏర్పాటుచేయాలని మనవిచేస్తున్నాను. అట్లాచేస్తే ఉండటానికి నీడ కల్పించి రిలీఫ్ యిచ్చినట్లు అవుతుంది. తాలూకా హెడ్‌క్వార్టర్సు జగిత్యాలలో ఒకసారి 19 గుడిసెలు కాలిపోవడము జరిగింది. అక్కడ ఫైరు స్టేషను ఉండిఉంటే ఈ ప్రమాదము అంతపెద్దగా జరిగిఉండేదికాదు. తాలూకా హెడ్‌క్వార్టర్సులో అయినా ఫైరు ఇంజను ఉండటము తప్పనిసరి అని మనవిచేస్తున్నాను. బలహీనవర్గాలవారు ఒక ఇల్లు కట్టుకోడానికి 1,800 -100 మొత్తము 1,900 రూ.లు యిస్తున్నారు. ఇల్లు కాలిపోతే 50 రూ.లు ఇవ్వడము ఏమి సమంజసమో విచారించాలి. నష్టపరిహారము క్రింద 250 రు.లు యివ్వాలి. ఋణ రూపములో సహాయముచేసి తిరిగి రాబట్టు కొంటే మంచిది. దానివల్ల మనము వారికి ఆశ్రయము కల్గించినవారమవుతాము. కనీస రక్షణ యిచ్చినవారమవుతాము అని మనవిచేస్తున్నాను.

శ్రీ వి. సత్యనారాయణ :—అధ్యక్షా, అగ్నిబాధితులకు సహాయము విషయంలో ప్రస్తుతము ప్రభుత్వము చేస్తున్న సహకారము చాలదు. పెంచాలి అనడములో హౌస్ మొత్తము ఏకగ్రీవమైన అభిప్రాయాన్ని వ్యక్తీకరించడము జరిగింది. ప్రభుత్వము ఇస్తున్న రూ. 50 లు పెంచడమనేది న్యాయసమ్మతము అని సభ్యుల అభిప్రాయము ప్రకారము ఋజువుఅయినది. ఎంత పెంచాలనేది ఉంది.

ఎంత యిచ్చినా పోయిన నష్టమును తీర్చలేము. ఒక్కొక కుటుంబానికి రూ. 250 లు యివ్వగలిగినప్పుడు ఒక విధముగా పోయిన గుడిసెకు ఆకు, గడలు చేర్చుకోవటానికి వీలుపడుతుంది. దానికంటే ముఖ్యంగా – డబ్బు రూ. 200 ఇవ్వండి, రూ. 250 ఇవ్వండి, రూ. 500 ఇవ్వండి, వాటికంటె ముఖ్యమైనది ప్రమాదం జరిగిన వెంటనే భోజన సమస్య ప్రధానంగా వుంది. అగ్నికి ఆహుతులైన వారికి అక్కడ దాతలు ఎవరైనా వుంటే భోజనం పెడతారు. కాని అగ్ని ప్రమాదానికి గురి అయిన వారు ఇతరుల మీద ఆధారపడకుండా మూడు రోజులైనా భోజనం ఏర్పాటు చేసే విధానం ప్రభుత్వం ఆలోచించకపోతే గ్రామాల్లో చాలా ఇబ్బందులకు గురి అవుతారు. తహసిల్దారు కలెక్టరుకు వ్రాసి, కలెక్టరు నుండి కాగితాలు వచ్చేటప్పటికి ఆలస్యం అవుతుంది. కనుక తహసిల్దారుకు ముందుగా వెంటనే డబ్బు ఇచ్చే అధికారం వుండి వెంటనే వారికి భోజన సదుపాయాలు కూడా కలుగచేసే విధానం వుండాలి. మెట్ట ప్రాంతాలలో ఈ అగ్ని ప్రమాదాలు మరీ ఎక్కువగా జరుగుతూ వుంటాయి కనుక అక్కడ తాలూకాకు రెండు ఫయిర్ స్టేషన్స్ ఏర్పాటు చేసి పల్లపు ప్రాంతాలలో తాలూకాకు ఒక ఫయిర్ స్టేషన్ ఏర్పాటు చేయడం చాలా అవసరమని మనవిచేస్తున్నాను. ఫయిర్ ఇంజన్స్ ఇండ్లు కాలిపోయిన తరువాత గోడలు తడపడం కోసం ఎక్కువగా ఉపయోగపడుతున్నాయి. ఫయిర్ స్టేషన్స్‌లో వుండే వారంతా ఎలర్టుగా వుండి ఇన్ఫర్మేషన్ అందిన తక్షణం బయలుదేరేట్లుగా వుండాలి. ఇక ఇంజన్స్‌తో కూడా వాటర్ ట్యాంక్స్ కొన్నిటిలో వుండవు. ఇంజన్‌లో వున్న నీరు అయిపోగానే 2, 3 మైళ్ళ దూరంలో వున్న చెరువు దగ్గరకు వెళ్ళి నీరు నింపుకు రావాలంటే ఎంతో ఆలస్యం అయి మరికొన్ని ఇండ్లు తగులబడిపోయే ప్రమాదం కూడా వున్నది. కనుక ప్రతి ఇంజనుతో వాటర్ ట్యాంకు తప్పక వుండేట్లు చూడాలి. ఇక, ఇండ్లు కాలి వారు ఏడుస్తుంటే తమ మామూళ్లు ఇస్తే కాని ఫయిర్ ఇంజన్ వాళ్లు వదలరు. కదలరు. గోరు చుట్టపై రోకలి పోటు అన్నట్లు వీరి బాధ మరీ ఎక్కువగా వుంది. ప్రభుత్వం దీని గురించి సీరియస్‌గా ఆలోచించకపోతే అన్యాయాలు, అక్రమాలు, అరికట్టే వీలు వుండదు. ఏ గ్రామం డబ్బు ఇస్తే అక్కడకు ముందు వెడతారు. డబ్బు ఇవ్వలేని చోట్లకు తరువాత వెడతారు. ఈలోగా అక్కడ ఇండ్లన్నీ కాలి ఎక్కువ నష్టం జరుగుతుంది. కనుక దీనిని ముందుగా అరికట్టటానికి ప్రయత్నించాలి. తగులబడిన తరువాత చేసే ఆర్థిక సహాయం విషయం అట్లా వుంచండి. ముందు తగులబడకుండా వుండే విధానాలు ప్రభుత్వం చేపట్టాలి. మనకు స్వరాజ్యం వచ్చి 25 సంవత్సరాలు దాటినా పేదవానికి ఫయిర్ ప్రూఫ్ ఇండ్లు కట్టించలేని స్థితిలో వున్నాము. దానిని ముఖ్య విషయంగా తీసుకొని ఎక్కడ ఫయిర్ యాక్సిడెంట్స్ ఎక్కువగా జరుగుతున్నాయో అక్కడ ఫయిర్ ప్రూఫ్ ఇండ్లు రేకులతో కాని, ఇతర మెటీరియల్‌తో కాని కట్టే స్కీమును ఆలోచించాలి. దానికి డబ్బు కావాలంటే ఎల్. ఐ. సి నుండి తీసుకోవచ్చు, కట్టుకొనేవారికి ఋణాలు ఇవ్వవచ్చు. ఇటువంటి స్కీమును అమలు పరుస్తే తప్ప ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించలేము ప్రధాన మంత్రి ఫండ్ వుంది. అప్పుడప్పుడు ఎమ్.ఎల్.ఏ లు వ్రాస్తే పంపుతూ వుంటారు ప్రభుత్వం వ్రాసి ఆ ఫండ్ నుండి డబ్బు తెచ్చుకోవచ్చు. అంతేగాక చీఫ్ మినిష్టర్ ఫండ్ వుంది. ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు ఉపయోగించటానికి వారికి

సహాయం చేయడానికి ఈ [illegible] మంచిది అనేక సంఘాల వారు ప్రభుత్వ యంత్రాంగాన్ని, పోలీసును, ఇన్‌కమ్‌టాక్స్, సేల్స్‌టాక్స్ వారిద్వారా టిక్కెట్లు అమ్మించుకొని ప్రయోజనం పొందుతున్నారు. అలాగే ప్రభుత్వం ఇటువంటి ప్రమాదాలకు గురి అయిన వారి సహాయం కొరకు రాఫిల్స్ నడిపి కాని, నాటకాల ప్రదర్శనల ద్వారా కాని టికెట్స్ అమ్మించి డబ్బు సమకూర్చి శాశ్వతంగా ఒక ఫండ్ క్రియేట్ చేయాలని కోరుతున్నాను. ఈ ప్రమాదాలు జరుగకుండా వుండటానికి హౌసెస్ కన్‌స్ట్రక్షన్ విషయంలో ఫయిర్ ప్రూఫ్ మెథడ్స్ ఆలోచించాలని కోరుతున్నాను. ప్రతి గ్రామంలోనూ రెవెన్యూ పోరంబోకులు, ప్రభుత్వ భూములు వున్నాయి. ఆ భూములలో వున్న తాడిచెట్ల నుంచి అగ్ని ప్రమాదాలకు గురి అయిన వారికి ఇండ్లు కట్టుకొనేవారికి ఎన్ని తాళ్లు అవసరమైతే అన్నీ ఇచ్చే అధికారం తహసిల్దారుకు ఇవ్వాలి ఎమర్జన్సీ బేసిస్ మీద ఇవన్నీ జరిగాలి కాని ప్రతిదీ పై అధికారుల నుండి రావాలంటే పుణ్యకాలం గడుస్తుంది. మానవతా దృష్టితో సకాలంలో వారికి సహాయం అందేట్లు చేయాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి. వి. నరసింహారావు :—అధ్యక్షా, దీనిపై జరిగిన 2 గంటల చర్చలో 19 మంది గౌరవసభ్యులు మాట్లాడారు. వారు చాలా చక్కని సూచనలు చేశారు. వారికి నా కృతజ్ఞతలు చెప్పుకొంటున్నాను. అగ్ని ప్రమాదాల సందర్భంలో ఇప్పుడున్న పద్ధతి నిర్దిష్టంగా వుందని, లేక ప్రభుత్వం ద్వారా ఇప్పుడు ఇవ్వబడుతున్న సహాయం చాలుతుందని ప్రభుత్వం అనుకోవడం లేదు. ఆ విషయం నేను స్పష్టం చేయదలచుకున్నాను. అయితే ఈ సందర్భంలో తమకు మనవిచేసేది ఏమిటంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అగ్ని ప్రమాదాలకు ఇచ్చే సహాయం 20 నుండి 25 లక్షల మేరకు ప్రతి సంవత్సరం ఖర్చు అవుతున్నది. ఇది నేను చాలా పెద్ద మొత్తం అని అనను కాని చాలా చిన్న మొత్తం అని కూడా చెప్పను ఇప్పుడు 50 రూపాయల చొప్పున అయితేనే 20, 25 లక్షలు ఖర్చు అవుతుంటే 250, 500 రూపాయలు ఇస్తే ప్రపోర్షనేట్‌గా కోటీ కోటిన్నరకు ఆ మొత్తం పెరుగగలదు, అందువల్ల గౌరవ సభ్యులు చేసిన సూచన వెంటనే అంగీకరించడం జరిగితే వెంటనే దానిపై ఖర్చు నాలుగు రెట్లు, అయిదు రెట్లు, ఆరు రెట్లు పెరిగే పరిస్థితి స్పష్టంగా కన్పిస్తున్నది ఇది సాధ్యమయితే చేయవలసిన అవసరముందని నేను అంగీకరిస్తున్నాను. ఈనాడు బలహీన వర్గాలకు సంబంధించిన కార్యక్రమాలు ప్రత్యేక శ్రద్ధతో చేపట్టాలి అనుకొన్నప్పుడు అదనంగా ఖర్చు కూడా వీలైనంత భరించాలి. దాని గురించి ప్రభుత్వం వెనుదీయకూడదని నేనూ అంగీకరిస్తున్నాను. 200, 250, 500 రూపాయలకు పెంచాలంటే ఇట్ ఈజ్ ఎ మేటర్ ఆఫ్ డీటైల్స్ వున్న పరిస్థితిబట్టి చేయాలి. దానిని ఆలోచించటానికి పూనుకొంటామని మనవిచేస్తున్నాను. గౌరవ సభ్యులు ఏ ఏ స్థలాలలో ఏ ఏ గ్రామాలలో ఏ ఏ పట్టణాలలో అగ్ని ప్రమాదాలు జరిగాయో చెప్పారు. అగ్ని ప్రమాదాలు అన్ని చోట్లా జరుగుతూనే వుంటాయి. సర్వాంతర్యామి వాటిని శాశ్వతంగా అరికట్టే చర్యలు తీసుకోవాలనే సూచనతో నేను సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను. ఇది పెద్ద సమస్య. ది వెరీ ఎనార్మిటి ఆఫ్ ది ప్రాబ్లెమ్ యిజ్ బాఫ్లింగ్. కోటి, కోటిన్నర అయినా ఈ సమస్యను

వెంటనే పరిష్కారం చేయగలమనే ఆశ నాకు కన్పించడం లేదు. వీలు అయినంత వరకు దానిని ట్యాకిల్ చేయవలసిందే. ఇప్పటికన్న ఇతోధికమైన పద్ధతిలో చేయాలి. ఖర్చులు వీలైనంతవరకు పెంచి రిలీఫ్ పెంచాలనేదానిలో ఎలాంటి సందేహం లేదు. దాని గురించి తప్పకుండా ఆలోచిస్తామని మనవిచేస్తున్నాను. ఇంకొక విషయము, అగ్ని ప్రమాదాలకు ఏమిటి కంట్రిబ్యూటరీ ఫ్యాక్టర్స్ అని నారాయణరెడ్డిగారు తెలుసుకోవాలనే దానితో నేను సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను. అసలు అగ్ని ప్రమాదాలు జరగడానికి అనేక సందర్భాలలో ఆ యిండ్లలో వున్నవారి అజాగ్రత్తయే కారణమని తెలుస్తున్నది. శ్రీకాకుళం, విశాఖపట్టణము జిల్లాలనుండి వచ్చిన అంకెలనుబట్టి రిపోర్టునుబట్టి తెలుస్తున్నది. ఎండాకాలము కానప్పటికి చలి కాలములో ఎక్కువ అగ్ని ప్రమాదాలు జరుగుతాయి. దానికి కారణము చలికాలములో వారు కుంపటి పెట్టుకుంటారు. మరి చూరు క్రిందికి వుంటుంది. గజము కూడా వుండదు, రెండు అడుగులు కూడా వుండదు, కొన్ని కొన్ని సందర్భాలలో దాదాపుగా భూమిని అంటుకొని వుంటుంది. ఆ పరిస్థితులలో యీ గుడిసెలు కట్టుకునే విధానములో కొంత మార్పు రావలసి వుంటుంది. జాగ్రత్త చర్యలు తీసుకోవాలని యింటివారిని యితోధికంగా ఎడ్యుకేట్ చేయవలసి వుంటుంది. ఆ పరిస్థితి తీసుకురావాలి, అది ఒక ముఖ్యమైనటువంటి కంట్రిబ్యూటరీ ఫ్యాక్టర్ అని మనవిచేస్తున్నాను, అది గాకుండా గ్రూప్ ఇన్స్యూరెన్సు పద్ధతి పెట్టడానికి వీలుంటుందేమో ఆలోచించవలసిన అవసరము వుంది. ఎల్. ఐ. సి. వారు ఏ మేరకు రిస్కు తీసుకుంటారో అడిగితేగాని తెలియదు. అది చేనేత పారిశ్రామికులకు ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభించాము. అదే విధంగా దీని విషయములో పయినీరింగ్ ఎఫర్ట్‌గా మన రాష్ట్రములో తీసుకోడానికి వీలు అయితే తప్పకుండా ఆలోచిస్తామని మనవిచేస్తున్నాను. ఇంకా అగ్నిమాపక దళాలను గురించి చెప్పారు. ఎండాకాలములో అగ్నిమాపక దళాలు వుండడము అవసరము, కాని అవి వున్నంత మాత్రానా అక్కడ నీళ్లు లేనప్పుడు ఆ దళాలు ఏమీ చేయలేవు. వాటర్ ఎవైలబులిటీ చాలా పెద్ద లిమిటెడ్ ఫ్యాక్టర్‌గా పని చేస్తుంది. అగ్నిమాపక దళాలు వున్నంత మాత్రాన వెంటనే తీరిపోతుందని చెప్పడానికి లేదు. మన రాష్ట్రములో అగ్నిమాపక దళాలు అనేకచోట్ల డిస్పర్సల్ చేయబడినవి. అయితే వాటిని యింకా యింప్రూవ్ చేయవలసిన అవసరముందనే దానితో నేను అంగీకరిస్తాను. గత సంవత్సరము ధనాభావమువల్ల యింప్రూవ్ చేయడము జరుగలేదని మనవిచేస్తున్నాను.

Sri Ch. Parasurama Naidu :—That order seems to have been passed to close the existing two stations.

శ్రీ పి. వి. నరసింహారావు :—ధనాభావమువల్ల ఏమైనా చేయవచ్చు. క్రొత్తవి ప్రారంభించవద్దని చెప్పవచ్చు, పాతవి మూసివేయవచ్చునని చెప్పవచ్చు. అయినా....

Sri Ch. Parasurama Naidu :— It is a matter of Emergency.

శ్రీ పి. వి. నరసింహారావు :— చూద్దాము.

Sri Ch. Parasurama Naidu :— At Parvathipuram, out of an expenditure of two lakhs we have offered one lakh of contribution.

Sri P.V. Narasimha Rao :— We will find out how many more Parvathipurams are there in this State with the same nature of problem.